



శ్రీ షిర్డీ సాయిబాబా




శ్రీ భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దత్తాస్వామి

# శ్రమతో సేవ - సేవతో కైవల్యం

**వ్యవస్థాపకులు**: శ్రీ సాయి మాస్టర్ సేవా ట్రస్ట్ **ఎడిటర్** : గొర్తి సాయి సుబ్రహ్మణ్యం

శ్రీ సుబ్బరామయ్య సార్ జీవిత విధానం ద్వారా బోధించిన "శ్రమతో సేవ - సేవతో కైవల్యం" ను అనుసరించి మా జన్మలు ధన్యం గావించుటకు ఈ మాసపత్రికను ప్రారంభిస్తున్నాము. శ్రీ సుబ్బరామయ్య సార్ మనకందించిన అనుభవాలను, సాంగత్య స్మృతులను, సార్ ఆచరించి బోధించిన అమూల్య విషయాలను స్మరించుకొనుటకు, మహాత్ములు బోధించిన సత్సంగ, సద్గ్రంధ పఠనలకు ప్రేరణగా ఈ మా చిన్న సేవ.


గమనిక : ఎవరైనా ఈ మాగజైన్ లో తమ వ్యాసాలను, అనుభవాలను పంచుకోదలిచినవారు saimaster.sevatrust@gmail.com కు e-mail చేయగలరు


సంపుటి : 03 నేపథ్యం : శ్రీ సార్ లీలలు - బోధ చైత్ర పౌర్ణమి
సంచిక : 11 తేదీ : 08 ఏప్రిల్ 2020

| | |
|---|---|
| శ్రీ సుబ్బరామయ్య సార్ ప్రవచనం | శ్రీ సుబ్బరామయ్య సార్ పూజ చేసిన విధానం ఈ ప్రవచనంలో పొందుపరచబడినది<br>http://saimastersevatrust.org/Speeches/Caset1_Sirpuja_A.mp3<br>http://saimastersevatrust.org/Speeches/Caset1_Sirpuja_B.mp3 |


అచింత్యా వ్యక్త రూపాయ నిర్గుణాయ గుణాత్మనే |
సమస్త జగదాధార మూర్తయే బ్రహ్మణే నమః ||


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

# విషయ సూచిక


## శ్రీ సార్ లీలలు

విద్యా ప్రదాత 3

ఉద్యోగ ప్రదాత 7

సద్ధర్మ సంరక్షకాయ నమః 9

మహా మతిః 14

సంస్కారాలను మార్చే మహా వైద్యులు 14

సర్వ జీవ హృదయాంతర్వర్తి 16

యోగీశ్వరుడు 17

## శ్రీ సార్ లెటర్స్ 22

సత్సంగం 22


కష్టాలు-అవగాహన 34

స్వామి - భరద్వాజ మాస్టర్ సందేశములు 43


సాధన-గురుకృప 53



శ్రీ షిర్డీ సాయిబాబా




శ్రీ భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దుర్గాస్వామి

# సార్ లీలలు

## విద్యా ప్రదాత

10వ తరగతి పాసైన తర్వాత **వేణు గోపాల్ గారి** ఇంటి ఆర్థిక పరిస్థితుల వల్ల వారి నాన్నగారు 'చదివినది చాలు, అంగడి చూసుకోమని' చెప్పారు. ఈ విషయం తెలిసిన శ్రీ సార్ వేణుగోపాల్ గారి ప్రమేయం లేకనే నెల్లూరు, గూడూర్ పాలిటెక్నిక్ కాలేజీల అప్లికేషన్స్ తీసుకొచ్చి అప్లై చేయించారు. రెండు కాలేజీలలో సీటు వస్తే సార్ వేణుగోపాల్ గారితో "మీ నాన్నగారి అనుమతి తీసుకోమని, ఆయన ఏమి చెపితే అది చేయమని" చెప్పారు.వేణుగోపాల్ గారి నాన్నగారు 'మీరింత చెపుతుంటే ఎంత కష్టమైన చదివిస్తాను, కాలేజీ లో చేర్పించమన్నారు'. శ్రీ సార్ తన తోటి టీచర్స్ సహాయం కూడా అడిగి ప్రతినెల కొంత డబ్బు ఇప్పించి గూడూర్ పాలిటెక్నిక్ కాలేజిలో వేణుగోపాల్ గారిని చేర్పించారు. మొదటి సంవత్సరం ఇలానే జరిగింది. రెండవ సంవత్సరం నుండి హెడ్ ఆఫ్ ది డిపార్టుమెంటు ఆసరాతో ఏ ఇబ్బందులు లేకుండా వేణుగోపాల్ గారి జీవనం సాగింది. ఇలా సార్ వేణుగోపాల్ గారికి చదివే అవకాశం ఇప్పించారు.

అంతేగాక ఈ మహాత్ముని సహాయంలో ఇంకో సౌలభ్యం కూడా కల్పించారు. అది వేణుగోపాల్ గారి జీవితంలో సద్గురు సేవకు కూడా అంకురార్పణ చేయటం. శ్రీ సుబ్బరామయ్యగారు తమ గురువుగారైన శ్రీ భరద్వాజ మాస్టర్ గారి దగ్గరకి వేణుగోపాల్ గారిని తరచు తీసుకు వెళ్ళి, అక్కడ సేవ చేయించడం. ఆ ఇద్దరి మహనీయుల సాన్నిధ్య ప్రభావం వలన వేణుగోపాల్ గారి జీవితం ధర్మ మార్గంలో నడిచింది.

**గొర్తి సాయి శివ** కి Ph.D. సీట్ Switzerland లోని ఒక పెద్ద యునివర్సిటి లో వచ్చింది. ఇంటర్వ్యూ లో సాయిశివను బాగా వర్క్ చేస్తావా? అక్కడ ఉన్న సీనియర్ స్టూడెంట్ 20 research పేపర్లు వ్రాసాడు, నువ్వు అలా చేయాలి అని అడిగినప్పుడు సాయిశివ అలాగే చేస్తాను అన్నాడు. కానీ అలా చేయటం తన వల్ల ఏమి అవుతుందని సార్ కి చెప్తే సార్ "ఈ సీట్ వెంకయ్య స్వామి ఇచ్చాడు. వెంకయ్యస్వామి ఏమన్నా తక్కువ వాడా? నీ చేత అంతకంటే ఎక్కువ పేపర్స్ వ్రాయిస్తారని" అన్నారు. సార్ చెప్పినట్లు గానే సాయి శివ 40 కి పైగా research పేపర్లు వ్రాసాడు.

సాయిశివ Ph.D. అయ్యాక పోస్ట్ డాక్ కు అప్లై చేస్తుంటే ఏ యూనివర్సిటీ నుండి ఆఫర్ ఇంకా రాకున్నప్పుడే అతని అన్నయ్యతో సార్ "వరల్డ్ టాప్

యూనివర్సిటీలో వస్తుందని" చెప్పారు. సార్ చెప్పినట్లే హార్వర్డ్ యూనివర్సిటీ లో సీట్ వచ్చింది.

శ్రీ సార్ సూచించిన విధంగా విద్య ద్వారా నిష్కామ కర్మ, విశ్వ గురు సేవ చేసుకొనుటకు శ్రీ సార్ ఏర్పరచిన అద్భుత, అనూహ్య వసతులు, సానుకూలలు. Ph.D.లో సీట్ చదువులలో శ్రీ సార్ నడిపిన విధం "నమ్మితే సొమ్ము- నమ్మకుంటే దుమ్ము" పుస్తకం లో చూడవచ్చు. శ్రీ సార్ పెట్టిన బోధ, అనుభవ, సానుకూల, పరిస్థితుల భిక్షను సద్వినియోగం చేసుకునేలా సార్ కోరిన విధంగా విద్య ద్వారా నిష్కామ కర్మను, సంపూర్ణ శరణాగతిని సాధించగల్గేలా నడిపించమని సాయి శివ సార్ ని ప్రార్థిస్తున్నాడు.


సాయి శివ చేత సార్ చేయించిన అద్వితీయమైన ప్రజా శ్రేయస్సు కు ఉపయోగపడే పనుల్లో కొన్ని ఇక్కడ పొందుపరచాము


1. Ph.D. చేసేటప్పుడు సాయిశివకి వచ్చిన ఐడియాస్ తో మరో ముగ్గురి Ph.D. లు జరగటం
2. హార్వర్డ్ యూనివర్సిటీ లో పోస్ట్ డాక్ చేస్తున్నప్పుడు హ్యూమన్ బ్లడ్ సెల్స్ డైమెన్షన్స్ కనుక్కోవటం
3. ఒక చిన్న డ్రాప్ of బ్లడ్ తో రక్త పరీక్ష పూర్తి చేయచ్చని, మలేరియాను గుర్తించటం తెలుస్కోవటం ద్వారా శివని విశ్వగురు సేవకు ఉన్ముఖం గావించటం.
4. హార్వర్డ్ నుండి ఇండియా IISc లో ఉద్యోగం ప్రయత్నం చేస్తున్నాను అంటే సార్ "నీ సేవలు ఇండియా కి కావాలి" అని చెప్పారు. IISc లో చేరిన తర్వాత అతను చేసిన సేవ:
5. రక్త పరీక్ష చేసుకోవటానికి ఎన్నో కిలోమీటర్లు ప్రయాణం చేయాల్సిన గ్రామ ప్రజలకు, వారు తమ ఇంటిలోనే ఉండి పరీక్ష చేసుకునే ఒక మొబైల్ ఫోన్ అంతటి పరికరాన్ని డిజైన్ చేయటం.
6. దాన్ని ప్రతి ఒక్కరికీ అందేవరకు చేర్చాలని దానికి శ్రమ అయినా అవసరమని IISc అనుబంధంగా ఒక కంపెనీ పెట్టించారు. దానికి కావలసిన ఆర్థిక, మానవ వనరులను కల్పించటం.

ఎంత దూరంగా ఉన్నా శ్రీ సార్ కృప మనపై ఉంటుందని, మనం బాధ, కష్టం లో స్మరించగానే మనకు శ్రీ సార్ పలుకుతారు అనే ఎందరి అనుభవాలలో ఇది ఒకటి.


**శివ శంకరయ్య** 2009 లో గేట్ ఎగ్జామ్ రాసి 2010 లో ఇండోర్ లో M.Tech కు జాయిన్ అయ్యాడు. M.Tech లో భాగంగా ప్రాజెక్ట్ వర్క్ చేయడానికి అక్కడ ఒక గైడ్












వద్ద చేరాడు. అతను చేరిన తర్వాత తెలిసిన విషయమేమిటంటే ఆ గైడ్ వద్ద ఎవరూ నిర్ణీత సమయంలో ప్రాజెక్టు complete చేయలేదని, ఆమె చాలా tough guide ఆమె అని. ఆమె శివశంకరయ్యను చదవమని చెప్పేటప్పుడు చాలా తీవ్రంగా చెప్పేది. శివ శంకరయ్య భయంతో దిక్కు తోచక శ్రీ గురు చరిత్ర పారాయణ చేశాడు. పారాయణ పూర్తయ్యేటప్పటికి శ్రీ సార్ స్వప్నం లో కనబడి ఒక చిరునవ్వు నవ్వారు. ఆ నవ్వుతో అతనికి ఎంతో ఉరట, సంతోషం, ఉత్సాహము కలిగాయి. అంతకు ముందు కూడా అలాంటి చిన్న ప్రేమ పూర్వక నవ్వుకు అతని కష్టం తీరిపోయినట్టే అనిపించేది. ఎంతటి కష్టమైనా కరిగి పోవాల్సిందే. ఆ స్వప్నంతో అతని బాధంతా తీసిపారేసినట్లయ్యింది. అప్పటి నుండి అతని guide వద్దకు వెళితే, ఆమె ఎంతో ఆప్యాయం గా అతని డౌట్లు క్లారిఫై చేయడం, అతని సీనియర్లకు చెప్పి అవసరమైన సాయం చేయించడం చేసింది. అన్నీ సవ్యంగా జరిగి ప్రాజెక్ట్ నిర్ణీత సమయంలో విజయవంతంగా complete అవ్వడం జరిగింది. మరెన్నో సమస్యలు సార్ చిరునవ్వుతో దూరం అవడం అతనికి, మరెందరికో కూడా అనుభవం. వారి సర్వజ్ఞ త, సర్వ సమర్ధత ను ఏమి వర్ణించ గలం?

**సాయి సుబ్రహ్మణ్యం** గొలగమూడి లో ఉన్న ఒక సందర్భంలో Ph.D. చేసే ఆవకాశం ఉందని బెంగుళూరు అతను చదివిన కాలేజీ నుండి letter, విద్యానగర్ lecturer interview కు రమ్మని ఇంకో letter ఒకేసారి వచ్చాయి. సార్ మనం own decisions తీసుకోరాదని స్వామి వద్ద చీటీలు వేయించారు. సాయి సుబ్రహ్మణ్యం చీటీలు వేయబోతుంటే ఏమి వ్రాశావు అని అడిగారు. 1) Ph.D.చేయమని శ్రీ స్వామి వారి ఆజ్ఞ 2) విద్యానగర్ లెక్చరర్ job ఇంటర్వ్యూ కి వెళ్ళమని శ్రీ స్వామి వారి ఆజ్ఞ అని చెబితే సార్ **"స్వామివారికి ఏమి option ఇవ్వవా?"** అన్నారు. అప్పుడు ఇంకొక చీటిగా "ఇంకొన్ని రోజులు ఇచ్చటనే ఉండమని" అని సాయి అంటే Right అని సార్ అన్నారు**. చీటీలు** స్వామి సమాధిపై వుంచి ప్రదక్షిణలు చేయమన్నారు. ప్రదక్షిణల తర్వాత Ph.D.చేయమని చీటి వచ్చింది. సార్ సాయి చేత Ph.D.కి apply చేయించారు.


Ph.D.లో join అయ్యాక ఆహారం నిర్ణీత సమయంలో తీసుకునే అలవాటు లేక, weekends లో ఏమి చేయాలో తోచక గొలగమూడి వస్తుంటే సార్ సాయితో IIT Madras higher authorities కు అతనికి చిన్నప్పుడు జరిగిన heart operation గూర్చి చెప్పి quarters అడగమని చెప్పారు. IIT Madras వారు సాయిది special


case క్రింద consider  చేసి quarters ఇప్పించారు. అందువల్ల అతని అమ్మగారు అతనితో ఉండి వండిపెడుతుండటం అంతేగాక ఇంట్లోనే సత్సంగం లభించాయి.

ఇంకా అనారోగ్యం గా ఉన్న ఆ సమయంలో ఒకసారి స్వామి వద్ద “exam దగ్గర పడింది నీవే ఎలా స్థిమిత పరుస్తావో” అని సాయి  ప్రార్థించుకొని సార్ దగ్గరకు వచ్చాడు. వెంటనే చెక్క పని చేయిస్తున్న శ్రీ సార్ “Sit quite. I will do the needful” అని మూడుసార్లు జరిగే (చెక్క) పనితో (మాటల) సందర్భం లేకుండా సాయి మనః పరిస్థితిని స్థిమిత పరిచారు. సార్ కు సాయి తన ఎగ్జామ్ విషయం కాని, గ్రేడ్ల విషయం కాని, మానసిక పరిస్థితి ఏనాడూ వాచా చెప్పింది లేదు. గొలగమూడి నుండి వెళ్ళేటప్పుడు సార్ సత్సంగం, వారి సన్నిధి, కృపతో అతని మనస్సును  ఎంతో స్వస్థపరిచి “S” అని పంపించారు. ఎంతో కష్టమైన ఎగ్జామ్స్, top competition లో సైతం, జావ మాత్రమే త్రాగి ఉండే శారీరిక అస్వస్థతలో, చదువుకు సమయం వెచ్చించలేని స్థితిలో వున్నా వారనుగ్రహించిన మానసిక ప్రశాంతతో మన ఊహనందనంతగా అతనికి top గ్రేడ్ (S) వచ్చింది.  అలా సార్ సర్వజ్ఞులు సర్వ సమర్థులుగా అప్పటి ఎన్నో సన్నివేశాల్లో నేను వ్యక్తం చేయకుండానే, ఆ బాహ్య ఆరోగ్య పరిస్థితితో సంబంధం లేకుండానే జరిపించడంవల్ల average మార్కుల్లో పాస్ కావటం కష్టమైన ఆ సమయంలో టాప్ మార్కులతో course work చేయించారు.


**నగేష్** GENPACT కంపెని లో పని చేస్తుండగా ఐఐఎం కోర్స్ ఒకటి చేద్దామనుకుంటున్నానని సార్ ని అడిగితే సర్ జాయిన్ అవమన్నారు. కానీ చిత్రంగా ఫైనల్ ఎగ్జామ్స్ డేట్స్  మర్చిపోయాడు.  అంతకు ముందు రెండు వారాలు నుంచి నగేష్ తో సార్ "నువ్వు చదవటం లేదు" అని అంటున్నారు. నగేష్ ఇప్పుడేం చదవాలి అనుకుంటున్నాడు కానీ ఎగ్జామ్స్ గురించి పూర్తిగా మర్చిపోయాడు. తరువాత శనివారం ఉదయం సార్ నగేష్ ను గుడి ముగిసినంత వరకు ప్రదక్షిణలు చెయ్యమన్నారు. అతను ఆనందంగా వెళ్లి ప్రదక్షిణలు మొదలు పెట్టాడు. శనివారం రోజు కావటం వలన గుడిని రాత్రి కూడా మొయ్యలేదు.  తరువాత రోజు ఆదివారం మధ్యాహ్నం రెండు గంటలకి గుడిని మూసారు. అప్పటిదాకా నగేష్ ప్రదక్షిణలు పూర్తి చేసి సర్ దగ్గరకు వచ్చాడు. ఆ రోజు రాత్రి గొలగమూడి నుండి బయలుదేరి తరువాత ఉదయం బెంగుళూరు చేరాడు.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ ఢగ్గాస్వామి

ఆ రోజు ఉదయం ఆఫీస్ ఫ్రెండ్ ఫోన్ చేసి " నగేష్! HOW IS THE PREPEATION? ARE YOU READY FOR THE EXAM?' అని అడిగాడు. ఆ ప్రశ్నతో నగేష్ కి అతని మైండ్ బ్లాంక్ ఐపోయింది. అతనికి కొన్ని వారాలునుంచి వెతుకుతున్న కోర్స్ MATERIAL వెను వెంటనే దొరికింది. అతను ఆఫీసుకి చేరేలోపు రెండు గంటలు చదివాడు. నగేష్ ABOVE AVERAGE గ్రేడ్ తో ఎగ్జామ్స్ పాస్ అయ్యాడు. అతను పరిక్షల గురించి మర్చి పోయినా సార్ హెచ్చరించి చదవమనడం, ఇంకా గుర్తు రాకపోతే సార్ దీక్ష చేయించి నగేష్ ని గురుకృపతో పాస్ చేయించడం సార్ అనుగ్రహం కాదా ?

## ఉద్యోగ ప్రదాత

నగేష్ బెంగుళూరు వచ్చిన తరువాత GENPACT లో 6 నెలలు ఐనా HRరౌండ్ కాలేదు.నిర్ణయాన్ని హోల్డ్ లో పెట్టేసారు. సార్ ఒకరోజు ఫోన్ చేసి "నగేష్! నువ్వు గొలగమూడి రానక్కరలేదు, దగ్గరగా ఉండే గుడిలో ద్రవాహారం తీసుకుని ఉదయం నుంచి రాత్రి వరకు ప్రదక్షిణలు చెయ్యి. నువ్వు జాబ్ రావాలి అని కోరుకోవాలి కోరుకోక పొతే ఎలా? నువ్వు అక్కడ ఎలా ప్రదక్షిణలు చేస్తావో నేను ఇక్కడ (గొలగమూడి) నుంచి చూస్తుంటాను" అన్నారు. నగేష్ కి చాలా ఆనందం వేసింది. 'చెప్పింది (ప్రదక్షిణాలు) చెయ్యటం నా పని — నా బాధ్యత సర్ పని, నేనింక టెన్షన్పడక్కరలేదు' అని నగేష్ అనుకుని ఒక రోజు సర్ చెప్పినట్లు అతికష్టం మీద కూర్చోకుండా ఉదయం నుంచి రాత్రి గుడి మూసినంత వరకు కంప్లీట్ చేశాడు. సార్ కి ఫోన్ చేసి చెప్తే ఒక రోజు గ్యాప్ తీసుకుని మళ్లీ ఇంకో రోజు చెయ్యమన్నారు.అలానే చేసి నగేష్ సార్ కి ఫోన్ చేసి చెప్పాడు .అప్పుడు సార్ కొంచెం కోపంగా "ఒక రోజు చేస్తాను, రెండు రోజులు చేస్తాను అని కాదు. జాబ్ వచ్చినంత వరకు రోజు మార్చి రోజు అలానే చెయ్యాలి" అన్నారు. సార్ అంత ప్రేమతో చెప్పేసరికి నగేష్ సార్ తో 'సార్ ! నాకు వెంకయ్యస్వామి, భరద్వాజ మాస్టర్ ఏం చేసారో తెలియదు కానీ మీరు మాత్రం చాలా చేస్తున్నారు' అన్నాను. సార్, “సుబ్బరాయుడు, భరద్వాజ మాస్టారు, వెంకయ్యస్వామి వేరు కాదు ఒకే దివ్య చైతన్యం! అన్నీ వేరుగా లేవు” అన్నారు. సార్ ఒక్కసారి అంత డైరెక్ట్ గా చెప్పేసరికి నగేష్ కి ఆశ్చర్యం, ఆనందం రెండూ కలిగాయి — ఎందుకంటే సర్, అసలు ఎవ్వరు వచ్చినా "నేనేం చేస్తాను, నేనేమైనా దేవుడినా ? వెంకయ్య స్వామికి చెప్పుకోండి" అంటారు. ఇంక నగేష్ ప్రతిరోజూ non stop ప్రదక్షిణలు మొదలుపెట్టాడు (మధ్యలో బ్రేక్ ఉండకూడదు

కాబట్టి 1 or 2 చిన్న పెరుగు పేకట్ లు అతని ఆహారం. కొన్నాళ్ళ తరువాత తెలిసింది ఏమిటంటే నగేష్ బరువు 48 kg లు అయ్యింది అని ). కేవలం 7 or 8 వ రోజు ప్రదక్షిణలు చేస్తుండగా GENPACT కంపెనీ నుంచి ఫోన్ వచ్చింది. 'Congratulations Nagesh! you are selected as Busuness analyst' అని. 'ఇది పూర్తిగా సార్ కృపే. ఏమాత్రం నా తెలివితేటలు , అర్హతల వల్ల కానే కాదు' అని నగేష్ చెపుతాడు.

పొత్తూరి వేంకటేశ్వరరావు నాన్నగారు అతనిని హాయిగా వ్యాపారం చేసుకోవచ్చు కదా అంటే అతను 'మూడు నెలలు ఉద్యోగ ప్రయత్నం చేస్తాను, రాకపోతే అప్పుడు వ్యాపారం చేస్తా' అని చెప్పి ప్రయత్నాలు చేస్తున్నాడు. అతను టీచర్ పోస్టింగ్ కి JNTU హైదరాబాద్, SV యూనివర్సిటీ, తిరుపతికి అప్లై చేశాడు. రెండు యూనివర్సిటీల నుంచి అతనికి ఉద్యోగం వచ్చింది. ఏ ఉద్యోగంలో చేరాలో సార్ ను అడిగితే సార్ " మొదట ఏ యూనివర్సిటీ నుంచి ఉద్యోగం వచ్చింది?" అని అడిగారు. వేంకటేశ్వరరావు 'JNTU యూనివర్సిటీ నుంచి వచ్చింది' అని చెప్తే సార్ దాంట్లో జాయిన్ అవమన్నారు. జాయిన్ అయిన మూడు నెలల తర్వాత వాసవి ఇన్స్టిట్యూట్ లో పర్మినెంట్ లెక్చరర్స్ కి ఉద్యోగాలు పడ్డాయి, "మీరు అప్లై చేయండి" అని ఒక సీనియర్ ఉద్యోగి చెప్తే వేంకటేశ్వరరావు వెళ్లి వాసవి కాలేజీలో ఒక ప్రొఫెసర్ ను ఎలా చేస్తే అతనికి ఉద్యోగం వస్తుందో మెలకువలు చెప్పమన్నాడు. ఆయన వేంకటేశ్వరరావుని ఎవరు అని కూడా ప్రశ్నించకుండా ఎలా అప్లై చేయాలో, ప్రిపేర్ అవ్వాలో కూడా చెప్పారు. వేంకటేశ్వరరావు అలానే ఉద్యోగానికి అప్లై చేశాడు. అతనికి శాశ్వత ఉద్యోగం వచ్చింది.

**<u>రవికుమార్ గారికి సార్ తో దివ్యనుభవాలు:</u>**

1. రవికుమార్ గారు విద్యానగర్ ఇంజనీరింగ్ కాలేజీలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా ఉద్యోగంలో చేరిన తర్వాత ఆయన మనస్సు గందరగోళంగా ఉండి విద్యార్థులకు సరిగ్గా పాఠం చెప్పలేకపోతున్నారని బాధగా సార్ తో చెప్పుకున్నారు. సార్ ఆయనను శ్రీ వెంకయ్యస్వామి ధుని వద్ద మందిరంలో 3 గంటలు ఉండమన్నారు. ఆయన అలానే 5 గంటలుకు పైగా ధుని మందిరంలో

ఉన్నారు. అప్పటి నుండి ఆయన మనస్సు చాలా ప్రశాంతమయ్యి విద్యార్థులకు పాఠం చక్కగా చెప్పగలుగుతున్నారు.

2. మా అక్కయ్య MTech REC Calicut లో కంప్యూటర్ ఇంజనీరింగ్ లో చేరింది. ఆ సబ్జెక్టులు బాగా చదివేది. క్లాసు మొదటి రాంక్ వచ్చినా, రెండవ సెమిస్టర్ నుండి ఎందుకు చదవాలి అనే విషయమై ఆలోచిస్తూ ఏమీ చదవకుండా ఉంది. అప్పుడు మా అమ్మగారు మా అక్క విషయం సార్ కి చెపితే సార్ మా అక్కకు లెటర్లు వ్రాసి, స్వామి స్మరణలో ఉండేటట్లు చేసారు. అంతేగాకుండా తన క్లాసులో మొదటి రాంక్ రావటం, ఉద్యోగం రావటంలో సార్ పాత్ర గణనీయమైనది.

దారా నాగేశ్వర రావు గారి అబ్బాయి సంపత్ శ్రీ సుబ్బరామయ్య సార్ తో తాను ఉద్యోగ ప్రయత్నాలు చేస్తున్నాడని, దొంగ (ఫేక్) సర్టిఫికెట్ పెడితే కానీ ఉద్యోగం రాదని తన ఫ్రెండ్స్ అందరూ పెడుతున్నారు అని చెప్పి , ఏం చేయమంటారు అని అడిగాడు. "మీ నాన్నగారు నెల నెలా స్వామి వద్దకు వస్తుండగా నీవు అలా ఫేక్ సర్టిఫికెట్ పెట్టడం నాకు ఇష్టం లేదు, ధర్మం కాదు. ఉద్యోగం రాకుంటే మీ నాన్నగారు పోషిస్తారు" అన్నారు. సంపత్ ఏ ఫేక్ సర్టిఫికెట్ పెట్టకనే చిన్న టీచింగ్ జాబ్ లో జాయిన్ అయ్యి ఇప్పుడు పెద్ద లెక్చరర్ గా, డిపార్టుమెంటు హెడ్ అయ్యి మంచి జీతంతో హాయిగా ఉన్నాడు.

శ్రీ సార్ ఇలా ఎందరికో జీవనోపాధిని ప్రసాదించడమే కాక ధర్మబద్ధంగా జీవించడం, సద్గురుకృపను పొందేలా ప్రయత్నం చేయించడం, విద్యుక్త ధర్మాన్ని గురుసేవగా చేసే మెలుకువ ను నేర్పించడం, నేర్పిస్తుండటం చూడవచ్చు.

## సద్ధర్మ సంరక్షకాయ నమః


**శివశంకరయ్య** గూడూరు లో ఉద్యోగం చేసేటప్పుడు అతనికి ఒకసారి ఆత్మకూరు లో ఒక ఇంటర్ కాలేజ్ లో ఎగ్జామ్స్ ఇన్విజిలేషన్ డ్యూటీ పడింది. అతను చూస్తుండగానే కాలేజీ ఎడ్మినిస్ట్రేషన్ పుస్తకాలు తెచ్చి కాపీ కొట్టించమని, వారికి బెస్ట్ మార్క్స్ వచ్చే లా చేయమని stress చేశారు. వాళ్ళు అతని కాలేజీ ప్రిన్సిపల్ కు కూడా చెప్పి, ఆయనతో శివ శంకరయ్యకు చెప్పించారు. అలా చేయటం తన వల్ల వీలు కాదని శివశంకరయ్య ఖచ్చితంగా చెప్పాడు. స్టూడెంట్స్ ల్యాబ్ చేసి వ్రాయగలిగిన అంత వ్రాయడమే అని చెప్పాడు. కాలేజీ వాళ్లు ఎక్కువ ఇచ్చే డబ్బులు ఇవ్వము అన్నా, మరి ఏం చెప్పినా


వినకపోవడంతో రూమ్ లో కొట్టడానికి రెడీ అయినట్లు స్టూడెంట్స్ అరవటం మొదలు పెట్టారు. శివశంకరయ్య ధైర్యంగా ఎదురు నిలబడేటప్పటికీ వాళ్ళు కాళ్ల బేరానికి వచ్చారు. అతను తన డ్యూటీ మేరకు చేసి వచ్చేసాడు. తర్వాత ఈ విషయం శ్రీ సార్ కు చెబితే **"నీవు అలాగే ధర్మానికి అంటి పెట్టుకొని ఉండు. నువ్వు ఎక్కడ ఉన్నా స్వామి రక్షణగా ఉంటారు"** అని సార్ చెప్పారు. ధర్మాచరణ చేయగల శక్తి శ్రీ సార్ సాంగత్య ప్రభావమే, ప్రసాదమే అని శంకరయ్య చెపుతాడు.

ఒకరోజు ఆఫీస్ లో తెల్ల కాగితాలు **వేణుగోపాల్** గారు తమ స్వంత పనికి ఉపయోగించుకోవాలనుకున్నారు. ఆ రోజే శ్రీ సుబ్బరామయ్యగారి నుండి లెటర్ వచ్చింది. దాంట్లో ద్రోహం, రాజద్రోహం (నమ్మక ద్రోహం) గురించి ప్రస్తావించటం వల్ల వేణుగోపాల్ గారు ఆఫీస్ లో తెల్ల కాగితాలు ఉపయోగించకుండా చేసారు. సార్ ఏమరుపాటు లేకుండా వేణుగోపాల్ గారిని గమనిస్తూ ఆయన తప్పు చేయబోయే విషయం ముందుగానే తెలిసి, ఉత్తరం వ్రాసి ఆయన ప్రవర్తనను సరిదిద్దారు.


**లక్ష్మి గారు** (లక్ష్మక్క) శ్రీ భరద్వాజ మాస్టారు సలహాను అనుసరించి అపరిగ్రహం, ఆహార నియమం, ఆచరణ గురించి అడగకుండనే సార్ చెప్పిన జాగ్రత్తలు, అవ్యక్త ప్రేరణలు :
సార్ వ్రాసిన శ్రీ అవధూత బోధామృతం నాకు, దమ్మపేట సత్సంగంలో వారికి మార్గదర్శకమైంది. దానిలో శ్రీ స్వామి వారి ఆచరణ వివరిస్తూ వారు వ్రాసిన విధంగా కార్యదీక్ష (పని అయితేనే గంజి ముట్టాలని) శ్రీ స్వామివారు ఎంత శ్రద్ధగా చేసారో మనము శ్రద్ధగా మహనీయుల చరిత్ర పారాయణ చేయాలనిపించేది. ఎంత పడితే అంత, ఎక్కడ పడితే అక్కడ, ఎవరు పెడితే అది తినటం గూర్చి, అట్లా దాంట్లో వివరించిన భోధలు, ఆ పుస్తకం హృదయగతమవుతూ ఆ పుస్తకాన్ని మరలా మరలా మననం జరిగేది. ఆ పుస్తకం ద్వారానే సార్, శ్రీ స్వామి ఇవన్నీ పరోక్షంగా చేయించటమే గాక సత్సంగం చేసే వారు తీసుకోవలసిన జాగ్రత్తలు, అది సజావుగా జరుగుటకు అవసరమైన మార్పులు చిత్రంగా, శ్రీ సార్ లెటర్ల ద్వారా సరైన సమయానికి అవ్యక్తంగా అందేవి.
ఒక సమయంలో సత్సంగంపై మా ఊళ్ళో వాళ్ళకే గాక, చుట్టుప్రక్కల ఎందరో ఊళ్ళ వారికీ శ్రద్ధ కలిగి చుట్టుప్రక్కల గ్రామాలకు కూడా వెళ్లి సత్సంగం చేస్తుండే దానిని. అప్పుడు అచ్చట భోజనం వాళ్ళింట్లో చేస్తుండే దానిని. అంతేగాక వారి కృతజ్ఞత కొద్దీ ఇచ్చిన ప్రసాదాలు పిల్లలకు ఇవ్వడం, జాకెట్ గుడ్డలలాంటివి ఏమి చేయాలో తోచక తెచ్చి ఇంట్లో ఉంచటం జరిగేది. ఒక సందర్భంలో అనుకోకుండా సార్ వద్దనుండి ఒక లెటర్ వచ్చింది. దాంట్లో “రాజద్రోహం అంటే రాజు లేదా గురువు యొక్క భక్తులు, సేవకులు అయిన వారి సొమ్మును మనం స్వీకరించటం, దానితో మనం అన్ని రూపాలలోని


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

గురువుకు ఎంతో ఋణపడతామని" ప్రస్తావిస్తూ గుజరాత్ లో వుండే వేణుగోపాల్ గారికి ఉద్యోగధర్మం గురించి వ్రాస్తూ చిత్రంగా ఎందుకో "మీకు పంపాలనిపించి పంపానని" వ్రాసారు. అప్పటి నా పరిస్థితికి అది స్వామి సందేశం అనిపించింది. అప్పటినుండీ ఎచ్చటకు వెళ్ళినా ఏమీ స్వీకరించేదానిని కాదు. ఇంట్లో ఉన్న ఎన్నో జాకెట్ గుడ్డలు మొ|| పేదలకు పంచటం, ఊళ్ళో వాళ్ళు సైతం ఇచ్చే ఎన్నో పళ్ళు (మామిడిపళ్ళు) మొ|| కూడా మా పిల్లలకు పెట్టకుండా ఆకలితో ఉండే జీవులకు, భిక్షవారికి సాయినాధుని రూపాలుగా ఇవ్వటం చేసేదానిని. సత్సంగం చేసుకొని శ్రీ మాస్టారి ఆశీస్సులు సద్వినియోగమవటానికి ఈ అపరిగ్రహం ఎంత ముఖ్యమో తర్వాత గానీ శ్రీ సార్ సూచన, సందేశంలో బోధపడలేదు. ఆచరణలోకి రాలేదు. సార్ లెటర్ తో ఇచ్చిన సందేశం వలన అంతకుముందు నుండి అవధూత బోధామృతంలో మరలా మరలా సూచించే బోధ "ఎవ్వరి దగ్గర పడితే ఎంత పడితే అంత తినటం సాధకులకు తగదు" అన్నది, "విమర్శలు వింటే గంజి క్రింద పెట్టు" అన్నది,"స్వామి సేవకు తగము" అన్నవి అన్నీ హృదయంలో సమన్వయమై బయట ఊళ్లకు వెళ్ళినప్పుడు తినటం వల్లనే తరువాత బాబాపై సరిగా మనస్సు నిలప లేకపోవటం, అనవసరపు ఋణానుబంధాలు, చికాకులలో చిక్కుకోవటం జరుగుతున్నాయని గుర్తింపు కలిగి అప్పటినుండి బయట తినటం, ఇతరులు ఇచ్చినవి, వండినవి తినటం మానేయటమైనది. మా చిన్నబ్బాయికి (శివకు) శ్రీ సార్ స్వయంగా చాలా స్పష్టంగా లెటర్ లో వ్రాసిన, చేసిన సూచన కూడా దీన్ని బలపరచటంతో అప్పటినుండి మా ఇద్దరిచే బయట తినకుండా ఉండే నియమం శ్రీ సార్ అలా ఆచరింప చేసారు.

**సాయిశివ** తనకు చదువు, ఆధ్యాత్మికతల గురించి ఉన్న దురవగాహనాలను సార్ కూలంకషంగా తీసివేసిన అనుభవం:

ఇంటర్ తర్వాత పాల్వంచ engg కాలేజీలో నాకు ECE సీటు వచ్చింది. అప్పటికి **నా అభిప్రాయంలో ఓకే ప్రక్క ఈ చదువులన్నీ పొట్టకూటి చదువులు అంత ముఖ్యమైనవి కావు. భగవంతుని మన పూజ, పారాయణతో మెప్పించాలని**. మరొక ప్రక్క పాల్వంచ కాలేజీ అంత పెద్ద కాలేజీ కాదు ఇక్కడ చదవటం గాక ఒక సంవత్సరం కష్టపడి IIT కి ప్రిపేర్ అవ్వాలని. ఒక సరైన అవగాహన లేని ఈ రెండు అభిప్రాయలతో ఉన్నాను. మా నాన్నగారు EAMCETలో సీట్ వస్తే శ్రీ వెంకయ్య స్వామి వద్ద నిద్ర చేస్తామన్న మ్రొక్కుననుసరించి గొలగమూడి వచ్చి మూడు నిద్రలు చేసాము. అప్పుడు నా శక్తి మేరకు స్వామిని ప్రార్ధించి శ్రీ సుబ్బరామయ్య సార్ తో పెద్దగా పరిచయం లేకున్నా **శ్రీ సార్ ద్వారా** నాకు అవసరమైన **సందేశం** (నా దృష్టిలో ఆధ్యాత్మిక సాధనకు ఉన్నతికి అవసరమైన సందేశం) ఇప్పించమని వెంకయ్యస్వామికి చెప్పుకుని తిరిగి ఇంటికి వచ్చే ముందు శ్రీ

సార్ ను కలిసాము. సార్ **"వెంకయ్యస్వామి నీకు పాల్వంచ engg కాలేజీ లో సీట్ ఇప్పించారు. కనుక ఆ పనిని టాప్ మోస్ట్ గా క్షుణ్ణంగా ఆయనను మెప్పించేంతగా చేయటమే అయన (భగవంతుని) సేవ"** అని చెప్పారు. ఇది ఎంత చిత్రమో నాకప్పుడు అవగతం కాలేదు. నేననుకున్న ఆధ్యాత్మిక సందేశమో లేక IIT కోచింగ్ రెండూ ప్రక్కన పెట్టి ఇప్పుడు పాల్వంచ కాలేజీ లో సీట్ ఇచ్చినదని స్వామే అని చెప్పటం, స్వామి ఇచ్చిన దానిని ఆయనకు మెప్పించేలా చేయాలనే దివ్య సందేశం ఇచ్చారు.


కానీ అప్పటివరకు ఉన్న అలవాటు, అవగాహన అనుసరించి పాల్వంచ కాలేజీ కి వెళ్లి చేరాక మాస్టారి వి మరెందరో మహాత్ముల చరిత్రలెన్నో పాల్వంచ తీసుకు వెళ్ళాను. ఇంతలో శ్రీ సుబ్బరామయ్య సార్ నుండి నేను అడిగిన ఒక ఆద్యాత్మిక సందేశానికి "నిష్కామకర్మ శ్రీ అనంతాచార్యులు ఎలా చేసారు?" ప్రతిగా ఒక లెటర్ వచ్చింది. అందులో నా ప్రశ్నకు సమాధానమిస్తూ శ్రీ సార్ **"భగంతుడు నీకు నిర్దేశించిన పని చదువును. నీ ఆశ్రమ ధర్మాన్ననుసరించి బ్రహ్మచర్యంతోనూ, ఇంద్రియ చాపల్యాలకు, చిరుతిండ్లకు దూరంగా ఉండి ఆచరిస్తే లక్ష్యసిద్ధి కుదురుతుందనీ, మొహమాటాలకు లొంగక బురదలో లగే ఫ్రెండ్స్ నుండీ దూరంగా ఉంటూ చక్కని చదువునే ముఖ్య పూజగా సాధించి ఆ విద్య ద్వారా నిష్కామ కర్మ చేయమని"** వ్రాసారు. నేను కోరకనే నా జీవితానికి తగ్గ సందేశాన్ని ప్రసాదించారు.


అప్పటినుండి నాకు తెలియకనే నేను సార్ లెటర్స్ లను పారాయణలా మరలా మరలా చదువుకుని జీర్ణించుకుని ఆచరించాలనే బుద్ధి కలిగించారు. అందులో వచ్చే ఒడుదుడుకులను కూడా తన అద్భుతమైన శైలిలో భౌతికంగా వాచా బోధ ద్వారా, లెటర్స్ ద్వారా, సర్వజ్ఞత్వ, సర్వవ్యాపక, సర్వసమర్ధులైన సద్గురువుగా సందేశం, ఆత్మ పరివర్తన ద్వారా సరిచేసేవారు. అందుకు కొన్ని ఉదాహరణలు:

**లెటర్ల ద్వారా విద్యార్ధి లక్షణాలు గూర్చి, బ్రహ్మచర్యం గూర్చి వ్రాస్తుండటం, భగవంతుడు ఇచ్చిన పనిని శక్తినంతా వినియోగించి చేయటం మొ|| శ్రీ సార్ (ఉపదేశ) వాక్యాల వల్ల ముఖ్యంగా నాకు ఎంతగానో చదువుపై మిగిలిన సమయంలో భగవంతునిపై మనస్సు నిలిచేది.** శ్రీ సార్ లెటర్లు మంత్రాలుగా పనిచేసేవి.


సార్ **ప్రసాద్** కు మొదట నేర్పించిన పాఠం - **దేవుడు మననుండి కోరేది ఏమిటి? మన మనస్సు, కాలము, కృతజ్ఞత**. ఆ విషయాన్ని ప్రసాద్ తన పుస్తకంలో వ్రాసుకుంటూ కృత**జ్ఞ**త దగ్గర **జ్ఞ** వ్రాయాలా, **ఘ్న** వ్రాయాలా అని సందిగ్ధంలో పడ్డాడు. 3-4 అడుగుల దూరంలో కూర్చున్న సార్ వెంటనే "ఏమి వ్రాస్తున్నావు" అని అడుగగానే కృతజ్ఞత అని


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

ప్రసాద్ కు స్ట్రైక్ అయ్యింది. ఈ రోజు సార్ చేసిన మేలును గుర్తుంచుకుని సార్ కి కొంతైనా కృతజ్ఞత కలిగి ప్రసాద్ ఉన్నాడంటే కేవలం సార్ కృప.

శ్రీ దర్గాస్వామి దగ్గరకు ప్రసాద్ వెళుతున్నా దర్గాస్వామి, సాయిబాబా ఒకటని అనిపించలేదు. ఒకసారి ప్రసాద్ దర్గాస్వామికి ఫోన్ చేస్తే స్వామి ప్రసాద్ ని గురుపూర్ణిమ కు దర్గాల దగ్గరికి రమ్మన్నారు. కానీ ప్రసాద్ అలా వెళ్ళక విద్యానగర్ వెళ్ళి, అక్కడ నుండి గొలగమూడి వెళ్ళి దర్గాస్వామి రమ్మన్నా అతను వెళ్లలేదు అనే విషయం సార్ కి చెప్పాడు. సార్ "**పుణ్యం తక్కువగా ఉంటే ఇలాగే ఉంటుంది**" అని శ్రీ గురు చరిత్ర గేయం రోజూ ఉదయం చదవమన్నారు. ప్రసాద్ అలా చేయటం ప్రారంభించిన మూడో రోజుకి ప్రసాద్ మనస్సులో శ్రీ సాయి లీలామృతం లోని "సాయి - సకల సాధు స్వరూపం" అధ్యాయంలో శ్రీ భరద్వాజ మాస్టారు, సాయిబాబా మిగిలిన మహనీయులు ఎలా ఒకటి అనేది ప్రతిపాదించిన విషయం స్ఫురణకు వచ్చి అతని మనస్సులో దృఢంగా సాయి - దర్గాస్వామి వేరు కాదు ఒకటే అనేది ముద్ర పడింది. ఆ సన్నివేశం తర్వాత మనస్ఫూర్తిగా దర్గాస్వామి సేవ చేసుకునే భాగ్యం శ్రీ సుబ్బరామయ్య సార్ ఇచ్చారు.

ఒకసారి ప్రసాద్ వారం రోజులు గొలగమూడి లో ఉన్నాడు. ఆ సమయంలో చాగంటి కోటేశ్వరరావు గారు భాగవతం వింటున్నప్పుడు అతనికి గజేంద్ర మోక్షం, ప్రహ్లాదోపాఖ్యానం లోని శ్లోకాలు కంఠస్థం చేయాలనిపించింది. సార్ కి చెపితే ఏమీ మాట్లాడలేదు. తరవాత రోజు ప్రసాద్ తన చెల్లెలు అతనితో ఆరు నెలల క్రితం తన స్నేహితురాలికి సార్ వ్రాసిన క్రొత్త గ్రంథాలు పంపించమన్న విషయం గుర్తొచ్చి సార్ తో పుస్తకాలు కావాలని చెప్పాడు. సార్ కూడా వస్తుంటే 'ఎందుకు సార్ నేను తెచ్చుకుంటాను మీరు తాళాలు ఇమ్మన్నా'డు ప్రసాద్. సార్ "నేను రావాలి" అని ప్రసాద్ తో పాటు వచ్చారు. ప్రసాద్ పుస్తకాలు తీసుకుంటుంటే సార్ మాధవదాసు చరిత్ర కూడా పంపించమన్నారు. కొత్త పుస్తకాలు పంపించమన్నారు అని ప్రసాద్ నోటిదాకా వచ్చినా చెప్పకుండా ఆ పుస్తకం ప్రసాద్ కూడా ఒక కాపీ తీసుకున్నాడు. ఆ గ్రంథంలో మాధవాదాసు గారి గురువుగారు చెపుతూ "**శ్లోకాలు వల్లెవేయటం వల్ల ఏమీ రాదు అని ఇంకా చాలా విషయాలు చెప్పి వాటి వేటి వల్ల ఆత్మజ్ఞానం రాదు. కేవలం సద్గురు సేవ**

**వల్ల మాత్రమే వస్తుంది**" అని చెప్పివుంది. అది చదివిన తర్వాత ప్రసాద్ కు శ్లోకాలు కంఠస్థం చేయాలనే కోరిక పోయింది.

# మహా మతిః

NPCలో **వేణుగోపాల్ గారు** సర్విస్ maintenanceకి ఇన్-ఛార్జ్. దానిలో వర్కర్స్ సరిగ్గా పని చేసేవారు కాదు. ఈ విషయం వేణుగోపాల్ గారు శ్రీ సార్ కు విన్నవిస్తే దానికి ఒక చిట్కా చెప్పారు. దాని వలన వర్కర్స్ తో ఉన్న అన్ని ఇబ్బందులు తొలగిపోయాయి. పని సామర్థ్యము కూడా పెరిగింది. ఆ చిట్కా ఏమిటంటే

1. వర్కర్స్ ని ఎప్పుడైనా పని చేయమను కానీ కస్టమర్స్ కి ఏ మాత్రం ఇబ్బంది కలుగకూడదు. అనుకున్న సమయంలో చేసిన వారు కావలిసినప్పుడు లీవ్స్ తిసుకోమను.
2. అందరి వర్కర్స్ లో సేవాభావం ఉన్న ఇద్దరు ముగ్గురుని నీ దగ్గర 24గంటలు ఉంచుకుని ఎవరైనా కంప్లైంట్ ఇస్తే ఆ పని త్వరగా చేయించు. వారికి కావలసినప్పుడు లీవ్స్ ఇవ్వటమే కాకుండా ఇంక్రిమెంట్, ప్రమోషన్ లు వచ్చేటట్లు చూడమని చెప్పారు.

# సంస్కారాలను మార్చే మహా వైద్యులు

ఒక సమయంలో **ప్రసాద్** అందరితోనూ వంతు పెట్టుకునేవాడు. "నాకంటే వాళ్ళు ఏం గొప్ప? నేను ఎవరికి కంటే తక్కువ' అనే భావాలు ప్రసాద్ కి ఉండేవి. ఒకసారి సార్ కి ఈ విషయం చెప్పాడు. సార్ ప్రసాద్ ను "కాక బలి" పెట్టమని చెప్పారు. బెంగళూరు వచ్చిన తర్వాత ఒక మూడు రోజులు సోమవారం నుంచి బుధవారం దాకా మనస్ఫూర్తిగా ప్రసాద్ అన్నం తినే ముందర భావయుక్తంగా కాకబలి పెట్టాడు. బుధవారం రోజు ఆకలి అంటే ఎంత మంది శ్రమ వల్ల ఆహారం నా చేతికి వచ్చింది భావన చేశాడు. 'అలా నేను చేయడం కాదు నా చేత చేయించారు' అని ప్రసాద్ అంటాడు. ప్రసాద్ కి వచ్చిన భావ పరంపర ఇలా ఉన్నది : అన్నం మనకు రావటానికి వడ్లు కోసేవారు, వడ్ల నుండి బియ్యం తీసే మోటార్, దానిని తయారు చేసిన వాళ్ళు, ఇలా ఎంతో మంది కష్టపడ్డారు. అది నా కోసం కాదు అందరి కోసం చేశారు. వంతు పెట్టుకోవాలంటే ప్రపంచంలోని ప్రతి

ఒక్క వ్యక్తితో పెట్టుకోవాలి అందువలన వంతులు పెట్టుకోవటం అవివేకము అని అనిపించింది. అప్పటి నుండి ప్రసాద్ కి ఒకరితో వంతు పెట్టుకోవటం పోయింది.

ప్రసాద్ ఆఫీస్ లో చేరిన మొట్టమొదటి లో తన సహోద్యోగులతో కలిసి కెఫేటేరియా లో పిచ్చాపాటి కబుర్లు చెప్పేవాడు. ఒకసారి సార్ తో ఈ విషయం చెపుతూ ఒక్కొక్కసారి అతనికి మాట్లాడటం ఇష్టం లేకపోయినా కూడా వారితో మాట్లాడకపోతే బాగుండదని మాట్లాడుతుంటాను అని చెప్పాడు. వెంటనే సార్ తన నోటి మీద కుడి చేతి చూపుడు వేలు వేసుకొని (అది తప్పు అన్నట్లు సూచిస్తూ) అలాంటి కబుర్లు చెప్పటం వల్ల ఎంత ఎనర్జీ వేస్ట్ అయిపోతుంది తెలుసా అని అన్నారు. తర్వాత నుంచి ప్రసాద్ కెఫేటేరియాలో పిచ్చాపాటి కబుర్లు మానేశాడు.

ఒకసారి ఆఫీసు పని మీద ప్రసాద్ అమెరికా కు 9 నెలలు వెళ్లాల్సి వచ్చింది. అప్పుడు అమెరికాలో ఉన్న అమ్మాయిలని చూసి పిచ్చి పిచ్చి ఆలోచనలు, రొమాంటిక్ సీరియల్స్, సినిమాలు చూసేవాడు. సార్ కి ఈ విషయం చెప్తూ ఉత్తరం వ్రాశాడు. దానికి సారు రిప్లై ఇస్తూ సొల్యూషన్ చెప్పారు:
ఇలాంటి ఆలోచనలకు కారణం-
**ఒకటి దుష్ట సాంగత్యం** : మనుషులు గాని పుస్తకాలు గాని ఉంటుంది
**రెండవ కారణం మనం తినే ఆహారం**. ఆహారం కూడా కామ వాసనలు రేకెత్తిస్తుంది. ఏ ఆహారం తింటే ఇలాంటి ఆలోచనలు వస్తున్నాయి అనేది నీవే గమనించి అలాంటి ఆహారం వర్జించు అని చెప్పారు.

ఈ లెటర్ చేరిన తర్వాత నేను చాక్లెట్ తిన్న తర్వాత ఇలాంటి కామ వాంఛలు ఎక్కువగా రావడం ప్రసాద్ చేత గుర్తింపు చేసి వాటిని వర్జింప జేశారు. ప్రసాద్ మనసును ప్రశాంత పరిచారు.

**మదన్ కుమార్** జనవరి 30, 2017 లో తనకు వచ్చిన కల గురించి ఇలా చెప్తున్నాడు.

శ్రీ సుబ్బరామయ్య మాస్టర్ గారు గొలగమూడిలో వారి ఇంట్లో సత్సంగం చేస్తున్నారు. అక్కడ సాయి గారు, ప్రసాద్ గారు ఇంకా కొంతమంది సేవకులు ఉన్నారు. శ్రీ సార్ అంత అనర్గళంగా మాట్లాడడం చూసి (తను సార్ ప్రత్యక్షంగా మాట్లాడడం అప్పటివరకు ఎప్పుడూ వినలేదు కాబట్టి) ఎంతో ఆశ్చర్యపోయాడు. ఆ తర్వాత ఆయన పాదాలకు నమస్కరించి "సార్ సర్వజ్ఞుడు  కదా! ఈనాడు, ఈ క్షణం తన మనసులో  ఇతని తమ్ముడి గురించి ఉన్న ఆలోచన సార్ కి తెలిస్తే తను చెప్పకుండానే సార్ దాని గురించి తనతో మాట్లాడాలి" అని కలలో మనసులోనే అనుకున్నాడు.

అప్పుడు సార్ తనకి సంభ్రమాశ్చర్యాలు కలిగేటట్లు అవునయ్యా! అవ్వట్లేదు, ఏం చేయమంటావు ఆయన్ని అక్కడికి (ఢిల్లీ) పంపిస్తే అలా అయింది, ఇక్కడికి (హైదరాబాద్) పంపిస్తే ఇలా అయింది. కష్టంగానే ఉందయ్యా అని అన్నారు. ఇతను ఒక్క నిమిషం మౌనంగా ఉన్నాడు. సార్ అంతలో ఆయన చెప్పే సత్సంగం కంటిన్యూ చేశారు. ఇతను వెంటనే సార్ పాదాలకు మరొకసారి నమస్కారం చేసుకొని "సార్ ఎక్కడా అవ్వట్లేదు అనే కదా మీ దగ్గరికి వచ్చింది" అని మనసులోనే చెప్పుకున్నాడు. అప్పుడు సార్ ఒక్క క్షణం ఆలోచించి సరే ఇక్కడికి తీసుకొని రా! దాని (కష్టం) సంగతి ఏమిటో చూద్దాం అని అభయమిచ్చారు. అంతటితో ఇతనికి ఎక్కడ లేని సంతోషం, ఉత్సాహం కలిగింది.


సార్ దయవల్ల సార్ చెప్పినట్లే తన తమ్ముణ్ణి గొలగమూడి తీసుకువెళ్ళాడు. ఆ తర్వాత నుంచి ఇతని తమ్ముడిలో ఆందోళన, గందరగోళం తగ్గి తన కర్తవ్యాన్ని చక్కగా నిర్వర్తించ గలుగుతున్నాడు. ఇతని మనసులో అనుకున్నది చెప్పడం ద్వారా శ్రీ సార్ తమ సర్వజ్ఞతను, తమకు అప్పటివరకు ఉన్న కష్టాన్ని తొలగించడం ద్వారా వారి సర్వ సమర్థతను నిరూపించుకున్నారు. త్వరలో అతనికి SHAR హాస్పిటల్ లో మంచి ఉద్యోగం కుడా వచ్చింది.


# సర్వ జీవ హృదయాంతర్వర్తి

శ్రీ సార్ లెటర్లు **ఎంతోమంది భక్తుల స్వల్ప మనోభావాలకు** కూడా సమాధానాలుగా నిలిచేవి. ఒకసారి **సాయిశివకి** భగవంతుడు, మహనీయుల స్వప్న దర్శనాలు అవుతున్నా భౌతిక దర్శనం ప్రసాదించ లేదనుకుంటుంటే మరురోజే శ్రీ సార్ లెటర్లో “మహనీయుల స్వప్న దర్శనం భౌతిక దర్శనంతో సమానం వేరుకాదు” అని వ్రాసారు.


శ్రీ సార్ ఎంతో casualగా మాములుగా ఇచ్చిన సలహాలే ఎంతో భవిష్యత్తును సూచించే సందేశాలుగా, అతనికి సంబంధించిన హెచ్చరికలు సూచనలుగా ఉండేవి. ఒకసారి సాయిశివ కుంగ్-ఫూ నేర్చుకుంటే బాల్యం నుండి ఉన్న కృత్రిమ బిగింపులు తొలగుతాయని మాస్టర్ వ్రాసినది గురించి సార్ ను అడిగితే “కుంగ్-ఫూ నేర్చుకుంటే నేర్చుకున్నావు కానీ, నలుగురులోకి వెళితే భ్రస్టుడవవుతావు” అని హెచ్చరించారు. తరువాత ఆసనాలు దానికి ప్రత్యామ్నాయంగా సార్ సూచించారు. ఒకసారి సెలవులకు ముందు గొలగమూడి దర్శించి సార్ కు వెళ్లి వస్తానని చెబుతుండగా చేతులు పట్టుకొని మరీ “నలుగుర్లోకి వెళ్ళకు స్వామి” అని హెచ్చరించారు. చుట్టాలే కదా అని సెలవులకు ఏదో ఫంక్షన్ కు వెళ్లి వారం పది రోజులు అక్కడ గడిపితే అనారోగ్యం పాలై కొన్నాళ్ళు సాయిశివ బెడ్-రిడ్డెన్ అవ్వాల్సి వచ్చింది. అ తరుణంలో అతని ప్రమేయం, ప్రస్తావన ఏమీ


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దగ్గాస్వామి

లేకనే శ్రీ సార్ "ఏమి బెంబేలు పడవద్దు. కొండంతను గోరంతలో అనుభవింప చేసి రక్షిస్తారు" అని లెటర్లో స్పెషల్ నోట్ క్రింద వ్రాసారు. సార్ లాంటి సద్గురుని ద్వారా వచ్చే సూచనలు ఎంతటి మహత్తరమైనవో కొంతైనా అర్థమైంది అని సాయిశివ అంటాడు.

**సాయి సుబ్రహ్మణ్యం** ఒకసారి మద్రాసు లో fashion డ్రసులు వేసుకొని వెడుతున్న ఆడవాళ్ళను చూచి మనస్సులో భూతాలు కనబడ్డాయి అని అనుకున్నాడు. ఆ తరువాత కొద్ది సమయానికి సార్ కు ఫోన్ చేయగానే అతనేమీ చెప్పకున్నా "ఏం స్వామి భూతాలు కనబడ్డాయా?" అని అన్నారు. మన తోడుగా వుండి ప్రతీ ఆలోచనను గుర్తిస్తున్న సర్వ సాక్షి సార్ అన్న అనుభవాలు ప్రసాదించి గుర్తుంచుకోమని అందరినీ హెచ్చరిస్తున్నారు.

శ్రీ సాయి మాస్టర్ నిలయం భవనం లో క్రింద అంతస్తులో ఆడవాళ్లకు, మొదటి అంతస్తులో మగవాళ్లకు అని నిర్ణయించారు. అలానే వచ్చిన భక్తులు పడుకునేవారు. అప్పుడు **శివ శంకరయ్య** సాయి మాస్టర్ నిలయంలో ఉంటూ, క్రింద వరండా గదిలో తన అన్న శివరత్నంతో పాటు ఉండేవాడు. ఒకరోజు రాత్రి శ్రీ సార్ ఉన్నట్లుండి చెకింగ్ కు వచ్చారు. అచట ఒకళ్ళిద్దరు మగవాళ్ళు క్రింద రూమ్ లో ఉంటే విపరీతంగా తిడుతున్నారు. శివ శంకరయ్య ఆశ్చర్యపోయాడు. సార్ అంత గట్టిగా తిట్టడం అతనెప్పుడూ చూడలేదు. ఆ మగవాళ్లు వెళ్లిపోయారు. శివ శంకరయ్య సార్ ఎందుకు ఇంతలా తిడుతున్నారు అని మనస్సులో అనుకున్నాడు. మరురోజు సార్ వాళ్ళ ఇంటికి వెళ్ళినప్పుడు, సార్ నవ్వుతూ శివ శంకరయ్యతో "నిన్న నేను అంత అలా ఎందుకు తిడుతున్నాను అనుకున్నావా? వాళ్ళు త్రాగి వచ్చి క్రింది ఆడవాళ్లు ఉండే రూములో పడుకుని, వాళ్లను డిస్టర్బ్ చేస్తున్నారు. అందుకు తిట్టవలసి వచ్చింది" అన్నారు. అతని మనస్సులో ఉన్న సందేహానికి శ్రీ సార్ అతడు అడుగకనే చెప్పటం వలన ఆయన సర్వజ్ఞత్వం ఎరుకపడింది.

# యోగీశ్వరుడు

**శివరత్నం** తనకు యోగాభ్యాసం లో వచ్చిన ప్రాణ సంకటాన్ని సార్ ఎలా తొలగించారో చెపుతున్నారు :

శ్రీ సాయిబాబా మందిర నిర్వహణకు ఒక విశ్వాస పాత్రుడైన గుమస్తా, మరియు మేనేజర్ కావలసి వచ్చి తెలిసిన వారు నన్ను రిఫర్ చేయగా నాకు బాబా ఆహ్వానం వచ్చింది. నేను



అ భగవంతుని దయ వల్ల ఆ పనిలో నిమిత్తం శ్రీ సాయిబాబా విద్యానగర్ మందిరంలో పని చేయుటకు ఒప్పుకుని వెళ్ళాను.


అప్పటి నిర్వాహకులైన శ్రీ సూర్యనారాయణ గారు బాబా పనిలో ఉండవలసిన జాగ్రత్త హెచ్చరిస్తూ నా పర్సనల్ వి వ్రాసుకోవటానికి ఆఫీస్ పెన్ వాడినా బాబా ఒప్పుకోరని చెప్పారు. ఈ సూర్యనారాయణ గారికి ఇదివరలో శ్రీ భరద్వాజ మాస్టారి పరిచయం వారి ఆశీస్సుల వల్ల షిర్డీ వెళ్ళటం అచ్చట సాయి అనుగ్రహం లభించటం జరిగింది. వారి మాటకు ధర్మానికి విలువ ఇస్తూ నేను అచ్చట మందిర నిర్వహణ నా శక్తి మేరకు స్వప్రయోజనాలకు వాడకుండా చేస్తుండేవాడని. శ్రీ మాష్టారి సాంగత్యం గల ఎందరో ఆ మందిరానికి రావటం వారందరి సాంగత్యం వల్ల శ్రీ భరద్వాజ మాష్టారి గొప్పదనం, అందరిలో బాబాను చూచి శ్రీ మాస్టర్ చేసిన సేవ, సహాయం నన్నెంతో ఆకట్టుకున్నాయి.

శ్రీ మాస్టారు సేకరించిన మహాత్ముల చరిత్రలు చదువుతూ గడిపేవాడిని. వానిలో యోగసాధన, ప్రాణాయామంకు సంబంధించిన పుస్తకం ఒకటి నన్ను ఎంతో ఆకట్టుకుంది. అది చదివిన వెంటనే నా మిత్రుడు ఒకరు యోగంలో MA పట్టా తీసుకుని రావటం అతను ఒక గురువుగారి యోగసాధన సూచనల CD ఇవ్వటం జరిగింది. ఆ ప్రకారం యోగాభ్యాసం చెస్తుండేవాడ్ని.

ఆ యోగాభ్యాసం ఖాళీ కడుపుతో గానీ లేదా గోరు వెచ్చ నీటిలో కడుపు కొంత శుద్ధి అయ్యాక కానీ చేయాలి. ఒకరోజు అలా వీలుపడకనే శీర్షాసనం ప్రాణయామాలతో కూడిన ఆ యోగాభ్యాసం చేస్తుండగా శ్వాస క్రమం తప్పిపోయింది. ఎంతో భారమైంది. సహజంగా అందాల్సిన శ్వాస దానంతట అది అందకుండటంతో ఎంతో ప్రయాసగా పీల్చాల్సి రావటం, విపరీత భయం, దాని వల్ల అరుగుదల, నిద్ర మొ|| వానిలో ఇబ్బందులు ఇలా మొదలయ్యాయి. మామూలు డాక్టర్ల నుండి ప్రముఖ డాక్టర్లను సంప్రదించినా వారు ఏమీ ఇబ్బంది లేదని చెప్పారు. కానీ నాకు మాత్రం చాలా ఇబ్బందీగా ఉండేది.

ఇలా ఉండగా 1998లో శ్రీ రవికుమార్ గారితో కలిసి శ్రీ సుబ్బరామయ్య సార్ ను దర్శించుకున్నాను. అంతకు కొద్ది ముందే శ్రీ సార్ వ్రాసిన “నాకు తెలిసిన మాస్టారు”


శ్రీ షిర్డీ సాయిబాబా

శ్రీ భరద్వాజ మాష్టర్

శ్రీ సుబ్బరామయ్య గారు

శ్రీ వెంకయ్యస్వామి

శ్రీ దర్గాస్వామి

(తక్కువ పేజీల మొదటి ముద్రణ) గ్రంధంలోని మాష్టారితో అనుభవాలను, వారి గొప్పదన్నదాన్ని చూచి ఎంతో పరవశించాను. సార్ ను కూడా దర్శించుకోవాలన్న ఆరాటం కలిగింది. రవికుమార్ గారితో కలసి శ్రీ సార్ ను దర్శించుకున్నప్పుడు సార్ ఒక సాధకులుగా కానీ, ఇంకా ఆధ్యాత్మికతలో పరిచయమున్న వారిగా కానీ అనిపించలేదు. శ్రీ సార్ కు నేను ఏమీ నా బాధ చెప్పలేదు. సార్ నన్ను వారం వారం గొలగమూడి శ్రీ వెంకయ్య స్వామి వారి సన్నిధికి రమ్మని చెప్పారు. నేను casual గా సార్ దగ్గర సెలవు తీసుకుని వెళ్ళిపోయాను.

తరువాత అప్పుడప్పుడు శ్రీ రవికుమార్ గారి తో కలిసి గొలగమూడి వెళ్ళేవాడిని. సార్ అప్పట్లో దర్గాస్వామి గురించి చెప్పి దర్శించుకోమని చెప్పేవారు. నా బాధ ఆ తరుణంలో చాలా ఎక్కువగా ఉంది. శ్రీ సార్ కు నా బాధ గురించి చెపితే శ్రీ దర్గాస్వామి వారిని దర్శించుకో మన్నారు. శ్రీ దర్గాస్వామి దర్శనం చేసుకున్నప్పుడు స్వామి ''ఎవరు పంపిస్తే వచ్చావని" అడిగితే నేనే వచ్చానని చెప్పాను. అ మాటకు స్వామికి చాలా కోపం వచ్చింది. వెంటనే నేను శ్రీ సుబ్బరామయ్య సార్ పంపారని, నాకు శ్వాస కృత్రిమమై భారమైనదని చెబితే స్వామి ''శ్వాస ఒక ప్రవాహంలాంటిదని దానికి ఆనకట్టలు మనం వేయలేమని చెప్పి నీవు చావ వని" భరోసా ఇచ్చారు. నాకు అచ్చట కొద్దిగా ఊరట కలిగింది. కానీ నా భారం, బాధ మాత్రం తగ్గలేదు.

అప్పటికి విద్యా నగర్ లోనే ఉండేవాడిని. ఆ సమయంలో తీవ్రమైన కరువు, అనావృష్టి ఏర్పడి పంటలకు ఎంతో నష్టం వాటిల్లడం వల్ల మా స్వగ్రామంలో ఎంతోమంది అన్నానికి సైతం ఇబ్బంది పడటం జరిగింది. ఆ సమయంలో నాకు అందరికీ మేలుగా బాబా సేవగా ఏదో ఒకటి చేయాలనిపించింది. బియ్యం దొరకడమే ఇబ్బందిగా ఉన్న ఆ సమయంలో వర్తకులు బియ్యం రేటు కూడా మూడింతలు పెంచేసారు. నేను గూడూర్ లో బియ్యం మిల్లులో తక్కువ ధరకు దొరికే బియ్యం అచ్చట కొని స్వయంగా తెచ్చి మా ఊరు లో లాభం తీసుకోకుండా అమ్మటం గొప్ప సేవ అనిపించి సార్ కి చెపితే 2000 రూపాయలు ఇచ్చి ఆ డబ్బు పెట్టుబడిగా పెట్టి ఆ పని ప్రారంభించ మనటం అలా చేయ గలగటం జరిగింది.

అలాగే ఎన్నో మందిరాలు బీడు పట్టి ఉండటం బాధనిపించి సార్ తో విన్నవిస్తే 116 రూపాయలు ఇచ్చి ఖర్చు చేయక పూజలో పెట్టి విరాళాలు సేకరించి ఆ మందిరాలలో దీపం పెట్టమన్నారు. డబ్బు, బియ్యం, సరుకులు, సిమ్మెంటు, ఇసుక, రాళ్లు మొ రూపంలో విరాళాలు కొన్ని వేలు వచ్చాయి. దానితో సంతర్పణ చేసిన రోజునే కుంభవృష్టి కురిసి అనావృష్టి తీరటం జరిగింది. ఇలా ఆర్జించిన పుణ్యం వల్ల నేమో నాకు గురు దర్శనం కావాలని గురుచరిత్ర శ్రద్ధగా పారాయణ చేయగా శ్రీ సార్ కలలో దర్శనమిచ్చారు.

ఇంక జాప్యం చేయక శ్రీ సార్ దగ్గరకు వచ్చి సార్ కు సరండర్ అవ్వాలని సార్ దయతో ముందు నా శ్వాస అస్వస్థత తొలగించుకోవాలని సార్ వద్దకు వచ్చి చెప్పుకున్నాను. సార్ కొంత ధ్యానస్తమై ‘‘నీవు చనిపోవు” అని ప్రాంసరీ నోటు రాసిస్తాను అన్నారు. కొంత ధైర్యం వచ్చింది కానీ ఇంకా నా వ్యాధి తగ్గలేదు. కొద్ది రోజులలో మరలా సార్ వద్దకు వచ్చి ఇంక మీరేమైనా చేయండి సార్ నేను ఈ రోగం మాత్రం భరించలేను అని విన్నవిస్తే సార్ 40 రోజులు వెంకయ్య స్వామి దీక్ష చేయమని, గొలగమూడి దాటవద్దని దీక్ష సమయంలో ప్రదక్షిణలు చేయమని ఎన్ని గంటలు ప్రదక్షిణ చేయాలో చీటిలు వేయ మన్నారు. 5గంటలు ఒక చీటీ, 6గంటలు ఒక చీటీ, 7గంటలు ఒక చీటీ వేస్తే 5గంటలు ప్రదక్షిణలు చేయమని వచ్చింది. బ్రతుకు జీవుడా అనుకుని 5గంటలు ప్రదక్షిణలతో నా దీక్ష మొదలుపెట్టాను. కానీ నాకు ప్రదక్షిణలపై ఎట్టి విశ్వాసం లేదు. పైగా ఏవో ఆలోచనలతో చేసే ప్రదక్షిణల వల్ల నా రోగం తగ్గదని శ్రీ సార్ కు చెప్పడం కూడా జరిగింది. సార్ "నీవవన్ని ఆలోచించకుండా ప్రదక్షిణలు చేయమన్నారు". ప్రదక్షిణలు చేస్తుండగా కొద్ది రోజుల తర్వాత ఒక అమ్మాయి నా కంటే ముందే తెల్లవారుజామున 2 గంటలు ప్రదక్షిణలు తడి బట్టలతో స్టార్ట్ చేసేది. నా ప్రదక్షిణలలో ఇంక “ఈ అమ్మాయికి ఎంత శ్రద్ధ, ఇలాంటి అమ్మాయిని (ఈ అమ్మాయిని!) పెళ్లిచేసుకోవాలి” అని ఇలా ఆ అమ్మాయి గురించే ఆలోచనలన్నీ తిరుగుతుండేవి. నా శ్వాస ఇబ్బందికి చేస్తున్న సంగతి, శ్రీ వెంకయ్య స్వామి వారి సన్నిధిలో వున్న సంగతి, దీక్ష అనుకున్న సంగతి ఆ సమయంలో మరుగున పడ్డాయి! కొద్దిరోజుల తరువాత ఆ అమ్మాయి కనిపించడం మానేసింది. ఇంకా ఆ అమ్మాయి గురించే ఆలోచనలు. నా పరిస్థితి నాకే దారుణ మనిపించింది. నేను ఇలా ప్రదక్షిణలు చేస్తే ఏమీ ఉపయోగం లేదనిపించి, సార్ ఒకసారి

సైకిల్ మీద వెళ్లబోతుంటే handle bar పట్టుకుని, సార్! నా ఆలోచనలన్నీ ప్రదిక్షిణలు చేస్తుంటే ఒక అమ్మాయి మీదే తిరుగుతున్నాయి. ఆ అమ్మాయిని పెళ్లిచేసుకుంటే బాగుంటుందని, అలా! ఇంక నా ప్రదక్షిణలు ఏమి ఉపయోగం అంటూ నా సంగతి తేల్చమని సార్ ను demand చేశాను. సార్ - మన అభిప్రాయాలతో వాళ్ళ భక్తిని ASSES చేసి పెళ్లి చేసుకుంటే ఎంత ఇబ్బంది పడాలో ఒకటి రెండు EXAMPLES చెప్పి, నువ్వు ముందు దీక్ష పూర్తి చెయ్. నాకు ఇవ్వన్నీ అనవసరం, చెప్పకు! అని విసురుగా చెప్పి వెళ్ళిపోయారు. అలా ఇంకా ప్రదక్షిణలు చేస్తుండగా 33 రోజులు కాగానే ఒక రోజు ఉదయం 9 గం. లకు స్వామి విగ్రహం ముందు కూర్చున్నపుడు ఎదో ప్రవాహంలా శ్వాస జల జల మని క్రిందకు జారి ఎంతో తేలిక అయింది. ఎంతో సంతోషంతో సార్ వద్దకు వచ్చి చెబితే సార్, స్వామితో 'స్వామి ఇదే ఇతనికి PERMANENT చేయండి. మరల ఇబ్బంది రాకుండా చేయండి' అని చెప్పారు అది 2000 సం.. అప్పటి నుంచి మరల శ్వాస ప్రాబ్లెమ్ గాని మరల దాని వల్ల వచ్చే ఇతర ఇబ్బందులు గాని రాలేదు. యోగా సాధనలో వచ్చిన ఇబ్బందులు యోగీశ్వరులే తొలగించగలరు.

# సార్ లెటర్స్

శ్రీ సుబ్బరామయ్య సర్ వివిధ భక్తులకు, వివిధ సందర్భాలలో వ్రాసిన ఈ లెటర్ ల ద్వారా చేసిన అమూల్య సూచనలు మనకు అందరికి కష్టాలలో శ్రీ స్వామి పై, దైవంపై ఆధార పాడుటకు, సరి అయన రీతి జీవిత సంఘటనలను స్వీకరించి, తగువిధంగా మన భాద్యతలను నిర్వర్తించుటకు, స్వామి సేవగా మన జీవితాన్ని మలచుకొనుటకు, వారి ఆస్సిస్సులుకు పాత్రులయ్యే సత్ బుద్ధిని, జివితాచారణను కలిగి ఉండుటకు సహకరిస్తాయని ఇచ్చట పొందు పరచడమైనది.

ఈ లెటర్ లను ఈ క్రింది అంశాలుగా సమీకరించుచున్నాము.

1. సత్సంగం
2. కష్టాలు-అవగాహన
3. స్వామి-మాస్టర్ సందేశములు
4. సాధన-గురుకృప

**సాయిరాం**
**శ్రీ సాయినాథాయ నమ:**

## సత్సంగం

గొలగమూడి
14-01-2000

పూజ్య శ్రీ శాస్త్రిగారికి గారికి పె|| సుబ్బరామయ్య నమస్కారములు. నారదభక్తి సూత్రములు, ఎవరికి వారు తెలుసుకొని ఆచరించవలసినది. లక్ష్మక్క గారిని ఆ పుస్తకం

సత్సంగములో చదువ వద్దని చెప్పండి. వ్యతిరేక గాలి కొని తెచ్చుకొన్నట్లవుతుంది. అందులో చెప్పినదాన్ని శ్రీ మాష్టారు తన గ్రంధాలలో వ్రాసియున్నారు. ఆచరించి చూపారు. చదువరులు ఆ వాక్యాలను హృదయగతం చేసుకోవాలి కదా, బాబా గారు నాలుగు తరగతుల సాధన చెప్పారు.

1వ తరగతి - అన్నింటికంటే చిన్న తరగతి - ప్రాథమికుల కొరకు ప్రేమతో నామం స్మరించడం.

2వ తరగతి - పారాయణ - లీలా స్మరణ - ఇలా ఎందుకు జరిగింది అని తర్కించుకుంటూ మనసును వారి లీలలతో నింపుకోవడం. పారాయణ కంటే లీలా స్మరణ పెద్ద తరగతి. దాని కంటే లీలలను తర్కించుకోవడం ఇంకా గొప్ప విషయం.

3వ తరగతి - నఖ, శిఖ పర్యంతం వారి రూపాన్ని మనసులో నింపుకోవడం.

4వ తరగతి - కేవలం ఆనందంగా ధ్యానించడం,

మనం 2 వ తరగతి నుండి ప్రయత్నపూర్వకంగా 3వ తరగతికి రోజూ సాధ్యమైనంత సేపు పోతుంటే క్రమంగా 4వ తరగతికి సాయియే తీసుకుపోతారు.


నమస్కారములతో
పె.సుబ్బరామయ్య


**-----------------------------సద్గురు దేవా శరణం శరణం-----------------------------**

గొలగమూడి
19-11-1997


పూజ్య D.నాగేశ్వరరావు మాష్టారు గారికి పెసల సుబ్బరామయ్య నమస్కారములు. మీరు రాజు ద్వారా పంపిన 175 రూ|| అందినవి. మీరు నాకు అంత మొత్తం బాకీ ఉన్నారా? నాకు గుర్తులేదు, మీకు రావలసియుంటే తెలపండి. పూజ్యశ్రీ మాష్టారి గారి దయతో వారు వ్రాయించిన వారి దివ్యవాక్కులు వ్రాయడం అయిపోయింది. ఆ కాగితాలన్నీ అమ్మగారు చదివి అన్నీ వారే శ్రీ గురుపాదుకా పబ్లికేషన్స్ క్రింద ఒక పుస్తకం వేస్తామని ఆ కాగితాలు ఒక క్రమంలో పెట్టి, పేజీ నెంబర్లు వేసి పంపమని నాకు పంపారు. అతి చిత్రంగా ఒక వారం రోజులలో సుమారు 20 పేజీలకు పైన "హాత్ దరూన్ చలాల్" అని


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాష్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ ధగ్గాస్వామి

ఒక అధ్యాయం వ్రాయడం జరిగింది. బాబాగారి ఆజ్ఞలు శ్రీ మాష్టారు గారు ఎలా ఆచరించారు. మనం మాష్టరుగారు చెప్పింది ఎలా ఆచరించాలి అనే విషయాలు చర్చించాను. తర్వలో అమ్మగారే ప్రచురించబోతున్నారు.

అందులో ఒక విషయం మీ సత్ సంగీయులతో విన్నవిస్తున్నాను. మేము ఎప్పుడు మాష్టరుగారిని ఆహారం విషయం ప్రశ్నించినా "యుక్తాహార విహారస్య" అన్న గీత శ్లోకం, తిరిగి తిరిగి అనేక భంగిమలలో కోణాలలో విశదీకరించారు. అయితే సాయి గానీ, ఇతర మహనీయులు కానీ స్పష్టంగా అదే రూపంలో వచ్చి మన స్వప్నంలో వచ్చి మనలను ఆచరించమని ఆహార నియమాలు చెబితే, తప్పక పాటించమన్నారు. వేరే రూపాలలో స్వప్నాదేశాలు వస్తే వాటిని నమ్మవద్దని ఖండితంగా చెప్పారు. ఆయా మహనీయులు మన స్వప్నంలో ఆదే రూపంలో వచ్చి స్పష్టంగా చెబితే ఆ సందేశం ఆచరించినందువల్ల మన శరీర తత్వంలో చక్కని మార్పు రావాలని మనకు అలసట, బలహీనత ఉండరాదు అని చెప్పేవారు. అందుకు నేనే ఉదాహరణ. నాకిచ్చిన ఆదేశాలు సంపూర్ణంగా స్పష్టంగా వారిచ్చినవే. గనుక గత 20 సం||ల నుండి వాటిని పాటిస్తున్నా, నా ఆరోగ్యం మెరుగు పడుతుంది. రోజుకు 18, 20 గం|| పనిచేసినా అలుపూ సొలుపూ ఉండదు. పని అంటే కాయ కష్టం చేయలేను. కానీ కూర్చొని చక్కగా గంటల తరబడి మాట్లాడడం, వ్రాయడం, పూజ, ధ్యానాదులు చేయడం వంటి పనులు అంతకు ముందు ఆ నియమాలు పాటించకుండా అన్నీ తింటున్నప్పటికంటే చక్కగా చేస్తున్నాను, చేయగలుగుతున్నాను. అయితే మూడు వేళలా ఆ ఆహార నియమం ప్రకారమే మితంగా తినుచున్నాను. గనుక సాధకులు అన్నం విషయంలో (ఆహారం) రొట్టి,  పాలు, పండ్లు ఏవైనా మన శరీర తత్వానికి సరిపడినవి మితంగా తప్పక తీసుకోవాలి. అలా తీసుకోకుంటే మాష్టరుగారి కంటే, గీతాచార్యులు కంటే మనమే ఎక్కువ తెలిసిన వారమవుతాము.

గురువు చెప్పినట్లు చెయ్యి, వారు చేసినట్లు చేయవద్దు అని అందుకే అన్నారు. బాబా పన్నెండేళ్ళు అన్నం తినకుండా వేపాకు తిన్నారు. మిలారేపా గుంటకలగరాకు ఉడికించితిన్నారు. అవి తిన్నందుకు వారికి బలహీనత రాలేదు.  అదే మౌనబోధ అనేందుకు నిదర్శనము. మాష్టరుగారు ఆ విధంగా ఎప్పుడూ ఆహారం తినకుండా ఉండలేదు. వారి శరీరతత్వానికి సరిపడిన పదార్థాలు, మూడు పూటలుగాని, నాలుగు పూటలు గాని మితంగా తీసుకునే వారు. మేము డజను ఇడ్లీలు తింటుంటే మాష్టరుగారు రెండు లేక మూడు తినేవారు, నాలుగు తినేవారు. అవి మీకెట్లా సరిపోతాయి సార్ అంటే ఆ విషయం సాయినడుగు అనేవారు. బ్రూ కాఫీ కనీసం రోజుకు ఇరవై మార్లు

తాగేవారు. ఆ విధంగా యుక్తాహార విహారంగా జీవితయాత్ర గడిపారు. అలాగే మనలను ఆచరించమన్నారు.

కొంప తీసి మీరు అలా చేసేరు స్వామీ! తెల్లవారి నుండి బడిలో పాఠాలు చెప్పలేరు. నేను బడికి వెళ్ళినన్ని రోజులు ఉప్పు, కారం, పులుపు, నూనె లేని ఆహారం మాములుగానే పావు శేరు బియ్యపన్నం తినే వాడిని. ఇది క్రమంగా తగ్గింది. అది నేను కావాలని తగ్గించ లేదు. అదే క్రమంగా తగ్గింది. కానీ నాకు అలుపూ, సొలుపూ లేదు. అదే వరుపురాతి పరీక్ష. దీనిని లక్ష్మక్క గారి ద్వారా అందరికీ చదివి చెప్పించండి. వీలును బట్టి తిరిగి వ్రాస్తాను.


నమస్తే
PSR

జితే జిహ్వా సర్వం జితే అని ఒక మాట ఉంది. అంటే జిహ్వా = నాలుకను జయించినట్లయిన సర్వము వశమగును. సర్వం జయించినట్లే అని భావం. అందుకని ఇది చాల సులభమేనని M.Sc Physics చదివిన post graduate కలిచేడులో "ఉడికిన పదార్థం తినను" అని నియమం పెట్టుకొని వడపప్పు, పాలు, పచ్చి కొబ్బరి, అరటిపండ్లు తినసాగాడు. 6 నెలలకు ఏమీ జయించలేక పోయాడు కానీ ఆహారం ఈయనను జయించింది. ఇతనికి కాళ్ళ కీళ్ళు పట్టుకొని వాతము ఎక్కువై, చనిపోయే స్థితిలో, ఆస్పత్రికి చేర్చి తిరిగి బాగైనాక వారి గురువైన విద్యాప్రకాశానందగిరి స్వామి శ్రీ కాళహస్తి దగ్గరకు తీసుకుపోతే ఆయన చెప్పినా పట్టువీడలేదు. ఆయన నీవు శిష్యుడవు కావూ, నేను నీకు గురువు కాను, నీ నియమానికే నీవు దాసుడవు అవుతున్నావు పొమ్మని పంపేశాడు. ఆ తర్వాత 6 నెలలకు ఎన్నో అనారోగ్య పరిస్థితులకు గురై మొదట 12 సం|| పాటించాలని దానితోటి మౌనం కూడా పెట్టుకున్నాడు. 2 సం|| కాక ముందే రెండు నియమాలు మానేసి మౌనం చాలించి అన్నం తింటూ తిరిగి సాధన సాగించాడు.


అందుకే మాష్టారుగారు చెప్పేవారు. సాధనకు సాత్వికాహారమని చెప్పారేగానీ, ఎవరి వంటి తత్వానికి ఏది పడితే, ఎంత సరిపోతుందో అదే వారికి సాత్వికాహారమని చెప్పేవారు. కడప స్వామి, కాళహస్తి గోపాల స్వామి వారు పచ్చి మాంసము, సారాయి తీసుకునేవారు. మరి వారు మనసునరికట్టలేదా? కావలసింది మనసును అరికట్టడం. జిహ్వా చాపల్యం వలన ఏదంటే అది తినకుండా టైం టు టైం మాత్రం తినాలి మితంగా.



శ్రీ షిర్డీ సాయిబాబా




శ్రీ భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దుర్గాస్వామి

కొందరు బాబా ఇచ్చిన దానితో తృప్తి చెందక, ప్రసాదించబడిన దానికి కృతజ్ఞతా భావంతో, ముందుకు పోయే కృషి చేయక ఘోరమైన నియమాలతో శరీరాన్ని కష్టపెడుతారు. బాబాకు తలనొప్పి కల్గిస్తారు. దీన్ని మాష్టారుగారు చెప్పేవారు - పండు చెట్టున పండితే, రుచి అద్భుతంగా ఉంటుంది. మనం తొందరపడి పొగపెట్టి మాగవేస్తే అంతటి అద్భుత రుచిరాదు కదా, ఒక్కొక్క సారి పండు పాచిపొయ్యే ప్రమాదముంది అనేవారు. గనుక బాబా ప్రసాదించిన దానితో తృప్తి చెంది ఆయన చెప్పినట్లాచరించడమే మన కర్తవ్యం. అసలు మనకేమి తక్కువ చేశాడని ఇంకా కావాలని మనం ఘోరమైన నియమాలు పాటించి శరీరానికి  బాధ కల్గించాలి? మూఢుడనైన నాకేమీ కావాలనిపించదు. ఏదో తింటున్నాము. ఆయనను చూస్తున్నాము. ఆనందిస్తున్నాము, ఇంక అంతకన్నా నాకేం కావాలి. ఏదైనా నేనుగా ఏమీ కోరను. అందుకుగాను ఆహారనియమాలు పాటించను. ఆయన ఆదేశించారు గనుక ప్రస్తుత నియమాలు పాటించినా అలుపూ, సొలుపూ లేదు. అది వారి ఆజ్ఞ కదా.

యధా సర్వే ప్రముచ్యంతే కామాయేశ్వ హృదిశేతా:
అధమర్త్యో అమృతోభవతి అత బ్రహ్మాసమ

ఆశపోతే అంతా పోతూండ్లయ్యా, కావాలి అనే కోరికలన్నీ వీడి నన్నే శరణు వేడు, ఇవన్నీ ఒకే గమ్యాన్ని నిర్దేశిస్తూ మనం చేయవలసిన దాన్ని కూడా చెపుతున్నాయి, మరొక సారి వ్రాస్తాను.

నమస్తే
పె.సుబ్బరామయ్య

మాష్టరుగారు ఎప్పుడూ ఆధ్యాత్మికంగా గానీ, లౌకికంగా గానీ మనకంటే గొప్పవారిని కాదు మనకంటే తక్కువ వారిని చూస్తుంటే బాబా మనకిచ్చిన దివ్య సంపదేదో అర్ధమవుతుంది అని చెప్పేవారు. గనుక మనమున్న పరిస్థితికి బాబాకు కృతజ్ఞతా పూర్వకంగా వారు చెప్పిన బాటన నడవాలి.

**-------------------------సద్గురు దేవా శరణం శరణం-------------------------**

(శ్రీ రామ శాస్త్రిగారికి)

సార్! ఇది మాష్టారుగారు నాకు వాసిన లెటరు నకలు. మనవారందరికి చదివి వినిపించ ప్రార్ధన. లక్ష్మక్క గారికి మీరు సహకరించి సత్సంగాలు  నిర్వహించేటట్లు చేయండి. ఇదే మనం చేసే నిష్కామ కర్మ, అది మనకు మరియు సత్సంగీయులకు చాలా ఉపయోగకారి. ఈ విశిష్టమైన జన్మకు సాఫల్యమిచ్చే కార్యక్రమము. మీ సహాయ సహకారము లేనిదే

ఆమెగారు ఏమీ చేయలేరు. ఇలా సహకరించినందులకు మీకు కూడా ఆ ఫలితములో భాగమొస్తుంది. ఎంతో మంచి ఔషధులనిచ్చే మొక్కలు ఎక్కడంటే అక్కడ లభ్యంకావు, కానీ నిష్ప్రయోజనం మొక్కలు చాలా సులభంగా లభిస్తాయి. లక్ష్మక్క గారు అలాంటి చక్కని ఔషధులనిచ్చే మొక్క వంటి వారు. వారికి మీ సహాయ సహకారాలు సదా లభ్యమవ్వాలని సాయిని ప్రార్థిస్తున్నాను.
లెటరు వ్రాయండి.

నమస్కారములతో
పె.సుబ్బరామయ్య,

-----------------------------సద్గురు దేవా శరణం శరణం-----------------------------



గొలగమూడి
20-10-1999


పూజ్యపాదులు లక్ష్మక్క గారికి పెసల సుబ్బరామయ్య నమస్కారములు. నా మనసులో ఉన్నది వ్రాస్తున్నాను. తప్పులు మన్నించమనవి.

శ్రీ సాయి, శ్రీ మాష్టారుగారు వేరు కాదు. అసలు వారు ఎక్కడ ఉన్నారు? అందుగలడిందులేడని సందేహము వలదు అన్నట్లు ఉన్నారు. అన్ని జీవుల హృదయాల్లో ఉన్నారు. మనకు తెలియకుండానే కొన్ని ఆలోచనలు జరిగిపోతాయి. కానీ ఆ ఆలోచనలు వారికి తెలియక పోవడం అసంభవం. వారు మన అంతరంగం నుండి నిరంతరం బోధిస్తున్నారు. ఆ బోధ విని ఆచరించడం నేర్పమని మనం వారిని హృదయపూర్వకంగా ప్రార్థించాలి. అంతేగాని ఇతరులనుండి సందేశాలు ఆశించడం నాకు ఇష్టం లేదు. ఎందుకంటే లోకం దృష్టిలో వారు గొప్పవారు కావచ్చు, కానీ మాష్టారి వరుపురాయికి నేటి గురువులు ఒక్కరు కూడా నిలువలేరు. ఇలాంటి గురువుల మాటలు సందేశాలుగా భావించడం తగునా అని నా ఆలోచన. ప్రతి విషయానికి (1) శాస్త్రవాక్యం (2) గురోర్వాక్యం (3) ఆత్మ నిశ్చయం. ఈ మూడు ఏకీభవించాలని పెద్దలు చెప్పారు. ఎప్పుడైన మొదటి రెండు ఒకదానితో ఒకటి ఏకీభవించకుంటే, ఆత్మనిశ్చయాన్నే ఖాయపర్చుకోమన్నారు.

సద్గురువులు మాటే పరిగణలోకి తీసుకోవాలి కానీ ఇతరుల మాట కాదు.

1.ఎవరి సన్నిధిలో మనసు శాంతించి కాలగతి తెలియదో అది సద్గురు సన్నిధి.





2.మనం చెప్పకుండానే వారి సన్నిధిలో జరిగేందుకు వీలులేని వాటిని కోరినట్లయితే (మనసులో), ఆ కోరిక మనం చెప్పుకున్న కాలంలో తీర్చిన వారు సద్గురువులు.
3.సద్గురువులెవ్వరూ రోగాలకు కారణాలు చెప్పరు, రోగాలు తగ్గిస్తారు.
4.సద్గురువుల దృష్టిలో ధనమునకు ధాన్యపు గింజ కున్నంత విలువ కూడా ఉండదు.
5.గురువును ప్రశంసించని వాడు నిషిద్ధ గురువు.
6.నియమాలు అక్కరలేదని, సినిమాలు చూడవచ్చని చెప్పేవారు శ్రీ ఆచార్య భరద్వాజ గారి కంటే ఎంతో గొప్పగా తెలిసిన వారని తలచాలి.
7.సర్వవ్యాపకత్వము, సర్వజ్ఞత్వము, సర్వసమర్ధత్వం, ఆత్మ జ్ఞానము లేని వారు కూడా సద్గురువులుగా చెప్పబడడం కలియుగ ధర్మం.

పై పరిధిలో మనం పయనించేటట్లు చేయమని శ్రీ మాష్టారిని ప్రార్థిద్దాం. హాత్ దరూన్ చలాల్ చేసేటట్లు దయచూడమని కన్నీటితో ప్రార్థిద్దాం.

నమస్కారములతో
పెసల సుబ్బరామయ్య.


-----------------------------సద్గురు దేవా శరణం శరణం-----------------------------


గొలగమూడి

పూజ్యులైన లక్ష్మిగారికి గారికి పె. సుబ్బరామయ్య నమస్కారములు. మీరు పెద్ద పెద్ద మాటలతో నన్ను సంబోధించడం మానమని ప్రార్ధిస్తున్నాను. సాయి స్వరూపులని ఒంగోలు వారు శ్రీ బషీర్ బాబాగారిని సంబోధించారు. ఆ రోజే శ్రీ బషీర్ బాబా గారి ఎదుట వారిని మనం అట్లా సంబోధించడం తప్పని శ్రీ మాష్టారు గారు చెప్పారు. ఇక 3 గం||లకు పైగా సత్సంగం వలే కాలక్షేపం జరిగింది. శ్రీ బషీర్ బాబా గారు కుర్చీలో కూర్చునుంటే మాష్టారు గారు నేలపై పరచిన చిరిగిపోయిన టార్పాలిన్ పై ఆశీనులై తన వాదన సాగించారు. ఆ వాదన విన్న విజ్ఞులకు, గట్టి సాధకులకు వీనులవిందైన పండుగైంది. బషీర్ బాబా వెళ్ళేటప్పుడు శ్రీ మాష్టారు కనీసం నమస్కారము కూడా చేయలేదు. అక్కడున్న శ్రోతలలో వారిని కూడా ఒక శ్రోతగా మాత్రమే భావించారు. ఆ సభలో మీరున్నారా? ఉంటే గుర్తు తెచ్చుకోండి. లేకుంటే కావాలంటే మరొక లెటరు వ్రాస్తాను.


మీ లెటరులో గురుభక్తి కలిగి ఉండాలని, శిష్య ధర్మాలను వివరించమని అడిగారని తలంచుచున్నాను. గురువు ఎడల భక్తి కలిగి ఉండడము గురుభక్తి. గురువు అంటే


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాష్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ పూండిస్వామి

పిల్లల చేత సిగరెట్లు తెప్పించుకొని వారిముందే సిగరెట్లు తాగేవారు గురువులని భావించడం పొరపాటు. ఇలాంటివే మరెన్నో చేస్తున్నారు ఈనాటి జీతాల గురువులు. అయితే శ్రీ మాష్టారు కూడా మా చేత సిగరెట్లు తెప్పించుకొని మా ముందే తాగేవారు కదా ! శ్రీ మాష్టారు ఆచరించి చూపిన దానిలో కోటివంతు కాదుకదా ఇంకా తక్కువ భాగమైనా ఆచరించని వారిని గురువులని తలచకూడదు. గురువంటే విశ్వచైతన్యమే తానన్న అనుభవజ్ఞానం గల్గిన మహనీయుడు. మన శరీరం పై ఎక్కడ చీమ పారాడినా మనకు తెలుస్తుంది. అట్లాగే ఈ విశ్వంలో ఎక్కడేమి జరుగుతున్నా వారికి తెలుస్తుంది. అట్లాగే జరిగి పోయినది, ఇక జరగబోయేది తెలుస్తుంది. మన శరీరం మీది చీమను మనం వదిలించుకోవాలంటే చేతులతో అనేక ప్రయత్నాలు చేయాలి. విశ్వంలో ఎక్కడేమైనా వారి సంకల్పంతో చేయగలవారే నిజమైన గురువు. గురువులు అజ్ఞానం పోగొడతారట. ఎవరికి పోగొడతారు? నాలాగ తిని నిద్రపోయేవాళ్ళకా? తగిన విధంగా కృషిచేసి వారి కృపను పొందిన వారికి అజ్ఞానం పోగొడుతారు. అంతేగానీ అందరికీ కాదు.

రెండవ పదం - భక్తి. భక్తి అంటే ఏమిటో భగవద్గీతలో ఒక అధ్యాయమంతా అదే పేరుతో చెప్పబడింది. “అద్వేష్టా సర్వభూతానీ” - నేటి కలికాల వేషాలే గాక ఈ గుణాలు కూడా అలవర్చుకోవాలట. శ్రీ స్వామి వారు, శ్రీ సాయి, శ్రీ మాష్టారు ఈ వేషాలు వేసుకోలేదు. సంపూర్ణమైన భక్తి యోగం అంతా వారి ఆచరణలో తొంగి చూచింది. మనం ఆ భక్తి యోగాన్ని ఆచరిస్తేనే ఆ పదమునకు కొంతైనా న్యాయం చేకూర్చగలుగుతాము. ఈ ఆచరణలో నీవు బికారివి కావద్దు. నీ భావన ముఖ్యం అన్నారు శ్రీ మాష్టారు. గనుక ఎవ్వరూ భయపడనక్కరలేదు.

గనుక నిజమైన గురుతత్వమంటే భగవంతుడేనన్నమాట. ఈ భగవంతుని గూర్చి నిరంతర చింతన చేస్తూ మనసులోనికి చెత్తను చేరనీయకుండా జాగ్రత్త వహిస్తే ఆ విశ్వగురుడు మన మనసులో ఇంతకు మునుపే పేరుకొని యున్న చెత్తను తగలపెట్టేస్తాడు. నిరంతరం పరుగులు పెట్టి ఎక్కడెక్కడ ఉండే చెత్తనంతా పోగేసుకొని తనకు చుట్టుకోకుండా మనసు పరిశుభ్రంగా ఉంచుకొనేందుకు అనంతకోటి మార్గాలలో కొన్ని నమకము, చమకము, పురుషసూక్తము, శ్రీ సూక్తము, అన్ని సూక్తములు, మరికొన్ని పూజ, నిత్యము పారాయణ, నామస్మరణ, ధ్యానం. ఇవన్నీ ఏమి చెపుతున్నాయి? ఇవన్నీ అందుగలడిందు లేడని సందేహము వలదు అన్న ప్రహ్లాదుని వాక్యానికి ప్రతిరూపాలు. అష్టోత్తరమైనా, శతనామాలైనా ఆ విశ్వచైతన్యాన్ని వివరిస్తూ, వర్ణిస్తూ ఉంటాయి.

నిర్గుణం, నిష్కలం, నిత్యం, నిర్వికల్పం, నిరంజనం అనే ఆ విశ్వగురుని అర్థంతో భావన చేస్తూ మనసును నిర్బంధించకుండా కదిలించడమే. కదలికే లేకుంటే గట్టెక్కామన్నమాటే. బోటురాయి మీద అద్దంపెట్టి చూడడమంటే ఇదేనని శ్రీ మాష్టారు చెప్పేవారు. గనుక గురువంటే విశ్వచైతన్యమని భక్తి అంటే, భక్తియోగ ఆచరణని తెలుసుకొని క్రమంగా అభ్యాసం చేయడమే. అలాంటి అభ్యాసానికి సత్సంగం, సద్గ్రంథ పటన ఎంతో ముఖ్యము. సత్సంగంలో మాట్లాడడం బాబా మనకిచ్చిన పని. దాన్ని చక్కగా నిర్వర్తించి బాబా గారిని మెప్పించాలి. అప్పుడే మనం "మీరెక్కడుంటే అక్కడ సత్సంగం చేయండి, అదేనాకు లక్షలిచ్చినట్లు" అన్న శ్రీ మాష్టారి మాటను మనం ఆచరించినట్లవుతుంది. నాకు వ్రాసేపని ఇచ్చారు. మీకు చెప్పేపని ఇచ్చారు. వాటిని మనం సక్రమంగా చేయడమే మన డ్యూటీ. అదే గురు భక్తి, నాకు గర్వం వస్తుందేమో నేను ఆ పని చేయనులేబ్బా అనడం గురుభక్తి అవుతుందా, గర్వం మనలో చేరకుండా చూచుకోవాలి. అది ఎవరికి వారే చూచుకోవాలి. ఎదుటి వారు ఏమన్నా మనకు లెక్కలేదు.

మాష్టారు చాలా గర్విష్టి అన్నవారు లేకుండా పోలేదు, నాముందే అన్నారు. అసలు గర్వమంటే ఏమిటో ఆ అన్నవారికి తెలిసి చావదాయె! మనమేమి చేస్తాం. బషీర్ బాబా గారిని కుర్చీలో కూర్చో బెట్టి తాను చాపపై కూర్చున్నారే, అదే వారి ఆచరణలోని గర్వరాహిత్యం.

ఒంగోలులో గాలి శేషగిరిరావుగారు ఉపన్యసిస్తుంటే, మాష్టారిని బలవంతం మీద కుర్చీలో కూర్చోబెడితే కాదనక కూర్చున్నారు. కానీ తనకు సుఖంగా ఉందని అందరితో పాటు నేలపై కూర్చున్నారు, ఆ తర్వాత. శ్రీ గాలి శేషగిరిరావు గారు చాలా గొప్ప వక్త. వేలమందిని మంత్ర ముగ్ధులను చేసే వాగ్ధాటి. అలాంటి మహనీయుడు శ్రీ మాష్టారి పాదములకు నమస్కరించి మేము వాచస్పతులము మీరు అనుభవైకవేద్యులు అని వారి పుట్టినరోజు పండుగ సభలో శ్రీ మాష్టారి పాదములకు నమస్కరించారు.

ఇట్లాగే ఆహంకారమంటే ఏమిటో, నిరహంకారమంటే ఏమిటో వారి దగ్గర నేర్చుకోవాలి. అవసరమైనప్పుడు నిర్భయంగా తగిన సమాధానం చెప్పాలి గానీ అవతలివారు అహంకారము అనుకొంటారని మాట్లాడకుండా ఉండకూడదు. ఒక అధికారితో "నేను చక్కగా నా డ్యూటీ చేస్తున్నానో లేదో నిర్ణయించే అధికారం బాబాకొక్కరికే ఉంది", అన్నమాట వారి నోటిగుండా వచ్చినప్పుడు - ఈయన చాలా గర్విష్టి అని ఆ ఆఫీసరు అనుకుంటే నష్టమేమైంది. అలా అనరనుకో (శ్రీ మాష్టారు అన్నమాట) అప్పుడు మాష్టారు

ఆ ఆఫీసరుకు భయపడినట్లే మరి. “అభయం సత్వ సంసుద్ది:” అన్న గీతావాక్యము ఆచరించినట్లు అవుతుందా? అభయం అంటే భయం లేకుండా ఉండుట గదా! గనుక గర్వం మనకు ఉందో లేదో బాబాకు తెలుసు. సత్సంగంలో ప్రతి విషయము వివరించుకోవడం చాలా అవసరం. ఎవరైనా దానిని సవరించే స్వేచ్ఛ మనం వారికిస్తుండాలి. వారు చెప్పే సద్భావాన్ని మనం తీసుకోగల్గాలి. మనం చెప్పే దానిలో సరైన భావం రాకుంటే సత్సంగంలోని అలాంటి వారి చర్యకు మనం అభినందించాలి. అది గర్వం లేకుండడమంటే అని నా భావం, మీరేమంటారు?

దయచేసి నన్ను సాయిస్వరూపులని సంబోధించ వద్దని ప్రార్ధన.

మనందరిని సాయి అనుగ్రహించాలని ప్రార్ధన.

నమస్కారములతో
పె.సుబ్బరామయ్య



---------------------------సద్గురు దేవా శరణం శరణం---------------------------


గొలగమూడి
01-10-1998

పూజ్యులైన లక్ష్మక్క గారికి నమస్కారములు.

అమ్మా! నాభార్య ఆనందమాయిగారి చరిత్ర పారాయణ చేస్తూంటే, ఆ పుస్తకము కంటబడి చదవను మొదలు పెట్టాను. మొదట మాష్టారి అనుభవాలు చదువుతున్నాను. అఖండానందసరస్వతి గారి బోధ సంభాషణ నన్నెంతో ఆకట్టుకున్నాయి. గనుక మీకు లెటరు వ్రాస్తున్నాను.

మీ సత్ సంఘమునకు శ్రీ స్వామి వారి ఆశీస్సులు. కాశీలో నివసించే మనుషులే గాక, పశు పక్ష్యాదులు కూడా ఎంతో పుణ్యము చేసుకున్నవి. అక్కడ ఆవులకు తమలపాకులు, కూరగాయలు, అవిశాకు కొని భక్తులు తినపెడుతుంటారు. ఆ ఆవులు తృప్తిగా తిని గంగానదిలో కమ్మగా పడుకుంటాయి. మరలా తిరిగి ఆకలైతే భూమి మీద అడుగుపెడతాయి. వెంటనే ఆహారం భక్తులు పెడుతుంటారు. మరి మన పశువులకు తినే మేత చాలినంత దొరకదు. వేసవిలో నీరు కూడా అంతే. ఇతరుల నీరు తాగితే


శ్రీ షిర్డీ సాయిబాబా

శ్రీ భరద్వాజ మాస్టర్

శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి

శ్రీ ధగ్గాస్వామి


చితకబాదుతుంటారు. కాశీలో భిక్షగాళ్ళకు కూడా ఇదే మర్యాద జరుగుతుంది. వాళ్ళున్న చోటుకే అన్నం వస్తుంది. వారి ఆకలి తీరాక డబ్బిస్తే తీసుకుంటారు గానీ అన్నంగానీ, నెయ్యి వడిసిపొయ్యే పొంగలి పెడుతున్నా తమ తలకింద ఉండే గిన్నె పట్టరు. అంత సంతృప్తిగా జీవించే భాగ్యం వారిది. మరుపూటకు ఎలా అనే చింత లేదు. మరి పూటకు ఎందరో భక్తులు అన్నపు అండాలతో వారి సన్నిధికే వచ్చి వడ్డిస్తారు. వాళ్ళు వరసలలో కూర్చోవడమే వారి పని. అది ఎంతటి మహా భాగ్యమో చూడండి.
ఆలాంటి మహా పవిత్రమైన గ్రామమే మీ దమ్మపేట, మా గొలగమూడి. నిత్యం సత్సంగం చేసే భాగ్యం మీకు మీ గ్రామస్తులకు మాత్రమే కలిగింది. మిగిలిన అనేక చోట్ల నిత్య సత్సంగాలు లేవు. వారమునకు ఒకసారి సాయిని ఆరాధించి సంతృప్తి చెందుతున్నారు. స్వామి పటానికి నివేదన చేసి సంతృప్తి పడుచున్నారు. కానీ మీ గ్రామస్తులకు నిత్యం వీనులవిందుగా కమ్మని సత్సంగం ప్రతిపాదించిన సాయి మాష్టారుకు ఎన్ని నమస్కారాలు చేసినా ఋణగ్రస్తులమే అవుతాము. ఆ గ్రామస్తుల పుణ్యం అలా వుంది (కాశీలో జీవుల వలె).

ఈ గొలగమూడిలో ఇలాంటి భాగ్యం కలుగలేదు. సత్సంగం జరుగుతుంటే శ్రీ స్వామివారు ఎందుకో జరుగని పరిస్థితులు సృష్టించారు. పూజ్యశ్రీ మాష్టారు గారికి చెబితే శ్రీ స్వామి వారి లీలలు చిన్న చిన్న పుస్తకాలుగా విడుదల చెయ్యి ఆ పుస్తకమున్న చోట నీవు ఉండి సత్సంగం చేసినట్లవుతుంది అని ప్రస్తుతం 1.50, 1.00 రు|| పుస్తకాలు విడుదల చేయించారు. నిత్య సత్సంగం ఉంటే ఈ పుస్తకాలు వచ్చి ఉండవేమో!


కానీ నిత్యం ఒక నిర్ణీత సమయంలో సత్సంగం లేదనే కొరత మాత్రం నాకుంది. వచ్చిన visitors తో ఎంతసేపు సత్సంగం చేసినా నిర్దుష్టమైన కాలంలో చేయడం కుదరదు. ఒకరోజు visitiors ఉంటారు. ఒకరోజు ఉండరు. కనుక ఇప్పుడు కట్టే సాయిమాస్టార్ నిలయం పూర్తయితే నిత్యం పిల్లలతో నైనా సత్సంగం చేయాలని నా కోరిక. అది తీర్చేందుకే శ్రీ మాష్టారుగారు ఈ భవనం నిర్మిస్తున్నారేమో. నా హృదయగత పవిత్ర కోరికలన్నీ ఈ విధంగా తీర్చే పరమప్రేమ మూర్తులయిన మాష్టరుగారికి నేనేమిచ్చి ఋణవిముక్తుడను కాగలను.
మీకు సాయినాధుడు అనుగ్రహించిన సత్సంగమును చక్కగా నిర్వహిస్తూ సత్సంగీయులందరికీ నిత్యం వీనులకు విందు చేస్తూ వారి సంస్కారములపై సుత్తి దెబ్బలు విడవక కొడుతుంటే కొందరు మారుతారు. మరికొందరు కొంత మారుతారు. కొందరు తమ లోపాలను గుర్తించగలుగుతారు. కొందరు గుర్తించడమే కాక వాటిని తొలగించుకొనే ప్రయత్నం చేస్తారు. ప్రయత్నం చేయడమనే సంస్కారం ఈ జన్మకు


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

వారికేర్పడింది. ఆ సంస్కారం వారి తోటి మరు జన్మకు పోతుంది. మరలా అక్కడ నుండి మొదలౌతుంది సాధన. మనం మాత్రం సాయి చేతిలోని పనిముట్లుగా వారి అవతార కార్యానికి సహకరించిన వారమౌతాము. ఇందుకు సందేహము లేదు. అలా కాకుంటే ఎంతో ఆర్థిక ఇబ్బందులలో ఉన్న శ్రీ మాష్టారు మీరెక్కడుంటే అక్కడ సత్సంగం చేయండి అదే నాకు లక్షలిచ్చినట్లు అని చెప్పరు. గనుక సాయి, మాష్టరుగారి అవతారకార్యంలో మనం పనిముట్లుగా ఉపయోగపడడమెంతటి మహత్తర కార్యమో చూడండి. వారు మనకిచ్చిన పనిని వారికి సంతృప్తికరంగా నిర్వహించి మన ధర్మాన్ని ఆచరించిన తృప్తి పొందుతామన్న సంతృప్తి నాకుంది.

ఈ గ్రంథ రచన ద్వారా గాని, సత్సంగాల వలన గాని నాలో గర్వం, అహంకారం తలెత్తుతుందని ఈ పని మాని వేయడం అదొక రకం గర్వమట. అహంకారం లేకుండా చూచుకోవాలి గాని అహంకారమొస్తుందని మానివేయడం కూడా అహంకారమేనట. అందరూ పెద్ద భక్తుడని అనుకుంటారని ముఖాన ఉండే సాయి విభూతి తుడిపేసుకున్నాడట, ఒక కాలేజి విద్యార్థి. "ఓరి నీ తెలివితెల్లారా, వాళ్ళు అనుకుంటే నీకేమిటిరా? నేను పెద్ద భక్తుడను అనే అహంకారయుత భావం నీలో కల్గకుండా ఉండాలి. అంతేగాని సాయినాధుని విభూది తుడిపేసుకుంటే నీ అహంకారం పోతుందా?" అన్నారు మాష్టారు. అలాగే నాకు అహంకారమొస్తుందని మాష్టారు కోరిన పుస్తక రచనా వ్యాసంగం మానటం మంచిది కాదని ఎన్నో కష్టాలను ఎదుర్కొని సాగిస్తున్నాను. నా రచనలు కొందరికి బాధకలిగించి నన్ను మక్కెలు విరగకొడతామని, మరికొందరు పుస్తకాలమ్ముకునే పని బజారులో కదా స్వామి దగ్గర పనికిరాదని శివమెత్తి మాట్లాడారు. ఇక్కడ వ్రాయలేని అకృత్యాలు చేశారు. నాకు మాష్టరిగారి మాటే వేదవాక్కు. కాలగతిలో పై మహనీయులందరూ శ్రీ స్వామి వారి సన్నిధికి రావడం మానుకున్నారు. నేను మాత్రం నాపని మానలేదు.

**"మన ధర్మం మనమాచరించాలి"**
**"మరి కొందరిని మలుచుకొంటూ పోవాలి"**

అని అఖండానందసరస్వతి గారు ఆనందమాయి చరిత్రలో అంటారు. పూలమొక్కలు, కూరగాయల వలె పెంచి పోషించాలి. మనమే మన చుట్టుపక్కల సంఘాన్ని మలచాలి అంటారు శ్రీ మాష్టారు. మనకు సత్సంగం స్వతహాగా రాదట. మనమే విత్తనం వేసి మొలిపించి, కలుపు తీసి, ఎరువువేసి, నీరు పోసి పెంచాలట. అదే సాయి చేసినది, చేస్తున్నది అని మాష్టారు చెప్పేవారు. మీరెంతో ధన్యులు, పుణ్యం చేసుకున్నవారు కనుక

మీకు నిత్యం సత్సంగం లభించింది. నేను కూడా కొద్ది రోజులలో ఆ భాగ్యానికి చేరువవుతున్నాను. బిల్డింగ్ పూర్తి కాగానే మొదలు పెట్టాలని నా కోరిక. మరి మాష్టారుగారు ఏమి నిర్ణయించారో!.

మీరు మరలా ఆనందమాయి చరిత్రలో 2వ సగం - మాష్టారి అనుభవాలులో (అమ్మతో) అఖండానంద స్వామి వారి బోధలు - మాటలు చదవండి నాకు మాత్రం చాలా బాగా నచ్చాయి. తిరిగి తిరిగి చదువతగినవిగా ఉందా Chapter. విజయదశమి పండుగ రోజు మీతో ఈ విధంగా సత్సంగం చేసే భాగ్యం కల్గించిన శ్రీ మాష్టారికి అనంతకోటి ప్రణామాలు. లెటర్ వ్రాయండి

నమస్కారములతో
మీ పె.సుబ్బరామయ్య.

# కష్టాలు-అవగాహన

గొలగమూడి
31-01-1995

పూజ్య శ్రీ G. రామశాస్త్రిగారికి పెసల సుబ్బరామయ్య నమస్కారములు. లక్ష్మక్క గారు ఉదయం 6 గం|| వెళ్ళారు. తర్వాత 11 గం||కు నాకు మీ లెటరు అందినది. నేను వారితో ఏమీ మాట్లాడలేదు. వారు వచ్చేసరికి నేను పూర్తిగా అనారోగ్యంలో ఉన్నాను. చలిగాలి తగలకూడదు. ఎవ్వరితోటీ మాట్లాడేటట్టులేను. వారు శ్రీ స్వామి వారి మందిరంలోనే పూర్తికాలం గడిపి మా ఇంటి పక్క గల రూములో విశ్రాంతి తీసుకోనేవారు. నాగేశ్వరరావు family and లక్ష్మక్క గారు 3 నిద్రలు కాగానే దమ్మపేట వచ్చేశారు. నేను వాళ్ళతో మాట్లాడే అవకాశం లేదు, పోగా మీ లెటరు చూచేంత వరకు వారు ఆహార నియమం అలా ఎందుకు పాటిస్తున్నారో కూడా నాకు తెలియదు. (వారు) రెండు పూటలా భోం చేస్తున్నారు, ఉదయం టిఫిన్, కాఫీలు మానేశారు (అన్నారు). మీరేమీ బెంగపడవద్దు. మీరు opposite యజ్ఞం మానసికంగా చేస్తూ శ్రీ సాయికి మొరపెట్టండి. "**ఆమెకు ఏది మంచిదో అది ఆమె చేత చేయించండి, ఆమె తన సొంత నిర్ణయాలు ఆచరించే మార్గాన్ని మాన్పించండి**" అని మీరు నిత్యం పార్థన, రోజూ 11 ప్రదక్షిణలు ఇంట్లోనైనా పటం కుర్చీలో పెట్టి చేస్తుండండి. మానవమాత్రులు చేయజాలని మార్పు శ్రీ సాయీశుడు

చేస్తారు. ఆయన అవతార కార్యం అదే గదా! మందిరంలో చేయగలిగితే ఇంకా మంచిదే.


నేను కఠోర సాధన చేస్తున్నానని మీరు అపోహపడ్డారు. ఉప్పు, పులుపు, కారం, చమురు లేకుండా తినుచున్నానంటే భక్తి వలన కాదు. జబ్బు తిరగ బెడుతుందని భయం వలన తింటున్నాను. అట్లని తగ్గించే ప్రసక్తి లేదు. రాత్రి, 2.30 గం|| లకు మందిరంకు పోయి 4.45 కు ఇంటికి వస్తాను. వస్తూనే 6 ఇడ్లీలు ఉప్పులేకుండా (బజారు ఇడ్లీలయితే 10 కి సమానం), కావలసినంత 50 గా పైన చక్కెర అద్దుకుని తినేస్తాను. మంచం ఎక్కి 5.30 నుండి ఉదయం 8.30 వరకు కమ్మగా నిద్ర పోతాను. ఎవ్వరూ లేపకుండా గడియవేసి మావాళ్ళ కాపలా ఉంటుంది. మధ్యాహ్నం 12 గం||లకు అన్నం తింటాను. ఉప్పు, పులుపు, నూనే, కారం లేదనే గానీ quantity తగ్గనే తగ్గదు. అన్నం మెత్తగా 1 కి 3 నీళ్ళు పోసి pressure cooker లో ఉడికిస్తాము. దాన్ని స్టీలు హస్తంతో మెత్తగా చేస్తాను. మజ్జిగ వేసి కలిపి అందులోనే ఉడికించిన దబ్బలు దొండకాయ, అరటికాయ, దోసకాయ, ఆకు కూరలు, వగైరాలతో మొత్తం మెతుకు పోనీకుండా తినేస్తాను.
మరల రాత్రి 7.30 గం||లకు ఉప్పులేని ఇడ్లీ గానీ, గోధుమ రవ్వ చక్కెర వేసి ఉక్కిరిగానీ, గోధుమపిండి దోశలు నాలుగు గాని తింటాను (చక్కెరతో). ఇక నేను కఠోరంగా ఏమీ సాధన చేస్తున్నాను. ఆహారం తగ్గనే తగ్గదు. ఉదయం 10 గం||లకు ఒక్కొక్కరోజు కాఫీ కూడా తాగుతాను. మధ్యలో సగ్గుబియ్యం వేయించినవి తింటూ ఉంటాను. స్వామి వారి ఆజ్ఞకు భిన్నంగా వేయించిన చెట్నీ సెనగపప్పు తింటూ రోగం తెచ్చుకుంటూ మందులు మింగుతూ బతుకు ఈడుస్తున్నాను.


లోకానికి కఠోర మనిపించునేమో గానీ నేను సాధన చేయడం లేదు. సందు చిక్కితే స్వామి వారి చేతిలో దొరికి పోయాను. అయితే నా బలం క్షీణించింది. ఇంతకు ముందు 5 గురు చేసే పని, అలుపు లేకుండా చేసే నేను, ప్రస్తుతం ఒక్క మనిషి పని కూడా చేయలేను, కానీ 90% వ్యాధి లేదు గనుక అదే సంతోషం.

మీరు విశ్వాసంతో బాబాకు ప్రార్ధన, ప్రదక్షిణ చేస్తుండండి. సర్వం వారు సమకూర్చుతారు. మీరు వారినేమీ disturb చేయవద్దు. సాయియే సర్వం చక్కబెట్టగల సమర్ధులు.


నమస్కారములతో
పెసల సుబ్బరామయ్య


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి



గొలగమూడి
28-05-1999

పూజ్య గురుబందువు శ్రీమతి భవాని గారికి పె.సుబ్బరామయ్య నమస్కారములు. కర్మ క్రతువులు కార్డు అందింది. కానీ వారెవరైనది దమ్మపేట రాజుకు వ్రాసి కనుక్కున్న దాకా తెలియదు, మీరు చాలా దు:ఖములో ఉన్నట్లు మద్దుల ప్రసాద్ గారు వ్రాసారు.

అది మంచిదా అమ్మా! మనం శాశ్వతంగా భూమిమీద ఉంటామా? ఎప్పుడు పిలుపు వస్తే అప్పుడు తప్పకపోవాలి. అంతవరకే ఈ బంధాలు, మమకారాలు. జన్మ, జన్మలకు మనతో ఉండే వారు శ్రీ సాయి ఒక్కరే. **మనం దు:ఖిస్తే ఆయన దూర మౌతారు. "అంతా మన మంచికే " అనేది మన మాటగా ఉండాలి.**

మీ నాన్నగారి తర్వాత ఒక వారానికి మా అన్నగారు పరమపదించారు. అంటే యుగంధర్ నాన్నగారు అన్నమాట. లోకమంత నన్ను బాగా తిట్టినారేమో నాకు తెలియదు. నాకు మాత్రం ఒక్క కన్నీటి బొట్టురాలేదు. మరొక్కసారి తీవ్రంగా గుర్తుకు వచ్చింది. "ఎంతో తపనతో సంపాదించిన లక్షలధనం 7 బండ్ల కట్టెలకు మాత్రం ఉపయోగపడింది" అని బాబా “పిడకలేరుకోడానికా" అన్న మాట నిరూపణౌతుందని తెలిసింది.

**మనసులో ఏ బాధా లేకుండా భగవంతుడు ఎలా ఆడిస్తే అలా ఆడడంలో ఎంతో గొప్ప సంతోషం ఉంది. దాన్ని పొందే తపనే సాధన.**

అందరికీ ఆపద్బాంధవుడు మాష్టారు ఉన్నారు! (మాష్టారి ధర్మపత్ని) ఆ తల్లి ఏమని విలపించాలి. చిండబ్బులేదు, ఉండను ఇల్లు లేదు. తాను నడవలేదు. చిన్న పసికూనలు. ఆమె అండ, ఆపు అంతా సాయినాధుడే. అందుకే ఈ నాటికీ ఒక్క రవ్వంతైనా కన్ను జీరబోదు వారికి.

మీరు బాధపడితే చిన్న పిల్లలు, వారు కూడా మీ కంటే ఎక్కువ బాధ పడతారు కదా! మీ తల్లిగారి సంగతి చెప్పనక్కర లేదు. మనం బాధపడితే మన తండ్రిగారైన సాయికి అమిత బాధ కలుగుతుంది. మన బిడ్డలకు బాధ కలిగితే మనకు బాధ కలుగుతుంది కదా! మరి

సాయినాధుడు ఎంత బాధపడతారో ఊహించండి. త్వరగా బాకీలు తీరిపోతున్నందుకు సంతోషించండి.
ఈ మధ్య శ్రీ స్వామివారు కనీ వినీ ఎరుగని దివ్యలీల చూపారు. ఒక తల్లి బెంగుళూరులో 20 వేల రూపాయలు చేసే రవ్వల కమ్మలు, మాటీలు పోగొట్టుకొని తిరిగి తిరుపతి కొచ్చి కనుక్కొని, శ్రీ స్వామి వారికి 7 పారాయణలు చేస్తాను, కమ్మలు దొరికేటట్లు చేయమని ప్రార్ధించింది. బెంగుళూరులోని తన కోడలుకు phone వచ్చింది, ఆ తరువాత 6 రోజులకు పాత పుస్తకాల పెట్టెలో గూడూరులో ఆ కమ్మలు, మాటీలు ఉన్నాయి అని. అవి అక్కడకు ఎలా వచ్చాయి? మీకు పురందరదాసు కథ తెలుసా? ఇదే విధంగా జరిగింది. పురందరదాసు కథ మరొక సారి వ్రాస్తాను.

ఇంతటి స్వామి వారు మన అండనుండగా మనం బాధపడడం మంచిది కాదు. అంతా మన మంచికే అనేది బాగా గుర్తుపెట్టుకోండి. మీరు ఒక వారం గొలగమూడిలో ఉండి విశ్రాంతి తీసుకోండి. అంతా సర్దుకొంటుంది. అమ్మ ఆరోగ్యం ఎలా ఉంది? పిల్లలు ఎలా ఉన్నారు? లెటరు వ్రాయండి. సుధాకర్ రాజుగారు వారి కాన్వెంట్ ఎలా ఉంది?

శ్రీ స్వామి వారి ఆశీస్సులతో
పె.సుబ్బరామయ్య.

మీరు "సాయి సన్నిధి" అనే పుస్తకంలో రేగే చరిత్ర మరియు జనార్ధన్ గల్వంకర్ చరిత్ర నిదానంగా ఒక్కొక్క వాక్యం వంటబట్టేటట్లు చదవండి. తప్పక చదవాలి. చదివినాక నాకు లెటరు వ్రాయండి.

------------------------------సద్గురు దేవా శరణం శరణం------------------------------

గొలగమూడి
30-04-1997

పూజ్య గురుబంధు శ్రీమతి భవానీ గారికి శ్రీ స్వామి వారి ఆశీస్సులు సదా కలుగవలెనని ప్రార్ధిస్తూ పెసల సుబ్బరామయ్య వాయడం.


మీరు నన్ను దైవాంశసంభూతులని వాయడం తగదు. అర్హతలేని దానిని నెత్తిన పెట్టుకొంటే అణగిపోవడం తప్ప మరేమీ ప్రయోజనం లేదు. మీకు జాబు వ్రాయాలని ఈ కాగితం తీసుకున్నాను. ఎంత చిత్రమో ! ఈ కాగితం వెనుక ఉన్నవారి అనుభవం చూడండి. ఒకామెకు శ్రీ స్వామి వారంటే తెలియదు, కాని నిన్ను నమ్ముతాను నా


ఆరోగ్యం చేకూరితే అని షరతు పెట్టింది. ఆ పరమ కారుణ్యమూర్తి ఆమె కోరిక తీర్చి నమ్మిక కుదుర్చినారు. అయితే ఆమె ఆ భక్తిని చివరి శ్వాస వరకూ ఉంచుకొని, కాపాడుకునే బాధ్యత ఆమెపై ఉంది. ఆమె అలా చేయకుంటే కష్టాలు తప్పవు. 2వ అతను అన్ని విధాల బాగా విసిగి పోయి బాగైతే టెంకాయ కొడుతాను, చనిపోతే ఇక్కడే పూడ్చేసి పోతాను, ఈలోగా ఈ గ్రామం వదలి పోను అన్నాడు. 3వ నాటికే నయం అయింది. **చివరి శ్వాసవరకు విశ్వాసాన్ని నిలుపుకొనే భాధ్యత మనపై ఉంది.** ఇలాంటి పేపర్ మీకు జాబ్ వ్రాయడానికి రావడమే చిత్రము. జాబు వాసే ముందు ఆ ప్రింటు చూచి మీ విశ్వాసాన్ని బలపరచుకొండి. కష్టాలకు క్రుంగక, సుఖాలకు పొంగక ఉండడమే నిజమైన భక్తి. 1979లో మాష్టారుగారు కొన్ని విషయాలు చెప్పారు. అవి ఒక పెండ్లి పత్రికలో వ్రాసుకొన్నాను. అందులో అంటారు, ఇప్పటి మన పరిస్థితులు, బంధువులు, స్నేహితులు, ఆశ్రితులు, వీరి ద్వారా మనకు కలిగే అనుభవాలు అన్నీ పూర్వం మనకు వారికి గల ఋణానుబంధామునుసరించి కలిగేవే. బ్యాంకులో డబ్బు తీసి అప్పులవారికి కడుతూ బాధపడడమెందుకు. ఆయా ఋణానుబంధాలు తీరిపోగానే మనుషుల మనస్సులు మారి మన ఎదుటివారి ప్రవర్తనలో మార్పు చూపిస్తారు అని సెలవిచ్చారు. ఇందుకు వారే ఉదాహరణగా నిలిచారు.

తన్ను అమ్మ, అక్క అని బూతులు తిట్టి కత్తి చూపిస్తూ షుమారొక నెలరోజులు నిర్దోషియైన తనను తిడుతుంటే కూడా వారు పై సూత్రాన్నే మనసులో నింపుకున్నారు. బాకీ చెల్లిపోతుంటే సంతోషించాలి కానీ ఆ ఎదుటి వ్యక్తి పై ద్వేషం వహించరాదు. అలా వహిస్తే తిరిగి మరు జన్మకు చెన్నబసప్ప, వీర బదప్పలలాగా తయారవుతామని అనుక్షణమూ నిర్లిప్తంగా ఉండేవారు. 6 నెలల తరువాత ఆ దూషించిన వాడు మనసు మారి మాష్టరుగారి పాదముల మీద పడి క్షమాపణ వేడుకోవాలంటే అక్కడున్నవారు అతనిని దగ్గరకు రానీయలేదు, కానీ ఆ కరుణామయుడు ఆ వ్యక్తిని దగ్గర కూర్చోబెట్టుకున్నాడు. అతడు మాష్టరుగారి పాదములపై పడి క్షమించమని వేడుకొని కంటికి కడివెడు కన్నీరు కారుస్తాడు. కానీ మాష్టరుగారు అంటారు "నీవు నన్ను ఏమీ చేశావని క్షమించమంటావు, అందరినీ క్షమించేది బాబా గదా. అదంతా మరచిపో " అని తలనిమిరాడు. గనుక మనం కూడా మన చెడ్డ అనుభవాలను, పూర్వ జన్మలో మన చెడ్డ కర్మే ఇప్పుడు వారికలాంటి బుద్దులు కలుగ చేసింది. వారిని మనం నిందించరాదు అనే విశ్వాసంతో ఉండి శ్రీ సాయీశుని కృపను పొందే యత్నము చేయాలి.


మందిరానికి మీవారు పోవద్దన్నాక మీరు హృదయ పూర్వకంగా పోకుండా ఉండండి. నాకు సత్సంగం ప్రసాదించమని సాయిని వేడుకోండి. ఇంట్లోనే సత్సంగం


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దగ్గాస్వామి

ప్రసాదిస్తారేమో మనకేమి తెలుసు. సాయి ఏది చేసినా మన మంచికే చేస్తారు అని హృదయపూర్వకంగా నమ్మండి. నిత్యం ఇంటిలో ఉతికినగుడ్డ కుర్చీలో పరచి సాయి పటంగానీ లేక ముగ్గురి పటాలు పెట్టి నిత్యం ఒకే టైంలో 108 కి తగ్గకుండా ప్రదక్షిణాలు చేయండి. ఇది అది అని కోరకుండా నాకు తృప్తి, శాంతి ప్రసాదించండి. మీరు ఎల్లప్పుడూ నాకు తోడుగా నిలవండి నాకీ జన్మకింకేమీ వద్దు అని పార్థిస్తుండండి. మనకేది మంచిదో అది మనకంటే వారికే చక్కగా తెలుసు. టైఫాయిడ్ బిడ్డ తల్లి పెరుగన్నం పెట్టలేదని తల్లిపై అలుగుతుంది. కానీ తల్లి పెడుతుందా? గీ పెట్టినా పెట్టదు. బార్లీ నీళ్లో, పళ్ళ రసమో ఇస్తుంది. సాయి కూడా మనకు అలాగే చేస్తారు. ఏది మంచిదో ఏ జీవికి ఎప్పుడు ఏమి చేయాలో వారికి తెలిసినంతగా మనకెలా తెలుస్తుంది. కృతజ్ఞతా పూర్వకమైన సంపూర్ణ శరణాగతి ఒక్కటే మనం చేయవలసిన పని. మాస్టారుగారి భార్య గారిని, తీసుకొని చూచుకోండి. ఆ మహాతల్లి పరిస్థితి ప్రపంచంలో ఎవ్వరికీ రాదు. ఇద్దరు చిన్న పసి పిల్లలు, ఆస్థిపాస్తులు లేవు. తాను నడిమంచం నుండి దిగలేదు. సర్వం మంచంలోనే జరుగాలి. మరి ఆమె సాయిని ఏమని ప్రార్థన చేయాలి. అట్టి విషమ పరిస్థితులలో మాస్టారుగారు చాటుకు పోయారు. ఆమె గారి ముఖంలో చింత, బాధ వెతికి చూచినా కనిపించవు, అన్నింటికీ సాయినాధుడే గతి. వారిష్టానుసారం జరగనియ్. సాయినాధా నీ ఎడల నాకు గాఢమైన భక్తి విశ్వాసాలు ప్రసాదించి, ఈ విశాల విశ్వమంతా మీ లీలారూపంగా దర్శించి పులకించే జ్ఞానాన్ని ప్రసాదించు అని మాత్రమే పార్థిస్తుంటారు. వారి పరిస్థితే మనకు ఆశయం, ధ్యేయం, ఉదాహరణగా ఉండాలి. మనలను అలా నడిపించమని హృదయపూర్వకంగా ప్రార్థించండి.

మీ భర్తగారి అభిమతానికి భిన్నంగా నడుచుకోవలసిన పరిస్థితి శ్రీ సాయి మీకు ఎప్పుడూ కలిగించకుండా ఉండాలని ప్రార్ధన చేస్తున్నాను. మనము ఇష్టము అయిష్టము అనే సంకెళ్ళలో బంధించబడినంత వరకే వారి ఇష్టానికి భిన్నంగా నడుచుకోవాలని తలుస్తాము, వారి పద్దతి తప్పని తలుస్తాము. వారి స్థానంలో మనముంటే అప్పుడు ఎలా ఉంటుందో యోచించండి. భర్త, అత్త, మరదులు మిగిలిన వారు బిడ్డలు అందరూ బాబా రూపాలే నన్న సత్యం మరువడమే మన ఇష్టా ఇష్టాలకు కారణం. అందరూ ఆయన రూపాలే అని హృదయ పూర్వకంగా విశ్వసిస్తే ఇక వారి ఇష్టమే మన ఇష్టమవుతుంది. మనలోనే ఉన్న సాయిని చూడలేక ఎక్కడో సత్సంగంలో ఏమో చూడాలను కోవడం పొరపాటు.

మీరు మందిరం గురించి ఇంటిలోనే పారాయణ చేయండి. సర్వ జనులకు శుభం జరిపించమని ప్రార్థించండి. సాయి తప్పక చేస్తారు. అసలు సాయి కంటే మనం కరుణామయులమా ? రామకృష్ణ పరమహంస అంటారు "ముందు నీవెవరో తెలుసుకో

ఆవతల దేశోద్ధారణ చేద్దువుగానీ" అని. **గనుక శాంతి, సుఖము ఎక్కడ ఉన్నాయి. ఇష్టము-అయిష్టము లేకుండా, లోకం ఏమనుకుంటుంది అను భావం రానీయకుండా జీవించడం నేర్చుకోవడంలోనే నిజమైన సుఖం, శాంతి ఉంది.** ఎవరి మనసూ గాయపరచకుండా జీవించడం నేర్చుకోవాలి.

Be a beggar in your own house అంటారు మా గురువుగారు. అంటే "నీ సొంత ఇంట్లో భిక్షగానిలా జీవించడం నేర్చుకో". నాకు సుఖం, శాంతి ఈ ఒక్క సూత్రం వల్లనే ఏర్పడ్డాయని ఘంటా పథంగా చెపుతాను. నా భార్య ఎన్నో విధాల తన అభిరుచుల ప్రకారం నేను నడవాలంటుంది. సరే అలాగే, ఈ రూపంలో నా దగ్గరున్న సాయిని నొప్పించడం తగదని నా జీవితాన్నే మార్చేసుకొన్నాను. నీవు రోజుకు ఇన్ని గంటలు నిద్రపోవాలి అని ఆంక్షలు పెడుతుంటే సరే, ముసుగుతన్ని కదలకుండా పడుకొని నామం చెప్పుకొని ఈ విధంగా సాయి నన్ను సాధన చేయమన్నాడని అలాగే చేస్తాను. నేనామె మాట పాటించానని ఆమెకు తృప్తి. జబ్బుల వాళ్ళను ఇంట్లోకి రానియ్యి వద్దంటుంది. ఈ మధ్య శరీరమంతా తెల్ల బొల్లి గల అతను వచ్చాడు. రానియ్యవద్దని చెప్పింది. సరే. ఆయనుకు మన పాత ఇంట్లో ఉన్న చిన్న రూము ఇచ్చేటట్లు ఏర్పాటు చేశాను. ఆమె పరిస్థితులో నేనుంటే నేను కూడా అలానే అనే వాణ్ణి కదా! మనం చెపితే ఆమెకు బోధపడదు. ఆమెతో పోట్లాడడం సాయికి అంగీకారం కాదు. ఆ రూపంలో ఉండేది ఆయనే కదా. తాజుద్దీన్ బాబా చెపుతారు. కాబాను తగలపెట్టినా పరవాలేదు, మద్యం సేవించినా పరవాలేదు. విగ్రహారాధన జరిగేచోట ఉన్నా పరవాలేదు. మనిషి హృదయం గాయపరచకు. భగవంతుని ఏడవ స్వర్గం మానవ హృదయంలో ఉంది అన్నాడు. గనుక ఆమెను నొప్పించేదే లేదు. ఇక మాకు వైరుధ్యమే లేదు. అట్లాగని ఆమె నన్ను దైవంగా భావించకుంటే ఆ ఖర్మ ఆమెకుంటుంది. నేను ఆమె హృదయాన్ని గాయపరచరాదు. గనుక శాంతి, సుఖం, హాయిగా జీవితం గడుస్తుంది. ఎన్నో విధాల నా అభిమతానికి భిన్నంగా నడుస్తుంది. **అన్నింటికీ ఒకటే మందు ఇష్టము అయిష్టము లేకుండా జీవించం. ఆశపోతే అంతా పోతుండ్లాయ్యు!** సత్సంగం చేస్తే శాంతి వస్తుంది, అనేది ఒక ఆశ. ఆ ఆశపోతేనే అంతా పోయేది. మందిరంలో పారాయణ చేస్తే అందరూ బాగుపడతారా ? అందరినీ బాగు పరిచేది ఆ సర్వేశ్వరుడు మాత్రమే కానీ మన పారాయణ కాదు. ఏ సాధనయినా మన ఉద్ధరణ కొరకే అనే భావన పోయి ఎదుటివారిని మన సాధన ద్వారా ఉద్ధరిస్తామని తలంచిన క్షణంలోనే మన పతనం ఆరంభ మయిందని గుర్తించమంటారు మాష్టరుగారు. మరి మాష్టరు గారు సత్సంగాలు చేయమన్నారు కదా అంటారు. సత్సంగం అంటే అందరికీ చెప్పమని మాత్రమే భావమా ? **మహనీయుల చరిత్ర పారాయణ మననం చేసుకోవడం కూడా సత్సంగమే**. గనుక

మనకు నీడ దొరికింది. ఆ నీడన వీలున్న సాధనలు చేసుకోవడమే మంచిది. అది మంచిది, ఇది మంచిది అనుకోవడం భ్రమ. ఇష్టా అయిష్టాలు లేకుండా జీవించడం. ఇతరులను గాయపరచకుండా మన ఋణానుబంధాన్ననుసరించి తారసిల్లిన శ్రీ సాయి రూపాలే ఇవి. వీరిని సంతృప్తి పరచాలి. అప్పుడే బాబా సంతోషిస్తారు అని ఆ విధంగా నడుచుకోవడమే సాధన. ఇంటిలో భిక్షగాని జీవితం సాగించు. ప్రపంచం ఏమను కొంటుంది అన్న దృష్టి తొలగించుకో అన్న మహనీయుల వాఖ్యాలనే మనం శరణు పొందాలి.

మాష్టరుగారు ఒక్కరోజన్నారు.  మానవులకు త్రికరణ శుద్ధి లోపించింది సుబ్బరామయ్య అని. ఆదెట్లా  సార్ ఆన్నాను. మాష్టరు గారు: త్రికరణాలు అంటే మనస్సు, చేతలు, నోరు. ఈ మూడు ఒకే విధంగా ఉండడం తికరణ శుద్ధి అంటారు. రోజుకు అయిదు మార్లు కూడా పూజ చేసేవారున్నారు. అందులో "త్వమేవ మాతాచ పితా త్వమేవ త్వమేవ బంధుశ్చ సఖా త్వమేవ త్వమేవ సర్వం మమదేవ దేవ" అనేది ఒక శ్లోకం. తల్లి, తండ్రి బంధువులు స్నేహితులు, ఆందరూ నీవే అని ఎన్ని మార్లు అయినా శ్లోకం చదువుతాము కానీ ఆలా నడుచుకుంటామా, నోటితో చెప్పేది ఒకటి చేతలతో చేసేది మరొకటి. ఎన్నాళ్ళుగా పూజలు చేసినా వీరికి సాయికృప కలుగుతుందా అని. గనుక అందరి రూపాలలో ఆయనే ఉన్నాడు అని భిక్షగానిలా ఆశలేకుండా జీవిస్తే సుఖము, శాంతికి కరువు ఉండదు. కనుక అలా నివసించే బుద్ధిని ప్రసాదించమని శ్రీ స్వామి వారిని ప్రార్దిద్దాము. దొరికిన ఆశ్రయాన్ని జాగరత్తతో వినియోగించుకుంటు ఇష్టం అయిష్టం లేకుండా అందరిలో బాబానే చూడాలి.

అందరినీ సాయి రూపాలుగా ఆదరిస్తుండండి. సాయి తప్పక కృప చూపుతారు.

శ్రీ స్వామి వారి ఆశీస్సులు సదా నీకుండాలని ప్రార్థిస్తూ

మీ
సుబ్బరామయ్య

**-------------------------------సద్గురు దేవా శరణం శరణం-------------------------------**

గొలగమూడి
29-12-1997

శ్రీమతి పసుమర్తి నాగమణి గారికి, భవానీ గారికి పెసల సుబ్బరామయ్య శ్రీ స్వామి వారి ఆశీస్సులు తెలియచేస్తూ వ్రాయడం. మీ లెటర్ చేరింది. కొన్ని అనివార్య కారణముల వలన వెంటనే లెటర్ వ్రాయలేక పోయాను.

1. మా ఆడవాళ్ళ తల్లి గారు ఈ మధ్య 18-12-1997 న గొలగమూడిలో స్వర్గస్తులైనది. ఆమెకు షుగరు వ్యాధి. 6 నెలల నుండి ఆస్పత్రి – చివరకు గొలగమూడిలో తనువు చాలించాలని పట్టుదలగా వచ్చింది. 1-12-1997 నుండి చివరి క్షణం వరకు ఇక్కడే ఉండినది.

2. ఒక మిత్రునకు కొన్ని పరిస్థితుల కారణంగా వారి డబ్బుతో నేనే దగ్గరుండి గొలగమూడిలో 3 అంకణముల రేకులిల్లు వేయించవలసి వచ్చింది.

పై కారణములుగా వెంటనే వ్రాయలేక పోయాను.

**మన మనస్సు బాగుండపోయేందుకు ఒకటే కారణము. అది బాగా వంట పడితే ఇక తిరుగులేని రామ బాణంగా మన మనస్సు నిరంతరము సాయిచెంత ఉంటుంది.** అదేమిటంటే - మాష్టరుగారు అంటారు **- "సాయి నిరంతరం మనవైపు చూస్తుంటే మన మెక్కడో ఆలోచిస్తూ పరధ్యానంలో ఉండడం అపచారం గదా?"**

ఈ కఠోరసత్యం వంటపడితే ఇక చీకు చింతలకు తావేలేదు. మాష్టరుగారు మరొక మాట అంటారు. "నీవు నిరంతరం మృత్యువుకు దగ్గరవుతున్నావని అప్పుడైనా గుర్తించావా?" అనేవారు. ఈ రెండు విషయాలు వంటబడితే ఇక ఆ పైన చింతకు తావే లేదు. మీ కుమారుని ఆక్సిడెంట్ అప్పుడు మీరు గాని, మీ కుమారుడు గాని, ఆ క్షణంలో సాయిని పిలవలేదు గదా? వారే మనను ఆదుకొన్నారు. అంటే వారు నిరంతరం మనవైపు చూస్తున్నారన్నమాట. మనమే ఆయన వైపు చూడకుండా వేరే అనవసరమైన ఆలోచనలలో ఉన్నామన్నామాట. మన ఆలోచనల వలన ఏమి వరుగుతుంది. కాలం వృధా అవడం తప్ప ఏమీ లేదు. మీ కుప్ప తగులపెట్టేటప్పుడు కూడా సాయి చూస్తూనే ఉన్నాడు. కానీ దాన్ని ఆపలేదు. అది మన మంచికే అలా జరుగనిచ్చారు. ఆ పని చేసిన వారిపై ద్వేషభావం వహించడం, కొందరిని అనుమానించడం అంతా కూడా సాయిని

మరచి మన ప్రయత్నంలో ఉండడమే అవుతుంది. అది మన మంచికే సాయి జరిపారు. అనేదొక్కటే మనకు శ్రేయోదాయకం. 25 సవర్ల బంగారం మా సొమ్ము మా మామగారింట్లో ఉంచితే దొంగొలెత్తుకుపోయారు. వారిది కూడా తీసుకు పోయారు. నాకేమీ అనిపించలా. సగం శని పోయింది. జీవితాంతం వాటిని మనమెక్కడ సంరక్షించగలము అనిపించింది. గనుక మీరు మనసు పాడుచేసుకోవద్దు. ఆ వడ్లు పోతే మనకేమైంది. మనమేమైనా పేదవారి మైనా మా? మృత్యువుకు దగ్గర కాకుండా పోయామా? మనసు పాడుచేసుకోకు. మన శ్వాసలు సాయి పరం చేసే పని మానివేస్తున్నాము. ఆయన నిరంతరం మనవైపు చూస్తున్నాడు అనే విషయం మరచిపోతున్నాము. ఆ ఎరుకతో జీవించ ప్రయత్నించాలి. అదే ఆనందానికి మార్గం. అన్య చింతలన్ని "చేతో గచ్ఛతి పీనతాం" అవుతాయి. **సాధనంతా మనో నాశనానికయితే ఇలాంటి భావాల వలన మనస్సు పెరుగుతుందట. ఇచ్చిన ఈ సదవకాశం సద్వినియోగం చేసుకుందాం. పిడకలేరుకొనే పనికి స్వస్తి చెబుదాం. సాయినాధుని అనంత కరుణా రసాన్ని మననం చేసుకుందాం. మృత్యువును దగ్గరవుతున్న విషయం అనుక్షణం గుర్తుంచుకుందాం.** సత్సంగీయులందరినీ అడిగినట్లు చెప్ప ప్రార్థన.

నమస్తే
పె.సుబ్బరామయ్య

# స్వామి - భరద్వాజ మాస్టర్ సందేశములు

గొలగమూడి
26-07-2000

పూజ్య గురుబంధువు లక్ష్మక్క గారికి పె. సుబ్బరామయ్య నమస్కారములు. నిన్న "నీ ఆలోచనలన్నీ నీ అహంకారమే" అన్నారు. ఈ రోజు మరొక మహామంత్రం బోధించారు. "నీవు మనుషుల్లోకి పోయి వచ్చావు, నీవు పోసే జావ (సేవ) వద్దుపో" అంటున్నారు.

మనుషుల్లోకి పోవడమంటే - ఎవరిని గురించి, ఏ ఆలోచన వచ్చినా (మంచిగానీ, చెడుగానీ) నేను మనుషుల్లోకి పోయినట్లే గదా.

నా సేవ శ్రీ స్వామి వారు అంగీకరించాలంటే నేను ఈ పాడు మనసును ఎంత జాగ్రత్తగా వళ్ళు దగ్గర పెట్టుకొని పరిశుభ్రంగా ఉంచుకోవాలో గదా అని భయమేస్తుంది. నా మనసును పరిశుద్ధంగా ఉండేటట్లు ఉంచుకునేటట్లు నాకు సహాయము చేయమని ఆ మహనీయుని పాదపద్మముల కడ కన్నీటితో పార్థిస్తున్నాను.

పూజ్యశ్రీ మాష్టారుగారు నీవు అనుక్షణము "మృత్యువుకు దగ్గరవుతున్నావు. మృత్యువు నిన్ను అనుక్షణమూ మింగుతుంది... కప్పను పాము మింగినట్లు. ఏ క్షణాన మింగుడు పూర్తవుతుందో తెలియదు. జాగ్రత్తగా ఇచ్చిన సదవకాశం సద్వినియోగ పరచుకో, లేకుంటే బూడిదై రాలిపోతావు." అని ఆదేశిస్తున్నారు. వారి అమృతమయమైన సలహాలు నిరంతరం ఈ మట్టిబుర్రకు గుర్తుండేటట్లు చేయమని వారిని కన్నీటితో ప్రార్థిస్తున్నాను. ఇలాంటి మాటలు మీలాంటి వారితో చెప్పుకుంటే నాకు ఉపశాంతి, ఆనందంగా ఉంటుంది.

నమస్తే
పె.సుబ్బరామయ్య.

---------------------------సద్గురు దేవా శరణం శరణం---------------------------

గొలగమూడి
12-01-2002

నమస్కారములు.

What do you mean by Negligence of duty? Bloody idiot, fool అని శ్రీ స్వామి వారు చెపితే, సాయి ఏ పని చేయడానికంగీకరిస్తావో క్షుణ్ణంగా చేయి, లేకుంటే అంగీకరించవద్దు అన్నారు. ఒకసారి గృహస్తుగా ఉంటామని అగ్నిసాక్షిగా ప్రమాణం చేసి అంగీకరించాము గదా. ఆ విధంగా భగవంతుడే మన అర్హతను గూర్చి బాగా యోచించి చేయించాడు. గృహస్తులంగా మనం త్వమేవ మాతాచ, పితాత్వమేవ అనే శ్లోకాన్ని నూటికి నూరు పాళ్ళు (మాస్టారి లాగ) ఆచరిస్తుంటే , సాయి ఒకే తూరి మనకు double promotion ఇస్తారు. నిర్గుణ నిరాకార స్థితి మనకు వస్తే మనం ఉండడం, ఉండలేకపోవడం ఉండదు. ఎక్కడ ఏమి చేస్తున్నా మనకు తెలియకుండా మనసు అంతర్ముఖం అయి బయటికి రాదు. అప్పుడు మనం చేసేదేముంది. అలా ఉండిపోవడమే. అది వారి కృప మీద ఆధారపడుతుంది. అది మరచి మనం ఆశతో

ఒకేసారి నిర్గుణ నిరాకార సాధనకు అంకితమవ్వాలంటే బాకీ అలాగే ఉంటుంది. ఈ లోగా మనపని క్షుణంగా చేసి వారిని మెప్పించడం.

**------------------------------సద్గురు దేవా శరణం శరణం------------------------------**

గొలగమూడి

అమ్మా! ఈ రోజు విజయదశమి, శ్రీ మాష్టారుగారికి అత్యంత ప్రీతి పాత్రమైన రోజు. రోజు కంటే పదినిమిషాలు ముందుగానే ధ్యానానికి కూర్చున్నాను.

ఎంత చిత్రమో చూడండి, నిత్యం ధ్యానంలో మాష్టారి రూపాన్ని ధారణ చేస్తూ హాయిగా కూర్చునే వాణ్ణి. ఈ రోజు నాకు తెలియకుండానే సాయి రూపం ధారణ చేస్తూ కూర్చున్నాను. పది నిమిషాల తరువాత "ఈ రోజు విజయదశమి, బాబా సమాధి పొందిన పుణ్యదినం. నాకు తెలియకుండా ఆ మహనీయమూర్తి రూపాన్ని ధ్యానించేటట్లు చేశారు" అని తెలిసింది. అన్ని నదులు సముద్రంలో కలిసేది సముద్రమే అయినా, ఆ మహనీయులు మాత్రం మన భావనాస్థితిని బట్టి అనుగ్రహిస్తున్నారని ఋజువు చేస్తున్నారు.

ధ్యానంలో మాష్టారు, వారి సంభాషణ రీల్ తిరిగొచ్చింది.
మా గ్రామంలో రామ మందిరంలో సత్సంగం చేయమని పదే పదే చెబుతున్నారు. సార్ నాకు పుస్తక జ్ఞానం లేదు. దానికి తోడు తెలిసింది ఆచరించలేను. సత్సంగం చేయలేను సార్ అంటే వారన్నారు.
"ఆచరించగలిగితే సత్సంగం ఎందుకు? అందరినీ అనుగ్రహించడమే. అలా అనుగ్రహించేందుకు ఆచరణ, ఆచరణ కొరకు సత్సంగం ఎంతో అవసరం. నీవు ఒక్కడివే పారాయణ చేసేటప్పటి కంటే పదిమంది ఎదుట బాబా లీలలు చెప్పుకునేటప్పుడు నీ హృదయానికి నీవే ఘాటుగా సుత్తిదెబ్బ కొట్టుకోవడం జరుగుతుంది. గనుక మనకు ఆచరణ కుదరాలంటే సత్సంగం చచ్చిన దాకా చేయవలసిందే."

అందరూ అంతేనా సార్ ? అని అనక ముందే మాష్టారు అందుకున్నారు.

"శ్రీ సాయి, శ్రీ స్వామి, శ్రీ స్వామి సమర్థులతో మనం పోల్చుకోకూడదు. నేను చేస్తున్నది కూడా అదే. విద్యానగర్ రాగానే బాబాను ప్రార్థించింది సత్సంగం కొరకే. ఒక్కడవే పారాయణ చేస్తుంటే అంత తీవ్రంగా దెబ్బతగలదు. దెబ్బ తీవ్రంగా తగలనిదే మన సంస్కారాలు మారవు."

“ఇక పుస్తక జ్ఞానం లేదంటావా - అది నీవు ఎన్ని పుస్తకాలు చదివినా రాదు. సాయినాధుల అనుగ్రహంతో సర్వం సిద్ధిస్తుంది. సత్సంగం చేసి చూస్తే నీకే తెలుస్తుంది అన్నారు.” అది అక్షరాల నిజం.

ఈ సంభాషణంతా పూర్తయినదాకా అదే ధ్యానం అయింది. అయితే రోజు కంటే అప్రయత్నంగా మాష్టారే మానసికంగా సంభాషించగలగడం ఈ విజయదశమికి  ఒక గొప్ప కానుక నాకు దొరికినట్లుంది.

"శ్రీ సాయినాధుల అనుగ్రహంతో సర్వం సిద్ధిస్తుంది" ఇది నూటికి నూరుపాళ్ళు సత్యం.

గుడ్డిగా మనం వారి మాట పాటించడమొక్కటే కర్తవ్యం. వారి మాట వినకుండా నేనెన్ని నెలలు వృధాచేశానో (అంటే సత్సంగం చేయలేదు).

"మీరున్న చోట సత్సంగం చేయండి నాకు లక్షలిచ్చినట్లు" అన్న మాష్టారు గారి వాక్యం ఆచరించ బట్టే

1. ఆయాసం బాధనుండి బయట పడ్డాను

2. చీకు చింతా లేకుండా తృప్తిగా ఉండగలుగుతున్నాను.

ఈ విజయదశమి సందర్భంగా శ్రీ మాష్టారు గారిని ఈ లెటరు వ్రాస్తూ మరికొంత సేపు తలచు కోగలుగుచున్నాను. మీ కాలం వ్యర్థం చేశానేమో క్షమించండి.

నమస్తే
పె.సుబ్బరామయ్య

**------------------------------సద్గురు దేవా శరణం శరణం------------------------------**

గొలగమూడి
13-10-1997

పూజ్యశ్రీ D.నాగేశ్వరరావుగారికి పె.సుబ్బరామయ్య నమస్కారములు. మీరు పంపిన క్యాసెట్టు ఒకవైపు కాస్త ఖాళీ ఉంది. దానిలో record చేస్తే మొదట ఖాళీగా ఉంది. చివర

కొద్దిగా record అయింది. ఇక record చేయలేక పోయాను. పూజ్యపాదులు మాష్టారుగారు చెప్పిన కొన్ని అమృత వాక్కులు కాగితం మీద పంపుతున్నాను. మీరక్కడ record చేసుకోవచ్చు.

మాస్టారు: భగవంతుడు మననుండి కోరేదేమిటి ? అన్నారు.

నేను: కర్పూర హారతులు నైవేద్యం అని చెప్పాను.

Master: కాదు. వారు మన నుండి కోరేది. మన కాలం మన మనస్సు, నిత్యం తప్పని సరిగా ఒకే నియమిత కాలంలో భగవంతుని (సాయిని) ప్రార్థించడం వలన, క్రమంగా మనస్సును కూడా వారే గ్రహిస్తారు. భగవంతుడు మనకు 24 గంటల కాలం ఇచ్చాడు. 8 గంటలు నిద్రకు పోయినా 16 గంటలు ఉన్నాయి. అందులో 1/2 గంట కాలం వారి ప్రార్ధనకు నిత్యం ఒకే టైంలో చేయలేకుంటే వారినుండి మనం ఏదైనా పొందే హక్కు గానీ, అడిగే చాన్సుగాని మనకెక్కడుంటుంది. ఆయన పరమ కారుణ్యమూర్తి గనుక కోరికలు తీరుస్తుంటారు. ఎప్పటికీ మనం మార్గానికి రాకుంటే మన ఖర్మకు మనలను వదిలేస్తారు అని చెప్పారు.
ఆలా నిర్ణీత కాలంలో మనం వారిని స్మరిస్తుంటే మనస్సును గూడా వారే గహిస్తారు. సర్వం సమకూరుస్తారు అని సెలవిచ్చారు. ఇలాంటి ఎన్నో దివ్యబోధలు చేశారు. వాటిని గ్రంథస్థం చేయాలని వ్రాత ప్రతి తయారు చేసి అమ్మగారికి ఒంగోలు పంపాను. వారు ప్రింట్ చేయిస్తానన్నారు. ఇక మాష్టారు గారి దయ.

వీలు చూచుకొని మరికొన్ని విషయాలు వ్రాస్తాను. ఇందువెంట జెరాక్సు కాగితం పంపుచున్నాను. లక్ష్మక్కగారికి, నాగమణి గారికి సత్ సంగీయులందరికీ నమస్కారములు,శ్రీ స్వామివారి ఆశీస్సులు తెలుపమని

నమస్కారములతో

పె.సుబ్బరామయ్య

-------------------------------సద్గురు దేవా శరణం శరణం-------------------------------

గొలగమూడి

14-10-99

కుమారి ధనలక్ష్మి గారికి శ్రీ స్వామివారి ఆశీస్సులు సదా కలుగవలెనని ప్రార్థన. ప్రతిమాట కూడా ఆ మాట చెప్పిన సందర్భాన్ని బట్టి సమయాన్ని బట్టి అర్థం మారుతుంది. “మంచి యొక్క ఫలితం గొప్పది, చెడుయొక్క ఫలితం స్వల్పం”. ఈ మాటకూడా అంతే.

ఉదాహరణకు శ్రీ వెంకయ్య స్వామి వారు మన మధ్య ఉన్నరోజులలో నేను వారి దర్శనానికి వెళ్ళేవాడిని. ఒక్కొక్కప్పుడు వాళ్ళు మజిలీ మార్చబోతుంటారు. అప్పుడు నాకు శ్రీ స్వామివారి సేవ దొరుకుతుంది.శ్రీ స్వామివారిని ఊరిలో మోయవచ్చు. లేదా వాళ్ళ సామానులు నా సైకిలు మీద తీసుకుపోవచ్చు. అది భవిష్యత్తులో అనుభవ మౌతుంది. మంచి యొక్క ఫలితం గొప్ప అంటే అలా ఉంటుంది. అదే నేను ఆ కాలాన్ని టీ కొట్ల దగ్గర గడిపాననుకోండి. వాళ్ళను, వీళ్ళను విమర్శించడం, విమర్శిస్తుంటే వినడం జరుగుతుంది. అది చెడ్డ ఫలితం. శ్రీ స్వామివారి అనుగ్రహంతో పోలిస్తే అది చాలా స్వల్పమైనది. కనుక మంచి చేస్తుంటే భగవంతుని అనుగ్రహం గొప్పగా పొందుతావు. చెడ్డ పనులు చేస్తే కూడా లాభమొచ్చినట్లున్నా అది చాలా స్వల్పమైనది. మంచి గ్రంధం చదవడం, దానికి బదులు చీట్లాడడం. చీట్లాడడం వలన ఆనందం క్షణికమైనది, చాలా స్వల్పం అని అర్థం.

ఆడపిల్లలు పాత చింతకాయ పచ్చడి వంటివారు. మగ పిల్లలు ఉండాలని 90 సం|| క్రిందట బాబా చెప్పిన మాట. ఈ మాట మహల్సాపతికి చెపుతారు. ప్రస్తుత కాలంలో ఆ మాటకు విలువ లేదమ్మా. అన్ని రంగాలలో మీరే గదా? రాజ్యాలు ఏలడం దగ్గరనుండి, చిన్న పోలీసులు, కండక్టర్లు దాకా. ఆ మాట ఇప్పుడంటే బాబా చేత క్షమాపణ చెప్పించేదాకా మీ ladies వదులుతారా తల్లీ.


లక్ష్మక్కగారు స్వప్నంలో అలా చెప్పారంటే అది చాలా మంచిదే. అందులో వారు పారాయణలు ఎక్కువ చేయమన్నారు. చాలా మంచిది. కుశాభావు చేత బాబాగారు 108 మార్లు గురుచరిత్ర పారాయణ చేయించారు. శ్రీ రామిరెడ్డి గోపాల్ రెడ్డి, కొత్తపాలెం, నెల్లూరు జిల్లా వారి చేత వెయ్యిన్ని పదహారు పారాయణలు చేయించారు శ్రీ మాష్టారు. గనుక పారాయణ (సంఖ్యాపరమైన పారాయణ కాకుండా) లెక్కకొరకు కాకుండా హృదయ పూర్వకమైన ప్రేమతో భక్తితో చేస్తే అనంత ఫలితముంటుంది. మీరు మీ కాలాన్నంతా పారాయణ కొరకు వినియోగించి, సత్ఫలితాలు పొందాలని, అట్టి అవకాశం కల్పించమని శ్రీ స్వామి వారిని ప్రార్థిస్తున్నాను.


శ్రీ స్వామివారి ఆశీస్సులు మీకు సదా ఉండాలని ప్రార్థిస్తూ

పె.సుబ్బరామయ్య


**-----------------------------సద్గురు దేవా శరణం శరణం-----------------------------**


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

గొలగమూడి
16-03-1999

పూజ్య గురుబంధు శ్రీమతి లక్ష్మక్క గారికి పె.సుబ్బరామయ్య నమస్కారములు. ఉభయకుశలోపరి. మీ సత్సంగం తరఫున శ్రీ దర్గా స్వామి వారితో మీ అందరి అనుభవాలు వ్రాసి పంపించారు. చాలా సంతోషము. శ్రీ దర్గా స్వామి వారిని చూచే భాగ్యము నాకు కలుగలేదు. శ్రీ స్వామి వారి దయ ఎలా ఉంటే అలాగే జరుగుతుంది.
మీతో వారు మాట్లాడిన మాటలన్నీ ఒక ఎత్తైతే "పిల్లి, పిల్లను పట్టుకోవడం" అన్నమాట ఒక ఎత్తు. ఇందులో మనము పిల్లల వంటివారము, ఆ సద్గురుమూర్తి పిల్లిలాంటి వారు. వారు మనలను ఎంతో జాగ్రత్తగా పట్టుకొని గమ్యం చేరుస్తున్నారు. గనుక మనకెలాంటి చింతలేదు. మన కర్తవ్యమొక్కటే - కదలకుండా ఉండటం. ఆ సద్గురుమూర్తి క్షేమంగా మనలను గమ్యం చేర్చేందుకు ఆస్కారమివ్వడమే. ఆచరణకు ముందు మన హృదయంలో అలాంటి మార్పు జరగాలి గదా ? ఆ మార్పు తెచ్చే బాధ్యత శ్రీ గురురాయునిది. మనకు తెలియకుండానే మన హృదయంలో అలాంటి మార్పు తెస్తారు. మనకు జరిగే సన్నివేశాలన్నీ "మన మంచికే సద్గురు మూర్తి జరిపిస్తున్నారు" అన్న ఎరుక ఏమారకుండా, మనకు వ్యతిరేకంగా ఉన్న వాటికి కూడా కృతజ్ఞతా భావంతో ఉండాలట. ఎందుకంటే ఆ సన్నివేశం ప్రస్తుతానికి మనకు వ్యతిరేకంగా మన దృష్టిలో ఉండవచ్చు. కానీ శ్రీ సద్గురు మూర్తికి అది మన మంచికేనని చక్కగా తెలుసు. గనుకనే ఆ సన్నివేశం జరుగనిస్తున్నారు. పిల్లి తన పిల్లను పట్టుకొని కొత్త స్థలానికి చేర్చేటప్పుడు, ఆ పిల్లకు ఎంతో అసౌకర్యంగా బాధగా కూడా ఉంటుంది. కానీ పిల్లిపిల్ల క్షేమాన్నే దృష్టిలో పెట్టుకొని తల్లి అలా చేస్తుంది. గనుక తమకు నేను చెప్పనక్కరలేదు. తన కప్పచెప్పబడ్డ ప్రతి పైసాను భగవంతుని చేర్చే బాధ్యత శ్రీ సాయినాధుని భుజస్కందాలపై ఉంది. ఆచరణను అనుభవం ద్వారా తేవచ్చు. మాటలు చెప్పి మన నడవడి మార్చవచ్చు. మాటలకందని విధంగా దృష్టి తోనే మనలో మార్పు తేవచ్చు. ఏది ఏమైనా ఆ శ్రీ గురురాయుని చేతిలో కీలుబొమ్మల వలె ఆడడం తప్ప మనకు స్వేచ్ఛలేదని గుర్తించి మనకు నలుమూలల నుంచి వచ్చే సలహాలు శ్రీ గురుమూర్తి మనపై ఎనలేని దయతో పంపినవేనని మన సాధనకు పనికి వచ్చే సూచనలు సలహాలు పాటిస్తుంటే క్షేమంగా గమ్యం చేరుతాము. వివేకం పెంచుతారు. సర్వం చూస్తారు. లౌకిక, ఆధ్యాత్మిక బాధ్యతలు మనకేమీ లేవు. మన బాధ్యతలన్నీ వారివే.

నీ పాదాల చెంత చేరాను. నా పై కరుణించి గమ్యం చేర్చు తండ్రీ అని మాత్రం నమస్కరిస్తూ పఠన, మనన, నిధి ధ్యాసలు చేస్తుంటే సర్వం వారు ఒనగూర్చుతారు.

మనం వారి మాటలు అర్థం చేసుకున్నా, చేసుకోకపోయినా ఆ విశ్వరూపుడు మనలో ప్రేరణ పెట్టి మనలో అవసరమైన మార్పు తెచ్చి తీరుతారు. మన రైలు track పైన ఉంటే గమ్యం చేరడం తధ్యం. మన బోగీలు పట్టాలు తప్పితే మరుక్షణమే accident, గమ్యం చేరలేము.

శ్రీ గురుమూర్తి మనకు తగు ఆచరణ, మార్పు తీసుకు రావాలని ఆశిస్తూ

నమస్కారములతో

సుబ్బరామయ్య

మర్కటకిశోర న్యాయం కాకుండడమే మన అదృష్టం, మర్కట కిశోర న్యాయంలో కోతిపిల్ల తల్లిని పట్టుకోవాలి గదా. గనుక పిల్ల కోతికి బాధ్యత ఉంది, మీకలాంటి బాధ్యతలేదు చాలా సంతోషం.

---------------------------------సద్గురు దేవా శరణం శరణం---------------------------------

గొలగమూడి

04-11-2002

పూజ్య గురు బంధువులైన శ్రీ పసుమర్తి రాఘవులు గారికి పె సుబ్బరామయ్య నమస్కారములు. మీ లెటరు చేరింది. సి.యస్. ప్రకాశరావు గారు గురుచరిత్ర గేయం వ్రాశారని వ్రాశారు. ఆధ్యాత్మిక విషయాలు ఏమున్నాయి. **అన్నింటిలోని ముఖ్యమైనది ఆశపోతే అంతా పోతుండాయ్యా అని శ్రీ స్వామి వారు చెప్పిన మాట నిరంతరం గుర్తుండాలి. వాళ్ళుండేదాన్నిబట్టి గరయ్యా మనముండేది. ఇది అక్షరాల నిజం.** మైసూరు మహారాజు పోతుంటే చూస్తే ఏమొస్తుంది. మనం చేసుకున్నదే మనకు అనేది చాలా ముఖ్యము. మనందరికీ శ్రీ స్వామి వారి కృప ఉండాలని ప్రార్థిస్తూ

మీ

పె. సుబ్బరామయ్య

---------------------------------సద్గురు దేవా శరణం శరణం---------------------------------

గొలగమూడి
21-01-1999

పూజ్య శ్రీ పసుమర్తి రాఘవులు మరియు నాగమణి గారికి పె.సుబ్బరామయ్య నమస్కారములు. బొత్తిగా తీరికలేదు. గనుక లెటరు వ్రాయలేదు. నోములు సత్ఫలితాలు అందించేటట్లు చేయమని శ్రీ స్వామి వారిని ప్రార్థిస్తున్నాను. అన్నింటిలో అందరిలో ఆ పరమాత్మ ఉన్నాడనే ఎరుక మరువరాదు. మనలను అనుగ్రహించాలని ప్రార్థన, అన్ని జీవులలోనూ శ్రీ వెంకయ్య ఉన్నాడని వ్రాసుకోమన్నది గుర్తుంచుకోవాలి. **సత్యం, ధర్మం తప్పవద్దు. సద్గురుని సేవించు, సంపన్నత్వం, సాధారణత్వం సాధించు అన్నవే నిత్యం మనం గుర్తించుకోవలసిన నియమాలు.** ఆశపోతే అంతా పోతుండ్లాయ్యా మరలా మరలా మననం చేసుకోవలసినది.

ఈ మధ్య మాష్టారు చెపుతున్నారు. "ఇచ్చిన సదవకాశం సద్వినియోగం చేసుకోకుంటే బూడిదై రాలిపోతాయి మరొక రోజు - మాయ ఎవ్వరినీ తనకై తానే తనను అతిక్రమించనివ్వదు. మన ప్రత్యేక ప్రయత్నము ద్వారా ఆ మాయను అతిక్రమించవలెను.

మూడవ రోజు – "శ్రీ స్వామి వారు ఇరుకైన బిలములో (cave) ప్రవేశించారు, నేను కూడా ప్రవేశించాను. మార్గమంతా జానెడెత్తు మామిడి పండ్లపైన నడిచి వెళ్ళాము. శ్రీ స్వామివారు శివునితో మాట్లాడడం చూచాను. ఆనంతమైన ధనరాశులు నీటిలో కనిపించాయి." ఇది మనందరికీ మంచి ఉపదేశము. శ్రీస్వామి ఆచరించినట్లు మనం వారిని అనుసరిస్తే వారనుభవించినట్టి ఆనందం లభిస్తుందని చెబుతున్నారు.

శ్రీ స్వామి వారి ఆశీస్సులు సదా మనందరికీ కలుగవలెనని పార్థనతో
పె. సుబ్బరామయ్య

---------------------------సద్గురు దేవా శరణం శరణం---------------------------

గొలగమూడి
01-07-1998
చిరంజీవి U. రవి కుమార్ గారికి శ్రీ సాయీశుని ఆశీస్సులు సదా ఉండాలని ప్రార్థిస్తూ పె.సుబ్బరామయ్య వ్రాయడం.

1. ఆచార్య శ్రీ ఎక్కిరాల భరద్వాజ గారు కూడా వారు వ్రాసిన మొదటి జాబులో నాకు వారు నమస్కరిస్తున్నట్లే వ్రాశారు. వెంటనే నేను కూడా నీవు వ్రాసినట్లే వ్రాశాను. పెద్ద-చిన్న వయస్సును బట్టి. మనం మన (పద్ధతి) అలవాటు ప్రకారం నడుచుకుంటాము.

కానీ నిజానికి అంతటా, అన్నింటి లోనూ నిండి, నిబిడీకృతమై - అంతా అన్నీ తానే అయిన పరమాత్మ ఒక్కటే ఉంది. ఇక ఎవరు ఎవరికి నమస్కరిస్తారో, దేహపరిమితులమన్న భ్రాంతి వీడేవరకూ ఈ నమస్కారములు, ఆశీస్సులు తప్పవు. ఇక మీదట నీ ఇష్టమే కానిస్తాను.

2. శ్రీ చీరాల స్వామి వారు శ్రీ మాష్టర్ గారిని సంకేత రూపంలో పిలువలేదు. పిలిచి ఉంటే ఆ సంకేతం ఏమిటో మాకు చెప్పి ఉండేవారు. పుస్తకములో వ్రాసి ఉండేవారే. ఇక్కడ గమనించవలసినది ఒక్కటే – మనిషి, మనిషికి సంస్కారాలలో బేధముంటుంది. దానిని వ్రాయసాగితే కొన్ని పేజీలు కావాలి. గనుక పరిశుద్ధమయిన అద్దంలాంటి గురువుగారు ఆ సంస్కారాలకు తగ్గట్లు స్పందిస్తారు. ఆ నాస్థికుని కుమారుని సంస్కారాల ప్రభావం వలన ఆయనకు శ్రీ స్వామివారి దర్శనం, చూచే యోగ్యతే లేదన్నమాట. అతనికి వారి దర్శనం లేదు గనుక ఆ సమయంలో మాష్టరుగారికి కూడా దర్శనం లేకుండా పోయింది. ఉ:- ఒక చాప మీద పెసలు ఎండపోశారు.పెసలు ఎండకు ఎండాలి కానీ ఎండకు చాపకూడా ఎండడం జరుగుతుంది. ఇక్కడ కూడా అంతే.

3. నామం చేసుకుంటూ పోతే ఆశీస్సులు లభిస్తాయి అనేది general rule. ఆశీస్సులు లభించడం, లభించకపోవడం బాబాగారి ఇష్టం. కానీ మాష్టారికి కృప లభిస్తే, మనకి కూడా లభిస్తుందా అనడం సరికాదు. గాలిని అందరూ పీలుస్తున్నారు. మాష్టారు ఒక్కరే పీలుస్తున్నారా. వాదాలు arguments వద్దు. అలాచేయి అంతే. ఆశీస్సులు లేకుంటే వదిలెయ్.

4. నాకు తెలిసిన మాష్టారు అనే గ్రంథం నాచేత రాయించిన శ్రీ మాష్టారికి అందరమూ కృతజ్ఞతలు తెలుపుతూ అలా ఆచరించినప్పుడు భగవంతుని కృప లభిస్తుంది. సంఖ్యాపరమైన పారాయణల వల్ల ఎంత లభిస్తుంది? డాక్టరు గారి చీటీ వల్లె వేయవద్దు. ఆ మందులు తిని పథ్యముంటే జబ్బు తగ్గుతుంది అంటారు. శ్రీ మాష్టారు.

5. పనిలేని మంగలి పిల్లి తల గొరిగాడట, నాకు ఓపిక ఎక్కడిది? పనిలేక అలా వ్రాసాను అంతే.

6. నీవు అభాగ్యుడవని ఎందుకు అనుకుంటావు. అలా అనుకోవడం తప్పట. నీవు చిత్ ఘనం, సద్ ఘనం, ఆనంద ఘనమైన పరబ్రహ్మ స్వరూపుడవు. గనుకనే ఇన్ని గ్రంథాలు చదివే భాగ్యం గల్గి, దమ్మపేటలో ఉండి అక్కగారి సత్సంగం వినగలిగే

భాగ్యవంతుడివి. సదా గుర్తుంచుకొని సాధన సాగించడమే మన ధ్యేయం. ఇచ్చిన అవకాశం సద్వినియోగం చేసుకోకుంటే బూడిదై రాలిపోతావు అని మనం నిరంతరం గుర్తించుకోవాలట.

మాయ తనకై తానే ఎవ్వరినీ తనను అతిక్రమించనీయదట. మన ప్రయత్నం ముఖ్యమంటారు.

ఆశీస్సులతో
పె.సుబ్బరామయ్య

## సాధన-గురుకృప

గొలగమూడి
26-02-2000

పూజ్య గురు బంధువులైన శ్రీ పసుమర్తి రాఘవులు గారికి పె.సుబ్బరామయ్య నమస్కారములు. నా ఆరోగ్యం చాలా బాగుంది. జనవరి 2వ తేది రాత్రి నుండి పదిరోజులు అనారోగ్యంగా ఉన్నా, అది కేవలం శ్రీ స్వామి వారు నా కళ్ళు తెరిపించాలని పెట్టిన ఇబ్బంది. ఇకనైనా తీవ్రసాధనకు అంటిపెట్టుకుని ఉండమని గుణపాఠం చెప్పారు. కానీ ఎంతో మలిన మనస్కుడనైనందున ఇప్పటికీ అలా చేయలేకుండా ఉన్నాను. అయితే నేనెంత ఘోరంగా మార్గం తప్పినా శ్రీ స్వామి వారు మాత్రం ఈ మొండి దున్నపోతు చేత సేద్యం చేయించక మానరు అనేది, జనవరి 2వ తేది రాత్రి నా పరిస్థితి తెలుపుతుంది. భవానీ గారు మందు పంపినందులకు చాలా సంతోషము. కృతజ్ఞతాభివందనలు. అవసర మొచ్చినప్పుడు తప్పక వాడుతాను. ఆ మందు జాగ్రత్తగా దాచి పెట్టాను.

ఆధ్యాత్మిక విషయాలు ఏమి ఉన్నాయి. ఏమీ లేవు. లక్ష్మక్కగారు మీకు భగవంతుడు ఏర్పాటు చేసిన నిధి. వారు చెప్పేమాటలు ఆచరించండి. మనం తృప్తి, శాంతి, ఆనందం కావాలనుకుంటాము. కానీ అవి పొందే మార్గం ఎందరు మహనీయులు చెప్పినా ఆచరించలేకున్నాము. కాకబలికి వేయడం, సాయికి దండం పెట్టడం, నామకార్థం

పారాయణ చేయడం అవి శాశ్వతంగా తృప్తి, శాంతి, ఆనందం పొందేందుకు చాలవు. మనలో ఆశ చావాలంటారు పెద్దలు. ఆశ అంటే హెలికాప్టర్లు  కొనాలనే తలంపు కాదు. మనలను గురించి ఇతరులు ఏమనుకుంటారో - అనే తలంపు కూడా ఆశే.. - మన బతుకు మనం బతకాలి కానీ ఇతరుల కొరకు బతకడమేమిటి. వాళ్ళు మనలను ఉద్ధరిస్తారా.  శ్రీ స్వామివారు చెప్పినట్టు ఆచరించాలి. ప్రతి జీవికీ అనుభవానికి ఏమి రావాలో, ఏమేమి తినాలో, ఏమేమి కట్టుకోవాలో ముందే నిర్ణయమై ఉంటుంది. ఇప్పుడు మనం స్వామి మాటను కాదని పాకులాడినా ఆ జీవులకు ఆ ముందు నిర్ణయం కంటే ఏమీ ఎక్కువ అనుభవించే యోగ్యత ఉండదు. ఒకవేళ వారికి ఆస్తిపాస్తులున్నా అది అలా ఉండాల్సిందే అనుభవించలేరు. ఇది ప్రతివారికీ తెలిసి కూడా సాయి చెప్పినది ఆచరించలేకున్నారు. ఇదే మాయ యొక్క ప్రతాపం.
ఈ మాయ యొక్క ప్రతాపం నుండి మనలను రక్షించేందుకే మహనీయులందరూ అవతరించారు.

మామేవ యే ప్రపద్యంతే మాయా మేతాం తరంతితే - అంటారు గీతలో

మాయను దాటుటకు శక్యము గాదు, కానీ నన్నే శరణు పొందినట్లు అయితే  మాయను సులభముగా దాటవచ్చు అంటారు, కృష్ణ పరమాత్మ.

నన్నే శరణు పొందు - అన్నారు. నన్నే - అంటే ఇతరము అనేది ఏదీ కోరకు. నన్నే శరణు పొందు అంటున్నాడు. మనమంతా వారిని శరణు పొందక, మన ఆలోచనల వల్లనే ఏమో మేలు జరుగబోతుందని ఆలోచనలలో అనుక్షణం గడిపేస్తుంటాము. తద్వారా జన్మ పరంపరలు, ఈ ఆలోచనలకు తగిన జన్మలు సిద్ధం చేసుకుంటాము. అందుకే ఈ ఆలోచనలనుండి విముక్తి నొందించేందుకే పారాయణ పెట్టారు. అక్కడ కూడా కళ్ళు పారాయణ చేస్తుంటే మనసు ఆలోచిస్తుంది. ప్రతి పేరాగ్రాపు మనమే చదువుతుంటే పుస్తకం మూసి ఈ పేరాగ్రాపులో ఏమైంది అని తిరిగి మననం చేసుకుంటూ సాగితే మన మనస్సు, కాలము సాయికి సమర్పించినట్లవుతుంది. అలా చేసి మనందరం తరించేటట్లు చేయమని శ్రీ స్వామి వారిని ప్రార్థిస్తున్నాను.

పె.సుబ్బరామయ్య.

**------------------------------సద్గురు దేవా శరణం శరణం------------------------------**

గొలగమూడి

29-04-2000

Dear Rajakumar !

నీకు సంపూర్ణంగా సాయికృప ఉన్నదనడానికి నిదర్శనమే ఈ లెటర్ దొరకడం. శ్రీ మాష్టారు వాసిన వాతప్రతి. ఒక మహనీయుడు ఉంచుకొని దాని జెరాక్సు కాపీ నాకిచ్చాడు. అది పెట్టె అడుగున పడి ఉంటే నిన్న శ్రీ ధునీవాలాదాదా గారి కాగితాలు కొరకు వెతుకుతుంటే ఇది దొరికింది. ఆనాడు నాకున్న పరిస్థితే ప్రస్తుత నీ పరిస్థితి. నీవేమీ ఆందోళన పడవద్దు. సాధ్యమైనంత వరకూ సత్యం, ధర్మం తప్పకుండా పుణ్యకర్మలు చేస్తూ మహనీయుల చరిత్ర కేవలం పారాయణగా కాకుండా ఆలోచించి వ్యాఖ్య వ్రాస్తుండు. మొదట ఒక్క నెల ఎంతైనా కష్టపడి నీ అక్షరాలు మార్చుకో. రోజూ సాయిసేవ అనుకొని ఆ పని చేయి. నీవు వ్రాసే జాబులు చాలా తప్పులు కొన్ని చోట్ల అర్థం కాదు. ఇదేమిటి ఈ పని పెట్టాడే అని అనుకోవద్దు. మనసులోని భావాలకు కాగితం పై పెట్టగలడం కూడా శ్రీ సాయి సేవే. నీవు పుస్తకాలు వ్రాయకున్నా పరవాలేదు. నీ అక్షరాలు మారాలి. ఎందుకో వ్రాస్తున్నాను. తప్పక ప్రయత్నించు. అక్షరాలు మారినంత వరకు ఆపకుండా పారాయణ, ఒకలీల కాగానే వెంటనే నీకు తోచింది వాయడం చేస్తుండు. శ్రీ మాష్టారు నాచేత కొన్నాళ్ళు ఈ పని చేయించారు. సంఖ్యాపరమైన పారాయణలు చాలా స్వల్ప ఫలితాలే కల్గిస్తాయి. హృదయంపై ప్రభావానికి వ్యాఖ్య చాలా గొప్ప పరికరము. నేను కాలేజీలో చదివేటప్పుడు సినిమా చూచానంటే ఇంటికి (హాస్టల్) వస్తే తెల్లవారు కామెంట్రీ వ్రాసేవాడిని. ఆ సినిమా అంతా జరిగేందుకు ఒకే ఒక కారణం స్ఫురించేది. ఆ తర్వాత వివిధ పాత్రలపై సాగేది.

నీకేమి తోస్తే అది వ్రాయి. మంచి చెడ్డ అనేది లేదు.

శ్రీ సాయి ఆశీస్సులు నీకుండాలని ప్రార్థిస్తూ
మీ
పె.సుబ్బరామయ్య

**-------------------------------సద్గురు దేవా శరణం శరణం-------------------------------**

గొలగమూడి

22-09-2000

పూజ్యశ్రీ గురు బంధువులైన శ్రీ పసుమర్తి రాఘవులు గారికి పె.సుబ్బరామయ్య నమస్కారములు.


సార్! మా టేప్ రికార్డులో రికార్డింగ్ చేయడం లేదు. ఏదో శబ్దాలు వస్తాయి. యుగంధర్ టేప్ రికార్డర్ చెడి మూల పెట్టాడు. ఇప్పుడల్లా రిపేరు చేయించలేడు. ఆర్థిక మాంద్యం అలా ఉంది. రాజు టేప్ రికార్డర్ చిన్నదైనా చాలా బాగా పనిచేసింది. మీరు వచ్చినప్పుడు ఆ టేప్ రికార్డర్ తీసుకొచ్చి రెండు రోజులు ఉండేటట్లు వస్తే పని పూర్తవుతుంది.


పిల్లలందరి బాధ్యతలు తీరినా మీకు పరుగులు తప్పడం లేదు. ఈ జన్మకు మీరు బయటపడుతారనేది లేనట్లుంది. ఉన్నది పెట్టుకొని తింటూ శ్రీ స్వామి వారిని సేవిస్తూ ఇక్కడే ఉంటే ఎంత బాగుంటుంది. బాగులేకుంటే ఎవరు చూస్తారు అని అడుగ బోతారు. ఇక్కడుండే వాళ్ళందరికే మీలాగ ఆస్తిపాస్తులు, కొడుకులు, కోడళ్ళు, మనవళ్ళు ఉన్నారా? వీళ్ళందరూ ఉంటే గూడా నాగమణి గారికి ఆరోగ్యం చేకూర్చలేకపోయారు. ఈ సత్సంగాలు, సాయి పూజలు నోములు అన్నీ దేనికి? లౌకిక బంధాలు అనబడే ఉచ్చులు తెంచుకొని కల్పవృక్షం నీడ చేరడానికేనని బాగా గుర్తించండి. ఈనాడు నేను ఉద్యోగంలో ఉంటే నెలకు 14 వేలు. అదెందుకు వదులుకున్నానో మీరు గుర్తించండి. ఇక్కడ school పెట్టి సంపాదించవచ్చు కదా? జీవితాంతం సంపాదించుకోవడమే సరిపోయి ఇక వచ్చిన పని చేసుకునేదెప్పుడు. శ్రీ వెంకయ్య స్వామి దగ్గర కొచ్చి కాలమంతా ప్లాస్టిక్ అంగళ్ళు, హోటళ్ళు చూడడంలో ఖర్చు పెట్టినట్లుంది. మన ప్రయత్నం లేకుండా అంతా ఆయన చేస్తాడనేది వట్టిది.

**"ప్రయత్నాద్యతమానస్తు యోగీసం శుద్ధ కిల్మిష:"** అంటారు గీతలో, **ప్రయత్నంతో సాధించు** అని.


స్వప్నాల గూర్చి గొప్పగా పట్టించుకోవద్దు. **మేమేమి చేయాలో బలవతాన్నైనా మాచేత చేయించండి. మీరు సర్వభూత హృదయాంతర్వర్తులు, సర్వ ప్రేరణాధికారులు గదా అని ఆర్తితో మొరపెట్టండి.** స్వప్నాలు మాకు అర్థం కాలేదని చెప్పండి. స్వప్నాల అర్థం కాలం తెలుపుతుందనేవారు శ్రీ మాష్టారు. మీకై మీరే యోచించుకొంటే మీకే తెలుస్తుంది.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

అందరమూ క్షేమం - సత్సంగం స్వామి కృపవల్ల బాగానే నడుస్తుంది. సద్గురు వాణి అనే పత్రికలు విశాఖపట్నం నుండి వచ్చాయా లేకుంటే నాకు రాయండి. సాధ్యమైనంత మంది చేత కట్టించండి.

నమస్కారములతో
పె.సుబ్బరామయ్య

**------------------------------------సద్గురు దేవా శరణం శరణం------------------------------------**

గొలగమూడి
26-08-1999

Dear Raja! Blessings!

నీవిచ్చిన పాంప్లేట్ చదివాను. సిద్ధ సమాధియోగ S. S. Y. ఇందులో ధ్యానము, ప్రాణాయామము నేర్పుతామని ఉంది. ధ్యానము చేసినందు వల్ల నష్టం లేదు. ధ్యానానికి ఏ పద్ధతైనా పరవాలేదు. ఆలోచనా ప్రవంతిని అరికట్టడమే అందులో ముఖ్యసూత్రం. ఏ పద్ధతిలో అరికట్టాలనేది ముఖ్యం కాదు. కానీ ప్రాణాయామము పూజ్యశ్రీ మాస్టారు పద్ధతికి విరుద్ధము. అసలు ప్రాణాయామాన్ని చేయవద్దని కూడా చెప్పేవారు. ప్రాణాయామాన్ని గురు సన్నిధిలో అభ్యసించి ఆరితేరిన ఆరూఢులైన వారే దాన్ని ఇతరులకు నేర్పు సమర్థులు, అలాంటి వారు చాలా అరుదు. ఈ కలికాలంలో 'అందరూ గురువులై పోతున్నారు' అనేవారు. శ్వాస ద్వారా ఆలోచనలు క్రమపరచడం (వల్ల) ఆలోచనలు క్రమపడితే శ్వాస క్రమపడుతుంది. శ్వాస ద్వారా ఆలోచనలు క్రమపరచడం (అంటే) ప్రాణాయామం అభ్యసించడం. అది అపాయమని చెప్పేవారు గనుక దాని మీదకు నా మనసెప్పుడూ పోలేదు.

ధ్యానం నేర్పుతారు అని చెప్పారు. ధ్యానానికి అడ్డు వచ్చే వివేకవిచారాలను తొలగించుకొనకపోతే ఎన్నాళ్ళయినా ధ్యానాన్ని అభ్యసిస్తూ ఉండవలసిందే. ఇష్టాయిష్టాలు లేకుండా జీవించగలగడం అనే జీవిత కళ అభ్యసిస్తే ధ్యానం చాలా సులభంగా కుదురుతుంది. కావాలి అనే కోరికలన్నీ వదిలేసి నన్ను సంపూర్ణంగా శరణు జొచ్చావంటే నీ భాధ్యతలన్నీ నేను మోస్తాను అన్న బాబా హామీ ఎంత గొప్పదో చెప్పలేను. ప్రతినిత్యం మూడుపూటలా తినేటప్పుడు విధిగా నామజపం చేయలేని మనకు ధ్యానాన్ని అభ్యసిస్తేనే శాంతి శిఖరాలు ఎక్కుతామనేది భ్రాంతి మాత్రమే. జీవితకళ తెలిసి అభ్యసించాలి. కావాలి అనే కోరిక కూకటి వేళ్ళతో పెకలిస్తే అదే సర్వస్వశరణాగతి.

అప్పుడు ఎవరూ నేర్పించనక్కర లేకుండా మనసు ధ్యానస్తమవుతుంది. ఈ కరపత్రం మంచిది కాదు అని నీవు ప్రచారం చేయవద్దు, అభిరుచిగల వారిని నేర్చుకోనివ్వు. మనకు నష్టమేముంది. సలహా అడిగిన వారికి చెప్పు. అంతేగాని మనంగా ఎవ్వరికీ చెప్పకూడదు. “సాయి కృప” పంపుతున్నాను. బాగా చదివి ఆనందించు. వారిని శరణు పొందగలగడమెంత గొప్ప ఆనందదాయకమైన విషయమో, మన అదృష్టమెంత గొప్పదో ఆనందించు. నీవు లెటరు వ్రాస్తే నేను వ్రాయగలను. ఏ ప్రశ్నలేకుండా నేను ఏమీ వ్రాయలేను. అందరికీ నమస్కారములు తెలుపు. లక్ష్మక్క గారికి లెటరు వ్రాస్తాను.

సాయికృప జిరాక్స్ తీసి పంపడము ఆలస్యమవుతుంది.

పె.సుబ్బరామయ్య,
ఆశీస్సులతో

-----------------------------సద్గురు దేవా శరణం శరణం-----------------------------

గొలగమూడి
22-09-1994

పూజ్య గురు బంధువు చిరంజీవి తొంటి రాజకుమార్ గారికి పె సుబ్బరామయ్య నమస్కారములు.

చాలా సంతోషం - మీ బాధ్యత శ్రీ దర్గాస్వామి వారు స్వీకరించారు. మీరు లైన్లో ఉంటే తప్పక గమ్యం త్వరలో చేరుతారు. సాధన చేసుకుంటే (లేక) సాధన చేసుకుంటూ వెళ్ళినట్లయితే మూడవ నేత్రం వస్తుంది అన్నారు. చాలా సంతోషము. నీవు ఎలాంటి భయము బిడియము లేకుండా మనము మన కర్తవ్యం నిర్వహిస్తుంటే సర్వమూ ఒనగూడ గలదు. జీవితంలో ఒడుదుడుకులు తప్పవు. కానీ సద్గురునిపై భారముంచి నిబ్బరంగా, ధైర్యంగా ఉంటే ఆ గురు మూర్తి తప్పక ఒడ్డు చేర్చగలరు. మనం మానసికంగా బాధ పడుతుంటే వచ్చిన ఒడుదుడుకులు ఎటూ మనలను వదలిపోవుగదా. కనుక మామిడి పండులాగా ధైర్యంగా ఉంటే ఆధ్యాత్మిక బాటన మన గమ్యం సుగమమౌతుంది. పారాయణ, మననము, నిధి ద్యాసలు లేకుండా కేవలం పూజలు, అన్నదానాలు చేసుకుంటూ పోతే ఆధ్యాత్మిక పురోగతి ఉండదు. కేవలం పుణ్యం ఆర్జిస్తూ, ఆ పుణ్యఫలమనుభవించను జీవిత సన్నివేశములు, భోగభాగ్యాలు, అనుభవాలతో జన్మలు దొర్లుతుంటాయి.

పూర్ణ విశ్వాసంతో మనవాటా కర్తవ్యం చేస్తుంటే ఆ సద్గురుమూర్తి సర్వము సమకూర్చగలరని విశ్వసించు.

నమస్కారములతో
పె.సుబ్బరామయ్య.

------------------------------సద్గురు దేవా శరణం శరణం------------------------------

గొలగమూడి
22-06-1998

పూజ్య శ్రీ U.రవికుమార్ గార్కి పె.సుబ్బరామయ్య నమస్కారములు.

సాయికి ప్రతిరూపం మాష్టారుగారు అని చెప్పినది రంగారావు గారు. వారు సాయిబాబా పత్రికకు ఎడిటర్ గా ఉండే వారు. కాపురం ఒంగోలే. గనుక శ్రీ మాష్టారు గారితో సన్నిహిత సంబంధం ఉంది. ప్రతి రూపం ఎలా "అయ్యారో వారే వివరిస్తే బాగుండును. నాకు తెలిసిన విషయమంతా నేను వ్రాసిన – "నాకు తెలిసిన మాష్టరుగారు" అనే పుస్తకంలో "హాత్ దరూన్ చలాల్" అనే హెడ్డింగ్ క్రింద వ్రాశాను. ఈ పుస్తకం గురుపాదుకా పబ్లికేషన్స్, లాయరు పేట, ఒంగోలు వారు కానీ, నేను కానీ అమ్ముతున్నాము. ఆ పుస్తకం చదివితే మీకు విపులంగా ఉంటుంది.
ప్రతిరూపమంటే - సాయినాధుని మరియొక రూపమనే గదా అర్థం. వారు మన మధ్య ఉండగా నా స్వప్నంలో మీరు ఈ విధంగా చేశారు సార్ అంటే, వారందులకు అంగీకరించకుండా సాయిబాబానే నా రూపంలో వచ్చి అలా చేస్తుంటారు. స్వప్నాలలో వచ్చి ఆదేశాలిచ్చే సామర్థ్యం నాకు లేదు, మీ ఇష్టం ఇక మీరు ఏ విధంగానైనా అనుకోండి అని చెప్పారు.

ఒక భక్తురాలికి సాయి పట్టపగలు దర్శనమిచ్చి మాష్టరుగారు నా బిడ్డవంటివారు. నేను వచ్చి పోయానని చెప్పు అని చెప్పారు. అంటే తండ్రి పోలికలన్నీ బిడ్డలో ఉన్నట్లు. సాయి, సాయి, సాయి అనే కలవరంతో మాష్టరుగారు కూడా సాయి అయ్యారు. వారి సామర్థ్యాలన్నీ మాష్టరుగారికున్నాయన్న మాట. నాకింత కంటే ఏమీ తెలియదు. నాకు తెలిసిన మాష్టరుగారు అనే పుస్తకం చదవ మనవి.

నమస్కారములతో
మీ పె సుబ్బరామయ్య

------------------------------సద్గురు దేవా శరణం శరణం------------------------------

గొలగమూడి
11-03-1999

పూజ్య శ్రీ పి.యస్.రావు గారికి శ్రీ స్వామి వారి ఆశీస్సులు సదా ఉండాలని ప్రార్థిస్తూ పె.సుబ్బరామయ్య వ్రాయడం.

స్వామీ! నేనెవ్వరికీ గురువును కాను, నాకట్టి సామర్థ్యము లేదు. లోకం మీద లక్షల సంఖ్యలో గురువులై వారి వలన భూభారము పెరిగిపోతున్నది. మరలా నన్ను గూడ ఆ లిస్టులో చేర్చవద్దు. నాలాంటి నీచ సంస్కారములు గలవారు ఆ పేరుతో పిలవబడడం మంచిది కాదు.


శ్రీ సాయినాధుడు, పూజ్య మాష్టారు, శ్రీ స్వామి వారు ఉండగా మరలా నాలాంటి మానవమాత్రులను ఆశ్రయించుట అపచారమవుతుంది.

మీ సమస్యకు నాకు తెలిసినంతవరకు సమాధానం వ్రాస్తాను. సత్యముంటే స్వీకరించ ప్రార్ధన. మౌనము రెండు విధములు, బాహ్యమౌనము, అంతర మౌనము. అలా మనస్సును తిరుగుబోతుగా చేసే కంటే మౌనం లేకుండడమే మంచిది. ఈ మౌనము పాటించే వారంతా పలక దగ్గరుంచుకొని తమ భాషలు సంభాషణలు వ్రాస్తుంటారు. అది గొప్ప అపచారము. లోకంలో నాకు తెలిసినవారంతా బాహ్యమౌనము పాటిస్తున్నారు. బాహ్య మౌనము పాటించే కొద్దీ లోపల మనస్సు ఎక్కువ వేగంగా తిరుగుబోతవుతుంది.


లోపల ప్రశాంతత ఏర్పడ్డప్పుడు మాట్లాడేందుకు వీలుకాదు. అదే అసలైన మౌనము, అలాంటప్పుడు అవసరమయిన మాటలు మాట్లాడినందున తప్పులేదు. గనుక ఏ పలక అవసరం లేదు. అంతా తానై ఉన్న శ్రీ సాయితో తాదాత్మ్యం చెందినప్పుడు, తనకంటే అన్యమేదియూ లేదు గనుక మాట్లాడే ప్రసక్తే లేదు. అన్నం కావాలి అడిగి పెట్టించుకోవడమే. అందులో తప్పులేదు. నియమభంగం లేదు. అన్నం తినాలి పెట్టండి అని పలకమీద వ్రాసినా నోటితో చెప్పినా ఒకటేనని భావము. మీకు ఉండాలని (మౌనంగా) అనిపిస్తే మౌనము ఉండవచ్చు. కానీ అది ఒక నియమంగా పలక పెట్టుకొని ఉండవలసిన అవసరం లేదు. మనసు నిశ్చలమవ్వాలి అది అసలు రహస్యము. దానిని సాధించుటకు మార్గము ఎవరికి వారే చూచుకోవాలి. శ్రీ సాయినాధుడు జగద్గురువై ఉండగా మరొకరెందుకు? ఆయన మీద నమ్మకం లేకుంటే శ్రీ మాష్టారుగారిని



శ్రీ షిర్డీ సాయిబాలా




శ్రీ భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దగ్గాస్వామి

గురువుగా పెట్టుకొని అడుగు. వారు తప్పక మనకు మార్గం చూపుతారు. వారు మన మధ్య లేరు గదా? అనే భావం వచ్చిందంటే నీవు మౌనం పాటించి ప్రయోజనం లేదు.

మీరే వృత్తి చేస్తారో తెలియదు. ప్రస్తుతం మీ వయస్సు ఎంత? మౌనము పాటిస్తే వృత్తి చేయడం ఎలా? వృత్తి చేయకుంటే ఋణానుబంధాలు తీరేదెలా?

ఋణానుబంధాలు తీరకుండా ముందుకు పోవాలని వాంఛించడం అధర్మం కదా? ఋణానుబంధాలు తీర్చుకుంటూ సంపూర్ణ శరణాగతితో ముందుకు సాగాలి. ఏ మాత్రం తీరిక చిక్కినా అంతర్ మౌనంలో శ్రీ సాయి నిజతత్వంలో ఏకత్వం పొందాలి. అలాకాక పని చేస్తుంటే ప్రతి పనినీ ఆయన సేవగా భావించి చేసే బుద్ధికుశలత కలగాలి. ఏ పని చేసినా అన్నం కొరకే గదా, ఆకలి పరమాత్మ గనుక అన్నం కొరకు పని చేయడమంటే ఆ పని పరమాత్మ సేవ అన్నమాట దానిని ఎంతో నిర్దిష్టంగా హృదయపూర్వకంగా చేయగలగాలి. శ్రీ స్వామి వారంటారు. "అయ్యా! ఈయన మనుషుల్లోకి పోయి వచ్చాడు. ఈయన వద్దు ఆయనకు బదులు నీవు పోయి జావ" అనేవారు. ఇది గుర్తు పెట్టుకుంటే చాలు. మన పని సంపూర్ణమయిందన్న మాటే.

నమస్కారములతో
మీ పె.సుబ్బరామయ్య

----------------------------------సద్గురు దేవా శరణం శరణం----------------------------------

గొలగమూడి
08-04-2000

Dear Raja! నీ లెటరుచేరింది. ఎక్కడికో పోయేదానికంటే కొన్నాళ్ళు గొలగమూడిలో శ్రీ స్వామివారి సన్నిధిలో ఉంటే సరిపోతుంది. షిరిడీ పోవాలంటే మే నెలలో వెళ్ళిరా.

ఇంట్లో వాళ్ళుగాని, బయటి వాళ్ళుగానీ ఎవరేమి చెప్పినా చలించకూడదు. అజ్ఞానులు ఏదో అంటూంటారు, చెపుతుంటారు. వాటిని పట్టించుకొని మనసు పాడుచేసుకోవడం సాయి భక్తులకు మంచిది కాదు. ఎన్ని తుఫానులు వచ్చినా చలించకుండడమే నిజమైన సాయి భక్తి. చిన్న చిన్న తుఫానులకే చలించేటట్లయితే ఇక మనం సాయిని నమ్మినదేముంది? ఆయన కంటే మనం గొప్పవాళ్ళము కాదు కదా? ఆయన ఎలా చేస్తే అలా అవుతుంది. మన ప్రయత్నము ఆలోచనలు ఒక్కటీ జరగవు. ఆయన మనకు పెండ్లి చేయాలంటే ముందు మన మనస్సును, మన నిర్ణయాలను మారుస్తారు. అలా

మారనంతవరకు ఆయన నిర్ణయం లేనట్లే. నీ మీద వత్తిడి తెచ్చేవారికి ఒక్కటే చెప్పు "సాయిని నా మనస్సు మార్చమని చెప్పి ప్రార్థన చేయమని చెప్పు". ఆయన సర్వసమర్థుడు కదా? ఆయన చెప్పనిదే నేను చేసుకోను. మీరు ఎంత బాధపడినా అదంతా మీ అజ్ఞానం. మీ బాధతో నాకు సంబంధం లేదు. మిమ్మల్ని నేను బాధపడమని చెప్పలేదు. మీకై మీరే పడుతున్నారు. దానికి నేనేమీ చేయలేను. మీరు సాయినడగండి. ఆయన ఆజ్ఞ అయితే తప్పదు. ఈలోగా మీరు బాధపడి నన్ను బాధపెడితే ప్రయోజనం లేదు అని చెప్పు.

మీ అమ్మ వంట చేయలేక వచ్చింది అని నీవు అనుకుంటే ఆ వంట పని 1 గంట సేపు నీవే చేసి వెళ్ళిపో. అదికూడా సాయి సేవగానే తలంచు. అంతేగాని మనసు చంపుకొని వివాహం చేసుకొని సుడిగుండంలోపడి అందరినీ నిందించి ప్రయోజనముండదు గదా?

సాధనంటే ఏమిటి? ఎదుట ఏమి జరుగుతున్నా చూస్తూ ఉండగలగడమే. అట్లని ఒకడు అన్యాయంగా ఒకడ్ని తిడుతుంటే చూస్తూండమని కాదు.


మాష్టారు గారు చేసుకోను అని నిర్ణయించుకున్నారు. వాళ్ళ తండ్రి ఎంత బాధపడి ఏడ్చినా అంగీకరించలేదు. పెండ్లి చేసుకునే టైం వచ్చింది. వాళ్ళ తండ్రి గారి ఇష్టప్రకారం చేసుకున్నారా? సాయి ఇష్టప్రకారం చేసుకొన్నారు. మన సంగతీ అంతే. అంతేగాని మనసు ఎప్పుడూ పాడుచేసుకోకూడదు. లౌకికులతో కలవడం వల్లనే ఇలాంటి చికాకులన్నీ వస్తాయి. సాధన తీవ్రంగా ఉంటే ఎంతో హాయిగా ఉంటుంది. వివాహం అయ్యే సమయానికి మనకు బుద్ధి మారుతుంది.


నీవు ఒకసారి గొలగమూడికి రాకూడదూ? నాకు కూడా నీతో పనుంది. వారం నుంచి ఇంట్లో కరెంటు లేదు. ఎందుకు లేదు అని వ్రాయాలంటే ఇంకొక కాగితం వ్రాయాలి. గనుక ఒక చార్జి నాది. ఒకటి నీది. తప్పక రావలసినది. లేకుంటే మరొక జాబువ్రాయి.

పె.సుబ్బరామయ్య.


-----------------------------సద్గురు దేవా శరణం శరణం-----------------------------


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ ధగ్గాస్వామి

గొలగమూడి
17-05-2000

Dear Raja !
శుభం, క్షేమంగా దత్త క్షేత్రం దర్శించి రావలసింది. యాత్ర కొనా వరకూ ముఖ్యంగా గుర్తుంచుకోవలసిన విషయం పక్కవారితో మాట్లాడకుండా ఉండాలి. ఇలాంటి సమయాలలో ఎక్కడలేని మాటలూ వస్తాయి. అవి వదలనిదే మన మనస్సు సాయి మీద లగ్నం కాదు. ఎన్నో కోటానుకోట్ల జీవులకు రాని ఆవకాశం, సాయి మనమీద దయ వలన మనకనుగ్రహించారు. వచ్చిన సదవకాశం జాగ్రత్తగా సద్వినియోగం చేసుకోవలసింది. పారాయణ, నామస్మరణ మొత్తం మీద విడవకుండా జరిగేటట్లు అందరూ చూచుకోవలెను. మనకెవరైనా ఆయా స్థలాల గూర్చి వివరిస్తుంటే శ్రద్ధగా వినడం. అంతటి మహనీయులు ఉనికిచే పవిత్రమైన ఆ స్థలాలలోకి మనం అడుగిడగల్గడం కేవలం వారి దయ మాత్రమే. మన కొద్దిపాటి పుణ్యం నిజానికి చాలదు. కానీ వారు పరమదయామయులు. గనుక మనకా అవకాశం ఇస్తున్నారు.

ఇతరులు చేసే తప్పులు మనం పట్టించుకోకూడదు. మనం క్షుణ్ణంగా సాయి ఆజ్ఞలు పాటించేందుకు త్రికరణ శుద్ధితో ప్రయత్నించడమొక్కటే మన కర్తవ్యము. అవతలి వారు తప్పుచేస్తుంటే చూస్తుంటే అధర్మమనుకోకు. ఆ తప్పును సరిదిద్దే సున్నితమైన పద్ధతి యోచించు. సాయిని ప్రార్థించు.

ఎట్టి పరిస్థితిలో కూడా మన మనస్సు పాడు చేసుకోకుండా శాంతి అనుభవించాలి.



యాత్ర నుండి రాగానే లెటరు వ్రాయి. నీ టవలు పంపాను చేరింది కదా.


శ్రీ స్వామివారి ఆశీస్సులు సదా నీకుండాలని ప్రార్థిస్తూ
మీ పె.సుబ్బరామయ్య

---------------------------**సద్గురు దేవా శరణం శరణం**---------------------------

Dear Raja,

భోజనం చేయబోతూ కాకబలికి సమర్పించే విషయంలో మనం ఒక ముద్ద తీసి బయట పెట్టే పద్ధతిలో మన భావన ఎలా ఉండాలి అనే విషయం -"మహాత్ముల ముద్దుబిడ్డడు" గ్రంథంలో 147 వ పేజీ, పై నుండి 19వ లైను, క్రిందనుండి 9వ లైను.





భోజనం ప్రతి ముద్ద నివేదనలా తీసుకోవడం. నివేదన వివరంగా మనస్ఫూర్తిగా పెట్టాలి, యాంత్రికంగా కాకుండా –

ఇందులోని ప్రతి పదమూ చాలా విశాలమైన అర్థంతో కూడుకున్నదే - నివేదన అంటే అన్ని జీవులలోని భగవంతునికి ముందు నివేదించాలి. ఆ నివేదన వివరంగా ఉండాలి. ప్రతిరోజు ఒకే రకంగా కాకుండా రోజుకొకటి తీసుకొని స్మరించడం- ఒక రోజు బియ్యం గింజ రావాలంటే ఎన్ని జీవుల కృషి ఉంది అన్నీ వరుసగా స్మరించు, 2వ రోజు ఒక్కో కూరగాయ రావాలంటే, 3వ రోజు ఒక్క బొట్టు పాలు మజ్జిగ రావాలంటే, 4వ రోజు ఒక్క బొట్టు చమురు రావాలంటే, 5వ రోజు వంట చెరకు, 6వ రోజు వంట పాత్రలు, 7వ రోజు వంట చేయుటకు సహకరించు మనుషులు, ఇతర జీవులు తిరిగి ఇదే క్రమంలో స్మరించు. ఆయా జీవుల రూపంలో ఉన్న పరమాత్మకు కృతజ్ఞతలు తెలపడం.

అలా ఎందుకు చేయాలి ? భగవంతుని కృప పొందుట కొరకు చేయాలి. మనం చేసే అష్టోత్తరాలు, సహస్రనామాలు, రుద్రాలు అందలి నమకచమకాలు, మంత్రపుష్పాలు, సాయి హారతులు అన్నీ భగవంతుని స్మరించేందుకే. వీటన్నింటి లక్ష్యం ఒక్కటే. అన్నింటిలో ఒకే పరమాత్మ ఉన్నాడు అని మరలా మరలా గుర్తుచేస్తుంటేనైనా, నీకు “నేను” అనే బేధ భావమనబడు అడ్డుగోడ కూలి అంతటా ఉన్న పరమాత్మ భావమైన కల్గుతుందని తద్వారా రాగద్వేషాలు నసిస్తాయని. ఎంతో లోచూపు గల మహనీయులు మార్పుకోరే మన మనస్సుకు నచ్చేటట్లు అష్టోత్తరాలను, సహస్రనామాలని మంత్ర పుష్పాలని, రుద్రమని, హారతులని ఏర్పాటు చేశారు. అర్థం తెలియకుండా ఎందుకు చేస్తున్నామో తెలియకుండా యాంత్రికంగా చేస్తే ఫలితం స్వల్పం. అందుకే సాయి విష్ణుసహస్రనామాన్ని అర్థముతో స్మరించమన్నారు.


పె.సుబ్బరామయ్య.


**——————————————సద్గురు దేవా శరణం శరణం——————————————**

గొలగమూడి
05-05-1999


పూజ్య గురుబంధువుగారైన Chi. T. రాజకుమార్ గారికి పెసల సుబ్బరామయ్య నమస్కారములు. ఉభయకుశలోపరి. పూజ్యపాదులు శ్రీ భరద్వాజ మాష్టరు గారి ప్రియ పుత్రిక చి|| సౌ|| వేదమ్మ వివాహము 03-07-1999 రాత్రి 9 గం||కు జరుగునటుల పెద్దలు


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

శుభ ముహూర్తము నిశ్చయించినారు. వరుడు హైదరాబాదులో పనిచేస్తున్న మెకానికల్ ఇంజనీరుగారు. వీరి తండ్రి గారికి ఇద్దరు అమ్మాయిలు మరియు వీరు ఒక్కరే పుత్రులు. ఇద్దరు అమ్మాయిలకు వివాహమైంది. ఒకరిని నెల్లూరు జిల్లా పంచాయతీ రాజ్ శాఖలో I.A.S. ఆఫీసరుగారికి ఇచ్చారు. మరొకరిని పోలీస్ సూపరింటెండెంట్ గారికి ఇచ్చారు. ఇద్దరు అమ్మాయిలు ఉద్యోగం చేస్తున్నారు.

అబ్బాయి మరియు వీరి తల్లిదండ్రులు శ్రీ మాష్టారికి మంచి భక్తులు. కట్నాలు లేవు. వివాహము మనమే ఒంగోలులో చేసి ఇవ్వాలి. ఈ శుభసమయంలో మనమందరము శ్రీ మాష్టారితో మన అనుబంధము గుర్తుకు తెచ్చుకుంటూ వారి పుట్టినరోజు పండుగలు, గురుపూర్ణిమలాంటి పండుగలు జరిపేటప్పుడు వారితో కలసి భోంచేసిన ఆనందాన్ని స్మరిద్దాం. విద్యానగర్ మందిరంలో అమ్మగారు ప్రసాదం కలిపి శ్రీ మాష్టారికిస్తుంటే వారి దివ్య హస్తములనుండి ప్రసాదం పొందిన మధుర క్షణాలు గుర్తుకు తెచ్చుకుంటూ శ్రీ మాష్టారు లేని కొరత లేనట్లే మనందరం కలసి ఈ శుభకార్యం జరిపిద్దాం. మనం శ్రద్ధా భక్తులతో సమర్పించే గురుదక్షిణ జూన్ మొదటి వారంలోపల పూజ్యపాదులు అమ్మగారికి చేర్చి మన వంతు సహకారమందిద్దాము. వివాహ సమయంలో విచ్చేయు భక్తులకు మనవంతు సేవా సహకారములందించి తరిద్దాం.

సర్వేజనా సుఖినోభవంతు
లోకాన్ సమస్తాన్ సుఖినోభవంతు!

మీ మిత్రుడు
పెసల సుబ్బరామయ్య

----------------------------సద్గురు దేవా శరణం శరణం----------------------------

గొలగమూడి
31-01-1995

పూజ్య గురుబంధు శ్రీ T.రాజకుమార్ గారికి పెసల సుబ్బరామయ్య నమస్కారములు.

ఆధ్యాత్మికతలో మొట్టమొదటి లక్షణం మనం అలవాటు చేసుకోవలసినది – అభయం.
“అభయం, సత్వ సంశుద్ధి: జ్ఞాన యోగ వ్యవస్థితి:
దానం, దమశ్చ యజ్ఞశ్చ స్వాధ్యాయ స్తప ఆర్జవం”
అని భగవద్గీతలో దైవీ సంపద చెపుతూ మొదటి గుణం నిర్భయంగా జీవించడం చెపుతారు. ఆ నిర్భయం అలవరుచుకునే యత్నమే సాధన. నిరంతరం పారాయణ చేసి

సాధించవలసినది అది. అది లేకనే నేటి సాధు సంగమంతా డబ్బుగలవారికి దాసోహమైనారు.

అసలు సద్గురువు మాత్రమే బోధించేందుకు అర్హులు. ఆ సద్గురువు ప్రతివారి హృదయంలో నున్నారు. పిలిస్తే పలుకుతారు. నీవు ఒకరిని ఏమీ అడగవద్దు. సర్వసమర్ధుడు సాయినాధుని ఆశ్రయించాక చింతకు తావులేదు. సర్వం వారే బోధించ సమర్ధులు. దాసగణు విషయంలోనూ, నానాసాహెబ్ చందోర్కర్ విషయం లోనే గాక అనేక మంది విషయంలో నిరూపిస్తున్నారు.

మనం కొద్దిపాటి అస్తవ్యస్తాలకే ఓర్చుకొని సాధన సాగించలేకుంటే ఇక మనం ఏమి చేయగలము. మనం నిత్యం పారాయణ, పూజ, నామజపం చేయవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. అది నెరవేర్చవలసిన స్థానాలు మనకై నిర్దేశించబడ్డాయి. అది సద్గురుని ఆజ్ఞ. ఆ ఆజ్ఞలను పాటించక మన ఇష్టాయిష్టాలు అంటి పెట్టుకొని మన ఇష్టప్రకారం సాగాలంటూ బాధపడడం సాధనకు వ్యతిరేకమవుతుంది. సాధనా మార్గంలో ప్రయాణం చేయడం శ్రేయస్కరం. సినిమాలు, ఫ్రెండ్స్ పిచ్చికబుర్లు మాని నిర్మలంగా మాష్టారిగారి రచనలన్నీ చదువుతుంటే సర్వం అదే లభించగలదు. అసలు సాధనలో మొట్టమొదట ఇష్టాయిష్టాలు అంటే ఇష్టం, అయిష్టం లేకుండా మన అంతరంగాన్ని వివేకంతో నింపుకోవాలి. ఇష్టం, అయిష్టం లేకుండా మన ప్రస్తుత పరిస్థితి భగవత్ ప్రసాదంగా స్వీకరించి సంతోషంగా వారి ఇష్టానుసారం నడుచుకో ప్రయత్నించాలి. ఇట్లాగయితే నాకు సాధన చక్కగా జరుగుతుంది అనడం సద్గురుని ఆజ్ఞలను ధిక్కరించడమే అవుతుంది. గనుక మన విరామసమయాన్నంతటినీ సాధనలో గడప ప్రయత్నించు.

శ్రీ సాయిశుడు నీకు సకల శుభములు కలుగ చేయవలెనని ప్రార్థిస్తూ

మీ

పె.సుబ్బరామయ్య

**-------------------------సద్గురు దేవా శరణం శరణం-------------------------**

ఓమ్

మీరు రామారావు గారి ద్వారా పంపిన అవధూత బోధామృతం తాలూకు డబ్బు అందినది. మరలా 10 పుస్తకాలు నాగేశ్వరరావు గారి అడ్రసుకు పంపాను.

షిర్డి, నరసోబవాడీ, గాణగాపూరు యాత్ర పోక ముందు (1) దత్తావతార మహత్మ్యము అనే శ్రీ మాష్టారుగారి గ్రంధము బాగా చదవండి. ఆ స్థలములలో ఏమి చూడాలి, ఎలాంటి భావములు కలిగి ఉండాలి, ఎక్కడ ఏమి చేయాలి తెలుస్తుంది. నరసోబావాడీలో కనీసం మూడు నిద్రలైనా చేసేటట్లు చూడండి. అంతమంది మహనీయుల సజీవ సమాధులు గల మరొక ప్రదేశం లేదని చెప్పారు మాష్టరుగారు. అక్కడ మీరు మీ వంట మీరే చేసుకున్నా సరే, బ్రాహ్మణుల ఇండ్లలో ప్రతి ఇంట్లో ఒక రూము ఉంటుంది. వచ్చిన యాత్రికులు అక్కడ దిగి వారింట భోంచేసి డబ్బులివ్వడం ఉంది. కొందరు లాడ్జింగులలో కూడా దిగుతారు. మందిరం వెనుక ఆనుకొని సత్రం ఉంది మందిరానిది. అక్కడ వంట చేసుకొని తినవచ్చు. నేను వారం రోజులు అక్కడే ఉన్నాను. అక్కడొక తెలుగు అతను ఉన్నాడు. చిమ్ముతుంటారు. అతను మన వస్తువులు జాగత్త చేస్తారు. మరి ఇప్పుడు ఆయన ఉన్నారో లేదో తెలియదు. బస్సు దిగిన చోటుకు మందిరం దగ్గరే. మందిరం ముందే నది. యాత్ర కొరకు శ్రీ దత్త స్వామి కృప కలుగాలని (2) గురుచరిత్ర గానీ శ్రీ సాయినాధుని చరిత్ర కానీ ఒక పారాయణ చేయండి. తప్పక వారే అన్నీ చూపిస్తారు.

పట్టుదల, విశ్వాసం, ఓర్పు ఒకేసారి రావు. నిత్యం నిద్రకుపక్రమించే ముందు విధిగా ఆనాడు మనం చేసిన కార్యక్రమమందలి తప్పు, ఒప్పులను సమీక్షించుకోవాలి. ఒక ఐదు నిమిషాలు మనసులో విధిగా గుర్తుకు తెచ్చుకొని మనం తప్పు చేసిన చోట హృదయపూర్వకంగా తీవ్రంగా సాయినాధునికి క్షమాపణ చెప్పుకుంటూ తిరిగి అలాంటి పొరపాటు జరగకుండా జాగ్రత్త పడే ప్రయత్నం చేస్తూ ఉంటే క్రమంగా అలవడుతుంది. ఎన్నో జన్మలుగా వచ్చిన సంస్కారాలు గదా ఇప్పటి మన ప్రయత్నం "పూర్వం మన ఋణానుబంధాలే ప్రస్తుత మన బంధువులు స్నేహితులు, చుట్టుపక్కల పరిస్థితులు, అనుభవాలు. బ్యాంకులో డబ్బు తీసి అప్పుల వాళ్ళకు చెల్లిస్తూ బాధపడడ మెందుకు", అంటారు ఆత్మజ్ఞాని అయిన పూజ్య పాదులు మాష్టరు గారు.

సాధన అను ముసుగులో నున్న నాకు సరైన పాఠం భోదించేందుకే ఈ కార్డు దొరికింది.

నాకు ఈ జన్మలో కీడుచేసిన వారనేకులు గలరు. ఆ సమయంలో ఓర్చుకొని తగువులాట లేకుండా ఇవతలకొచ్చాను. ఆ తర్వాత వారు ఎదురు పడగానే వారిని చూడగానే నా మనసులో ఎలాంటి భావాలు వస్తాయో యోచించండి. వద్దన్నా కొట్టొచ్చినట్లు ఈ వ్యక్తి నాకిలా చేశాడు. వీడు దుర్మార్గుడు. వీని మొగం చూడకూడదు. అని అనిపిస్తుంది. ఇది సరైన పద్ధతి కాదు గదా. పూర్వం మనం చేసిన కర్మ వల్ల వాని ద్వారా అలాంటి అనుభవం

మనకు కలిగింది. దానిని బ్యాంకులో డబ్బులు తెచ్చి అప్పు కట్టినట్లు ప్రవర్తించాలే గానీ మన మనసులో ఎలాంటి భావాలు ఉండనీయరాదు. అలాంటి భావాలు మనసులో పెట్టుకొని పైకి మాత్రం ఏమీ ఎరగనట్లుండడం దొంగ సాధనన్నమాట. ఆ వ్యక్తి ఎడల నా హృదయంలో ద్వేషం లేకపోయిందా ? రాగ, ద్వేషాలు ఎప్పుడు పోవడం.

ఒకసారి మాష్టారుగారిని కనీసం 1 నెల రోజులు అమ్మ దగ్గర నుండి అన్నీ బూతులు తిడుతూ కత్తి తీసుకుని ఇంటి ముందు నిలబడి తిట్టిన వాని ఎడల, నాకైతే ఆ తర్వాత ఎలాంటి భావాలుండేవో, వాడు కనబడితే నేనెలా ప్రవర్తిస్తానో ఊహించండి. ఆరునెలల తర్వాత ఆ వ్యక్తి మాష్టారుగారి కాళ్ళ మీద పడి క్షమాపణ చెప్పాలంటే, అందరూ అతనిని మాష్టరుగారి దగ్గరకు రానీయలేదు. కానీ ఆత్మజ్ఞాని గనుక పై సూక్తిని నరనరాల్లో సహజ సిద్ధంగా జీర్ణించుకొని యున్న మాష్టరుగారు మాత్రం, అతని గొంతు దూరం నుండి విని "రా ధనుంజయ" అంటూ పిలిచి తన దగ్గరే కూర్చబెట్టుకుంటారు. అతడు మాష్టారుగారి పాదాలను తన కన్నీటితో అభిషేకిస్తాడు. అది అసలైన ప్రవర్తన, నేనా స్థితికి రావడమెప్పుడో. ఈలోగా అంతా వంచనే మిగిలేది.

“Deception in previous Janma makes the good people also to deceive us.” "పూర్వం మనం చేసిన మోసమే ఈ జన్మలో మంచి వారు కూడా మనలను మోసం చేసేటట్లు చేస్తుంది"(మాష్టారి మాట). పూర్వం మనం చేసినదే ఇప్పుడు మనకు అనుభవమవుతుంది అని హృదయపూర్వకంగా విశ్వసించి అలానే పరిశుద్ధంగా ప్రవర్తించి నిరంతరం అందరిలో ఆయన్నే దర్శించడం సాధన, అలాంటిది చేయాలని మనం చేసేది తప్పని ఈ పెండ్లి పతికలో వ్రాసుకొన్న విషయం ద్వారా పూజ్యపాదులు నన్ను సరిదిద్దడం ఎంత చిత్రమో చూడండి. కొత్తవి తగిలించుకోవద్దు. కొత్తవి తగిలించు కోవద్దు అని ఎన్ని మార్లు విసుగు లేకుండా చెప్పేవారో గదా మాష్టరుగారు.

కొత్తవి తగిలించుకోవడమంటే ఏమీటో ఎలానో అప్పుడు తెలిసేది కాదు. ఈ కార్డు చిక్కాక తెలుస్తుంది. ఎలాగు? “ధ్యాస లేకుండా గడిపిన క్షణాలలోని మనో వికారాలు జన్మ పర పరలను పెంచే తాళ్ళని గుర్తించి విషాన్ని త్యజించినట్లు జాగరూకతతో త్యజించు” అన్నారు. మనకు కీడు చేసిన వ్యక్తి ఎదురు పడగానే అతడు కూడా సాయి రూపమనే ఆలోచన ఒక్క క్షణం నాకు మరుపు వచ్చి అతని ఎడల ద్వేషమో, ఏహ్యమో కలిగి తలదించుకొని పక్కకు పోవడం నా పరిస్థితి. ఆ క్షణం సేపు నేను నా హృదయంలో ద్వేషభావంనకు నీరుపోసి పెంచుతున్నాను. అదే కొత్తవి తగిలించుకోవడం. మరు

జన్మకు ఆ భావానికి తగ్గ ఫలితం రాకుండా అనుభవించకుండా తప్పదు. అదే చెన్నబసప్ప, వీరభద్రప్పల కథ.

ఆసలు ఆ కీడు చేసిన వాని ద్వారా ఆ కీడు అనుభవించేటప్పుడే నా భావాలు మారాలి. ఇది పూర్వం నేనితనికి చేసినదే ఇప్పుడు నాకు ఇతని నుండి అనుభవ మవుతుంది. ఇతను నిర్దోషి అనే లోతైన భావం ఏర్పడినప్పుడు ఆ పైన ఆ వ్యక్తి కనిపించినప్పుడు ఆ ద్వేషభావం లోపల కలుగదు.


ఒకవేళ పూర్వం మనమతనికి ఏమీ కీడు చేయకున్నానా ఇప్పుడే అతను చేశాడు అనుకుంటాము. అట్లయినా మాత్రం నా భావాలు ప్రక్క మార్గం పట్టడం సాధనకంకితమైన నీకు తగునా? నిష్కారణంగా అతను నాకు కీడు చేస్తే ఆ కర్మ అతడు అనుభవిస్తాడు. నేను ఎలా ఉండాలి? అతడు సాయి మాత్రమే అన్న భావం నుండి పక్కకు తొలగకుండా ఉండగలిగితే అప్పుడు కొత్తవి తగిలించుకోకుండా ఉండగలుగుతానన్నమాట.


ఇంత ఆలోచనా ప్రవంతిని నాలో జాగృతం చేసి నా హృదయంలోని ఒక బండరాతిని పీకి పారేసే ప్రయత్నానికి నాంది పలికారన్నమాట మాష్టరు గారు ఆ కార్డు ద్వారా. అదే బోధనా దీక్ష. ఒక రోజున్నారు, వినగలితే రాలి పడే ప్రతి పండుటాకు ఒక సందేశం ఇస్తుంది అని. వినగలిగితే, వినడం, విని అర్ధం చేసుకోవడం. విన్న ఆ అర్థాన్ని హృదయగతం చేసుకోవడం, హృదయగతమైన అర్థాన్ని ఆచరించడం, ఇన్ని మలుపులు ఉన్నాయి. అలాంటి మలుపులన్నీ దాటించి నన్ను పూలబాటన నడిపించిన, శ్రీ మాస్టరుగారి పాద పద్మములకు సాష్టాంగ పడుతున్నాను. పూజ్య పాదులవారి జీవిత చరిత్ర వెలువడబోతుంది. వారా గ్రంథం నుంచి ఎనలేని బోధలు చేయనున్నారు. ఆ బోధలను ఆచరించి తరించేటట్లు చేయమని ఆ పెన్నిధిని కన్నీటితో ప్రార్థిద్దాం.

నమస్కారములతో
పె.సుబ్బరామయ్య


**------------------------------సద్గురు దేవా శరణం శరణం------------------------------**


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాష్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

1 అవధూత లీల – (భగవాన్ శ్రీ వెంకయ్యస్వామి వారి జీవిత చరిత్ర) 40 రూ॥
2 అవధూత లీల (ఇంగ్లీషు) Avadhuta Leela in English 30 రూ॥
3 అవధూత లీల (తమిళం) Avadhuta Leela in Tamil 50 రూ॥
4 అవధూత బోధామృతం - శ్రీ స్వామివారి బోధలు 15 రూ॥
5 శ్రీ స్వామి సన్నిధి – శ్రీ స్వామి వారితో వారి సేవకుల అనుభవాలు 15 రూ॥
6 భగవాన్ శ్రీ వెంకయ్యస్వామి (ఇంగ్లీషు, చిన్నది) Bhagavan Sri Venkayya Swami(small)5 రూ॥
7 శ్రీ వెంకయ్యస్వామి (తమిళం, చిన్నది) Sri Venkayya Swami in Tamil (Small Book) 5 రూ॥
8 గురుస్తుతి 7 రూ॥
9 చూచి నేర్చుకో 8 రూ॥
10 శ్రీ మాస్టారుగారి బోధామృతం
(నాకు తెలిసిన మాస్టారు(1,2భాగములు)-శ్రీ మాస్టారి మంచిమాట) 40 రూ॥
11 శ్రీ ధునివాలాదాదా చరిత్ర 15 రూ॥
12 శ్రీ శివనేశన్ స్వామీజీ దివ్యచరితము 12 రూ॥
13 శ్రీ బూర్లె రంగన్నబాబుగారి దివ్యచరితము 8 రూ॥
14 శ్రీమాధవదాసుగారి దివ్యచరిత్ర 4 రూ॥
15 శ్రీ పూండి స్వామి వారి దివ్యచరిత్ర 15 రూ॥
16 శ్రీ యుత్ర దర్గాస్వామి వారి దివ్యచరిత్ర 5 రూ॥
17 శ్రీ నరోపా గారి జీవిత చరిత్ర 2 రూ॥
18 వార్తాలాపము 150 రూ॥
19 దైవం మానుష రూపేణ (దర్గాస్వామి చరిత్ర) 30 రూ॥
20 శ్రీ నాంచల్లిబాబా గారి దివ్యలీలలు 7 రూ॥
21 శ్రీ వెంకయ్యస్వామి ఆరతులు 5 రూ॥
22. శ్రీ శ్రీ శ్రీ వల్ల మస్తాన్‌బాబా గారి దివ్యలీలలు 4 రూ॥

## 1 రూపాయి పుస్తకములు

1. శ్రీ వెంకయ్యస్వామి పూజ
2. శ్రీ స్వామివారి భజన పాటలు
3. నమ్మలేని నిప్పు సత్యాలు
4. నమ్మినవారికి సొమ్ము - నమ్ముకుంటే దమ్ము
5. స్మృతిమాత్ర ప్రసన్నాయ నమః
6. స్మృతి రహిత ప్రసన్నాయ నమః
7. సర్వ సమర్థుడు
8. వెన్నెలపూలు – శ్రీ వెంకయ్యస్వామి దివ్యత్వం
9. దివ్యలీలలు
10. బోధ యజ్ఞాయనమః
11. ధర్మమూర్తి
12. పిలిచిన పలికే దైవం
13. శ్రీ స్వామికృప
14. మౌనబోధ
15. నాళ్ళు వుండేదాన్ని ఇల్లే కదయ్యా మనసుండేది!
16. స్వామి అనుగ్రహము
17. మాష్టరుగారి సత్సంగము
18. అమృత వాక్కులు
19. మృత్యువుపై భువన విజయము
20. శ్రీ భరద్వాజగారితో భక్తుల అనుభవాలు
21. శుద్ధ చైతన్యమే తానైన పూజ్య
శ్రీ భరద్వాజ మాష్టారు గారు
22. శ్రీ మాష్టరు చూపిన సాయి మార్గం
23. శ్రీ దర్గాస్వామి వారి చరిత్ర – 2వ భాగము
24. శివుని ఆజ్ఞ
25. శ్రీ మాయి అమ్మ
26. శ్రీ కృష్ణయ్య స్వామి దివ్య చరిత్ర